


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

19-1-2023 గురువారం సంపుటి : 28 సంచిక : 349, పేజీలు : 12 వెల : 6.50


## ఉక్రెయిన్‌లో కూలిన హెలికాప్టర్
ముగ్గురు మంత్రులుసహా 18మంది మృతి
2లో

## తొలి వన్డేలో న్యూజిలాండ్‌పై భారత్ గెలుపు
- 'ఆట'లో

# ప్రతి పంటకు 'గిట్టుబాటు'

● 50శాతం రాయితీపై కిసాన్ డ్రోన్‌లు ● మార్చి నాటికి 'ప్లాంట్ డాక్టర్' అమలు ● కల్తీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు
● రాష్ట్రంలో భారీగా పెరిగిన ఆహారధాన్యాల ఉత్పత్తి: సిఎం జగన్



**విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. 2014-19 మధ్య ఆహార ధాన్యాల ఉత్పతితో పొల్చితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భారీగా పెరిగాయన్నారు. 2014-19 మధ్య 153.97లక్షల మెట్రిక్ టన్ను ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు తెలిపారు. అదే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2019-20 నుంచి 2022-23 ఖరీఫ్ వరకు సగటున ఆహారధాన్యాల ఉత్పత్తి 166,09లక్షల మెట్రిక్ టన్నులన్నారు. రబీకి సంబంధించి ఇ - క్రాపింగ్ ఫిబ్రవరి 20 నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను ఈ ఏడాది మార్చి నుంచి అమలు కచ్చితంగా అమలు చేయాలని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి (ప్లాంట్) తరచు వెళ్లాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. భూసార పరీక్షలుచేసే పరికరాలను ప్రతి రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ పరికరాలను అన్ని ఆర్బీకెల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకుఅమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు. దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు.

రాష్ట్రంలో నవంబరు మొదటి వారం నుంచి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు ఇందుకోసం మొత్తం 3,423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొగాకు రైతులకు నష్టం రాకుండా తగిన రీతిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్కెట్లో ప్రభుత్వ అధికారులు నిరంతరం జోక్యం చేసుకోవాలన్నారు. దీని వల్ల ధరలు పతనం కాకుండా రైతులకు మేలు జరుగుతుందన్నారు. బ్రోకెన్ రైస్‌ను ఇథనాల్ తయారీకి వినియోగిస్తామన్నారు. ఇఫ్కో ద్వారా ఒక ప్లాంటు, మహీంద్రా ద్వారా మరో ప్లాంటు ఇథనాల్ తయారీ కాబోతుందన్నారు. ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సాయిల్ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. దీని ద్వారా ఆధునీక పద్ధతుల్లో మట్టిపరీక్షలు జరిపించి. నేలకు అనుకూల పంటను సూచిస్తామన్నారు. రాష్ట్రంలో ధాన్యానికి ఎక్కడైన తగిన ధర రాకుంటే వెంటనే సీఎం యాప్ ద్వారా సమాచారాన్ని అందించాలన్నారు. రబీ తరుణం వసున్నందున రైతులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు వ్యవసాయాధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువులు విత్తనాలు అన్ని రకాలుగా రైతులకు కావాల్సివన్ని సిద్ధం చేసుకోవాలన్నారు.

ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక డ్రోన్ ఉంచేలా కార్యచరణ సిద్ధం చేయాలన్నారు. బుధవారం ఆయన తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయశాఖ, ధాన్యంసేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది మార్చి నుంచి ≫2



బుధవారం మూడు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

# 3 రాష్ట్రాలకు వచ్చేనెల ఎన్నికలు

## త్రిపుర-ఫిబ్రవరి 16, మేఘాలయ, నాగాలాండ్ ఫిబ్రవరి 27, మార్చి 2న ఫలితాలు

**న్యూఢిల్లీ, జనవరి 18:** నూతన సంవత్సరం ఎన్నికల సందడి మొదలైంది. మార్చిలో గడువు ముగిసే మూడు ఈశాన్య రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. త్రిపురలో ఫిబ్రవరి 16న, మేఘాలయ, నాగాలాండ్‌లలో ఫిబ్రవరి 27న ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య కమిషనర్ రాజీవ్‌కుమార్ వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ త్రిపురలో జనవరి 21న విడుదలవుతుంది. నామినేషన్లకు ఆఖరు తేదీ జనవరి 30, ఉపసంహరణ ఆఖరు తేదీ ఫిబ్రవరి 2 కాగా.. మేఘాలయ, నాగాలాండ్‌లో ఎన్నికల నోటిఫికేషన్ జనవరి 31న విడుదలవుతుంది. నామినేషన్లకు ఆఖరు తేదీ ఫిబ్రవరి 7, ఉపసంహరణ ఆఖరు తేదీ ఫిబ్రవరి 10.. ఈ మూడు రాష్ట్రాల్లోనూ మార్చి 2న ఓట్ల లెక్కింపు చేపడ్తారు. నాగాలాండ్‌లో మార్చి 12న, మేఘాలయాలో మార్చి 15న, త్రిపురలో మార్చి 22న అసెంబ్లీల గడువు ముగియనున్నది. మూడు రాష్ట్రాల్లో 60 అసెంబ్లీ స్థానాల చొప్పున మొత్తంగా 180 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 3 రాష్ట్రాల్లో మొత్తం 9125 ≫2

# ఎస్సీల అభివృద్ధికి రూ.9,225 కోట్లు

## సబ్ ప్లాన్‌లో భాగంగా రూ.49,710 కోట్ల ఖర్చు: సాంఘిక సంక్షేమ మంత్రి నాగార్జున

**సచివాలయం, జనవరి18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధికి ఈ ఏడాది రూ.9,225.28 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రంలోని మైసూరులో బుధవారం ప్రారంభమైన రెండు రోజుల తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రాంతీయ సదస్సులో నాగార్జున ప్రసగించారు. రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఎస్సీ సబ్‌ప్లాన్‌లో భాగంగా వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా డిసెంబర్ దాకా రూ.49,710.17 కోట్లను ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అమ్మఒడి పథకం ద్వారా 26.56 లక్షల మంది తల్లులకు రూ.2,715.35 కోట్లను ఖర్చు చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం కింద 33.50 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2567.63 కోట్లు, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ వాహన మిత్ర కింద పెద్దం మొత్తంలో ఖర్చు చేశామన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వారి విద్యాభివృద్ధికి కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా గురుకులాలు, నీట్, జేఈఈ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నామని, స్పోర్ట్ స్కూళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద దోషులను శిక్షించడానికి బాధితులను అవసరమైన సహాయాన్ని అందించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టామని తమ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు బాధితులకు రూ.148.11 కోట్ల సాయాన్ని అందించామని తెలిపారు. రూ.268.46 కోట్లతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిస్సా రాష్ట్రాలతో పాటుగా పుదుచ్చేరి, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, అధికారులు పాల్గొంటున్నారు.



బుధవారం కర్ణాటకలోని మైసూరులో జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు పనిచేయడమే ఘన నివాళి - చంద్రబాబు
10లో

## కడప - రేణిగుంట జాతీయ రహదారి టెండర్ల ప్రక్రియ పూర్తి
2లో

## కాంగ్రెస్‌కు మన్‌ప్రీత్‌సింగ్ రాజీనామా
9లో

## కోర్టు ధిక్కరణ.. ఇద్దరు ఉన్నతాధికారులకు జైలు శిక్ష

### న్యాయవాదుల అభ్యర్థన మేరకు శిక్షలో సడలింపు

**విజయవాడ, జనవరి18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు దిక్కారణకు పాల్పడిన ఇద్దరు ఉన్నతాధికారులకు హైకోర్టు జైలు శిక్ష విధించింది. సర్వీసు అంశాలకు సంబంధించిన కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయలేదని ఐఎఎస్ బుడితి రాజశేఖర్, ఐఆర్ఎస్ రామకృష్ణకు నెల రోజుల జైలుశిక్షతో పాటు రూ.రెండు వేల జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. వీరిద్దరిని వెంటనే అదుపులోకి తీసుకుని రావాలని పోలీసులను ఆదేశించింది. అయితే అధికారుల న్యాయవాదుల విజ్ఞప్తి మేరకు శిక్షలో సడలింపునిచ్చింది. రోజంతా కోర్టులో నిలబడాలని ఆదేశించింది.

గతంలో ఉన్నత విద్యాశాఖలో కార్యదర్శిగా రాజశేఖర్, ఇంటర్ బోర్డు కమీషనర్‌గా రామకృష్ణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖలో ఐజీగా ఉన్నారు. కోర్టు దిక్కారణ కింద ఎపి గతంలో ఐఎఎస్ అధికారులకు జరిమానా, శిక్ష విధించింది. తరువాత దీనిపై సడలింపు ఇచ్చింది. హైకోర్టు జైలు శిక్ష విధించిన ఇద్దరు అధికారుల న్యాయవాదులు ఈ అంశంపై ప్లీపి దాఖలు వేసే దిశలో ఆలోచన చేస్తున్నారు. ఈ క్రమంలో ≫2

# అంతరిక్ష కేంద్రంలో ఆగని ఆత్మహత్యలు


మృతిచెందిన ప్రియాసింగ్

**శ్రీహరికోట (తడ), జనవరి 18 ప్రభాతవార్త:** శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో ఆత్మహత్యలు తీవ్ర సంచలనంగా మారాయి. ఇప్పటికే ఇద్దరు సిఐఎస్ఎఫ్ సిబ్బంది మృతిచెందగా, వారి కుటుంబ సభ్యుల్లోనూ ఆత్మహత్యలు మొదలయ్యాయి. ఈ నెల 15న షార్‌లో సిఐఎస్ఎఫ్ పోలీసు చింతామణి (29) జీరోపాయింట్ సమీపంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. 16వ తేదీ షార్ మెయిన్‌గేటు వద్ద విధులు నిర్వహిస్తున్న సిఐఎస్ఎఫ్ ఎస్ఐ వికాస్‌సింగ్ (35) తుపాకీతో కాల్చుకొని మృతిచెందాడు.

బుధవారం తెల్లవారుజామున శ్రీహరికోట లోని నర్మదా అతిథిగృహంలో వికాస్‌సింగ్ భార్య ప్రియాసింగ్ (29) ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దీనితో శ్రీహరికోటలో రక్షక దళాలతో పాటు షార్ శాస్త్రవేత్తలు, అధికారులు, ఉద్యోగులు కూడా కలవరపాటుకు గురవుతున్నారు. ఈవరుస ఆత్మహత్యలకు కేవలం కుటుంబ సమస్యలే కారణమని తెలుస్తు న్నప్పటికీ దీనివెనుక ఇంకేదైనా ప్రమాదకరమైన ప్రభావం ఉందా అన్నది కూడా చర్చించుకుంటున్నారు.


అత్యంత భద్రతా స్థలమైన భారత అంతరిక్ష పరిశోధనకు గుండెకాయలాంటి షార్ కేంద్రంలో ఈ వరుస సంఘటనలు విషాదంతో పాటు విద్రోహంపైనా అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. రక్షకదళ సిబ్బందికి భద్రత లేకపోతే షార్‌లో ఎంతో విలువైన స్వదేశీ, విదేశీ శ్రమశక్తితో తయారు చేసిన రాకెట్లు, ఉపగ్రహాలకు భద్రత ఉంటుందా అంటూ ప్రశ్నలు వెంటాడుతున్నాయి.

**అతిథిగృహంలోనే ప్రియాసింగ్ ఆత్మహత్య**

సిఐఎస్ఎఫ్ ఎస్ఐ వికాస్‌సింగ్ మృతితో ఆయన కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఉత్తరప్రదేశ్ నుంచి వికాస్‌సింగ్ భార్య ప్రియా సింగ్‌తో పాటు ఆమెసోదరుడు, మామ తదితరులు షార్‌కు హుటాహుటిన చేరుకున్నారు. మంగళవారం వీరు వచ్చేసరికి పొద్దుపోవడంతో పోలీసులు వికాస్‌సింగ్ శవం పోస్టుమార్టం బుధవారం జరపాలని నిర్ణయించారు. అతని భార్యతో పాటు వచ్చిన బంధువులు నర్మదా అతిథిగృహంలో ఉండేలా ఏర్పాట్లు చేశారు. అప్పటికే సిఐఎస్ఎఫ్ దళాలు, శ్రీహరికోట పోలీసులు కూడా ప్రియాసింగ్‌తో పాటు కుటుంబ సభ్యులను విచారించారు.

తెల్లవారు జామున అదే అతిథిగృహంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ప్రియాసింగ్ మృతిచెందింది. దీనితో దిగ్భ్రాంతికి గురైన కుటుంబసభ్యులు సిఐఎస్ఎఫ్ పోలీసులకు సమాచారం అందించారు. వారు శ్రీహరికోట పోలీసులకు కూడా వెంటనే చేరవేశారు. ఇక బుధవారం భార్య, భర్త శవాలను సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రిలో ఒకేసారి పోస్టుమార్టం చేశారు. ఇది తీరని విషాదం. సిఐఎస్ఎఫ్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వికాస్‌సింగ్ ఇంతకుముందు ముంబాయిలోని బాబా అటామిక్ రీసెర్చ్‌సెంటర్‌లో విధులు నిర్వహించి నట్లు తెలుస్తోంది. 2015 బ్యాచ్‌కు చెందిన సింగ్ శిక్షణ అనంతరం ముంబాయిలో పనిచేసి అనంతరం ≫2


అన్నింటి కన్నా ముందు బీమా ఇన్సూరెన్స్
ఆన్‌లైన్‌లో కూడా లభిస్తోంది



ఆడుతూ పాడుతూ రిటైర్‌మెంట్

ఫిక్స్‌డ్ యాన్యుటీ రేట్లు
అనేక యాన్యుటీ ఎంపికలు
యాన్యుటీ చెల్లింపు కోసం విభిన్న విధానాలు

ఎల్ఐసి వారి జీవన్ అక్షయ్ VII
నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్ ఇమ్మీడియట్ యాన్యుటీ ప్లాన్
UIN-512N337V03 ప్లాన్ నం. 857

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ "MyLIC" సందర్శించండి: licindia.in కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827

వివరాలకై, మీ ఏజెంటుని/ దగ్గరలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా మీ నగరం పేరుని 56767474కి SMS చెయ్యండి.

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కల్పితమైన/మోసంతోకూడిన ఆఫర్ల గురించి జాగ్రత్తగా ఉండండి. ఐఆర్‌డిఏఐ, ఇన్సూరెన్స్ పాలసీల అమ్మకం, బోనస్ ప్రకటనలు లేదా ప్రీమియంల పెట్టుబడి వంటి కార్యకలాపాలలో ప్రమేయం కల్పించుకోదు. అటువంటి కాల్స్ పొందున్న ప్రజలు పోలీసులకి ఫిర్యాదు చెయ్యాలని అభ్యర్థిస్తున్నాము.
రిస్క్‌ఫ్యాక్టర్లు, షరతులు మరియు నిబంధనల గురించిన మరిన్ని వివరాలకై, ఒక అమ్మకాన్ని ముగించే ముందు దయచేసి సేల్స్ బ్రోచర్ని జాగ్రత్తగా చదవండి.

మమ్మల్ని ఇక్కడ ఫాలో కండి: LIC India Forever IRDAI Regn No.: 512

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC / M1 / 2022-23 / 07 / Tel



ఎన్నిక ధృవీకరణ పత్రాలు అందుకుంటున్న బండి శ్రీనివాసరావు, కెవీ శివారెడ్డి

# ఎన్జీవో సంఘం అధ్యక్షుడిగా బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా శివారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏన్జీవో సంఘం అధ్యక్షుడిగా బండి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శిగా కెవీ శివారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల సందర్భంగా ఎన్జీవోలు నగర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.తరువాత ఎన్నికల కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేసారు.మొదట రెండు వర్గాల పోరు ఉంటుందని భావించినా ఎన్నిక ఏకగ్రీవంగానే సాగింది.వీరితో పాటు వివిధ అనుబంధ పదవులకు.కార్యవర్గ సభ్య ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నిక అనంతరం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు,కెవి శివారెడ్డిలు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో రాజీ పడవన్నారు. సంక్రాంతికి పెండింగ్‌లో ఉన్న మూడు డీఎల్లో ఒక్కటి చెల్లిస్తామని సిఎం హామీ ఇచ్చారన్నారు. ఇంత వరకు అవి జమ కాలేదన్నారు.వెంటనే డీఏ చెల్లించాలన్నారు.
ప్రభుత్వంతో ఘర్షణకు దిగాలని తమకు లేదన్నారు.జీపీఎఫ్.ఏపీజీఎల్ఐసీ.సరండర్ లీవులు దాదాపు ఏడాదిగా పెండింగ్‌లో ఉన్నా వాటిని ప్రభుత్వం వెంటనే తమకు చెల్లించాలన్నారు.11 పీఆర్సీలో జరిగిన నష్టాన్ని 12వ పీఆర్సీలోనైనా న్యాయం చేయాల న్నారు. ఆంధ్రప్రదేశ్ ఏన్జీవో సంఘం అధ్యక్షునిగా బండి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి కెవీ శివారెడ్డి ఎన్నికైన సందర్భంగా ఈ ఎలక్షనులకు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన వారు ధృవీకరణ పత్రాలు అందించారు.

# ఉన్నతాధికారులకు జైలు శిక్ష

≫ అధికారుల తరపు న్యాయవాదుల అభ్యర్దన మేరకు శిక్షణను సడలించి రోజంతా అంటే కోర్టు కార్యకలపాలు పూర్తయ్యే వరకు నిలబడాలని ఆదేశించారు. ఈ కేసు తీర్పు వెల్లడి సందర్భంలో న్యాయవాదులు పలు అంశాలను కోర్టు దృష్టికి తెస్తారని వాటిపైన ఆధారపడే న్యాయస్థానం తీర్పులు ఉండవన్నారు.నేరనిరూపణ సందర్భంలో ఆయా అంశాలను పరిగణనలో తీసుకుని తమ తీర్పులుంటాయని వెల్లడించారు. కొందరు న్యాయవాదులు తమ వాదనలకు ప్రాధాన్యతనిస్తూ వాటికే ప్రభావితమైనట్లు పత్రికల్లో ప్రచురించడం సరికాదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది.కొన్ని సందర్భాలో న్యాయవ్యాదుల అభిప్రాయలే న్యాయమూర్తుల అభిప్రాయాలుగా ప్రచారం చేస్తున్నారని ఈ అంశాన్ని గమనించాలని న్యాయస్థానం ఆదేశించింది.

# ప్రతి పంటకు 'గిట్టుబాటు'

≫ ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలు చేసేందుకు పూర్వరంగంలో ఏర్పాట్లు వేగవంతంగా జరగాలన్నారు.భూసార పరీక్షలు కారణంగా ఏ ఎరువులు వాడాలి?, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు.దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు.దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు.భూసారాన్ని పరిరక్షించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్ కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం.జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డిఅన్నారు. రెండేళ్ల జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు, దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశమన్నారు. అ విధంగా చేసిన ఆలోచనలుక్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని నీరు గార్చేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి.ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే.వారిని తొలగించడమే కాదు.. చట్టంముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి.రైతులకు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు.- డిమాండ్ మేరకు రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉంచాల్సిన పరికరాలపై హేతుబద్ధత ఉండాలి. రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతుల సంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా హేతుబద్ధతతో వాటిని అందుబాటులోకి తీసుకురావాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఆర్బీకే స్థాయిల్లో కమ్యూనిటి హైరింగ్ సెంటర్లు,కిసాన్ డ్రోన్లు,రైతులకు 50శాతం రాయితీపై వ్యక్తిగత పంపిణీపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.ఈ ఏడాది మార్చి,మే-జూన్ మారి నెలల్లో ఈ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు.రైతులకు రెండు వేల కిసాన్ డ్రోనులు పంపిణీ చేసే విధంగా కార్యచరణ చేసామన్నారు. తొలి విడుత 500ల డ్రోనులు ఇస్తామన్నారు.వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పౌరసంబంధాల శాఖా మంత్రి కారుమూరు నాగేశ్వరరావు, అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ సలహదారులు ఐ.తిరుపాల్‌రెడ్డి, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ వై.మధుసూదనరెడ్డి,మార్కెటింగ్ అండ్ కోఆపరేషన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి చౌదరి, మార్కెటింగ్ శాఖ కమీషనర్ ప్రద్యుమ్న, ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్.గుల్జార్, పౌరసంబంధాల శాఖ కమీషనర్ హెచ్ అరుణ్‌కుమార్, వ్యవసాయ శాఖ కమీషనర్ హరికిరణ్, సివిల్ సప్లయి కార్పోరేషన్ వీసీ అండ్ ఎండి జీ,వీరపాండ్యన్,ఏపీఎస్ఎస్‌డీసీఎల్ వీసీ అండ్ ఎండీ జి.శేఖరబాబు.ఏపీ మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే, ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ వి.విష్ణువర్ధన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆహారధాన్యాలతో సమకూర్చిన కంకును సీఎం జగన్‌కు అందజేసారు.

# వచ్చేనెల ఎన్నికలు

≫ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని రాజీవ్‌కుమార్ తెలిపారు. 80 శాతానికిపపైగా పోలింగ్ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. 70 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.
కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ నేతృత్వంలోని ఇసి బృందం ఇటీవలే ఈ 3 రాష్ట్రాల్లో పర్యటించి ఎన్నికలపై రాజకీయ పార్టీలు, స్థానిక యంత్రాంగం, పోలీస్ సిబ్బంది అభిప్రాయం తీసుకుంది. ప్రస్తుతం త్రిపురలో మాణిక్ సాహా నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండగా, మిగతా రెండు రాష్ట్రాల్లోని ప్రభుత్వాల్లో బిజెపి భాగస్వామిగా ఉంది. ఈ ఏడాది మొత్తం 9 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. కర్నాటక, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల శాసనసభల పదవీకాలం ఈ యేడాదిలోనే ముగియనున్నది.

# ఆత్మహత్యలు

≫ భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరి కోటకు వచ్చారు. గత నవంబర్‌లో ఇక్కడ ఎస్ఐగా చేరిన ఆయనకు భార్యతో పాటు కుమారుడు కన్వాసింగ్ (4), ఇద్దరు కూతుర్లు ఉన్నారు. వీరిలో ఒకరు దివ్యాంగురాలుగా చెప్తున్నారు. గతంలో పనిచేసినచోట వికాస్‌సింగ్ ఒడిదుడుకులను ఎదు ర్కొన్నారని, ఆ ప్రభావమే ఆయన ఆత్మహత్యకు దారితీసిందని కొందరు అంటున్నారు. అయితే భర్త మరణంతో భార్యకు ఉద్యోగం వస్తే ముగ్గురు బిడ్డలను చూసుకుంటుందని నమ్మిన వికాస్ సింగ్‌కు భార్య కూడా 24 గంటల వ్యవధిలోనే నీ వెంటనే నేను అంటూ ఆత్మహత్యకు పాల్పడటం కొసమెరుపు. ప్రస్తుతం ముగ్గురు బిడ్డలు అనాథలు కాగా, భార్యభర్తల శవాలను పోస్టుమార్టం అనంతరం ఉత్తరప్రదేశ్‌కు తరలించారు.



కడప - రేణిగుంట జాతీయ రహదారిలో చెయ్యురునదిపై భారీవంతెన ప్రదేశం ఇదే

## కడప - రేణిగుంట జాతీయ రహదారి

# టెండర్ల ప్రక్రియ పూర్తి

## 2254 కోట్ల వ్యయంతో కైవసం చేసుకొన్న లక్ష్మీఇన్‌ఫ్రా సంస్థ

### పనులు ప్రారంభించేందుకు జాతీయ రహదారి ప్రాధికారసంస్థ కసరత్తు

**రాజంపేట అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త :** భారతమాల పథకంకింద కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా కడప - రేణిగుంట జాతీయ రహదారి పనులు ప్రారంభానికి మార్గం సుగుమమైంది. జాతీయ రహదారి ప్రాదికారసంస్థ(ఎన్‌హెచ్ఏ) ఎట్టకేలకు కడప - రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి నిర్మాణసంస్థను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. 2254.43 కోట్ల వ్యయంతో ఈ రహదారి నిర్మాణానికి సంబంధించి టెండర్ల ఖరారు జరిగింది. కడప నగరంలోని జెఎంజె సర్కిల్ నుంచి రేణిగుంట వరకు దాదాపు 60 శాతం పైబడి రోడ్డును రైల్వేట్రాక్ ఆవలివైపున అటవీ ప్రాంతంలో నిర్మించనున్నారు. ఈ పనులను 2 రీచ్‌లుగా విభజించారు. ఆగస్టు నుంచి టెండర్ల ప్రక్రియ జరుగుతోంది. కడప నుంచి చిన్నఓరంపాడు వరకు 64.2 కిలోమీటర్ల దూరం రహదారిని 1245.66 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచారు. అయితే లక్ష్మీఇన్‌ఫ్రా సంస్థ 1222.11 కోట్ల అంచనా వ్యయంతో బిడ్ దాఖలు చేసింది. 2వ ప్యాకేజిని 57.7 కిలోమీటర్ల రహదారిని 1053.39 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు. అయితే లక్ష్మీఇన్‌ఫ్రా సంస్థ 1032.32 కోట్ల వ్యయంతో బిడ్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. టెండర్ల ప్రక్రియలో 9సంస్థలు పోటీపడ్డాయి. 2 రీచ్‌లకు పోటా పోటీగా టెండర్లలో నిర్మాణసంస్థలు బిడ్‌లుదాఖలు చేశాయి. బిడ్‌లు దాఖలు చేసిన కంపెనీల్లో ఆప్కోఇన్‌ఫ్రాటెక్ ప్రైవేటు లిమిటెడ్, దిలీప్ బిల్డ్‌కాన్ లిమిటెడ్, దినేష్ చంద్ర అగర్వాల్ ఇన్‌ఫ్రా ప్రైవేటు లిమిటెడ్, జిఆర్‌ఇన్‌ఫ్రా ప్రాజెక్టు లిమిటెడ్, ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్, కెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్, లక్ష్మీఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలపర్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ఎం/ఎస్ అశోకబిల్డ్‌కాన్ లిమిటెడ్ సంస్థలు ప్రీక్వాలిఫికేషన్‌లో అర్హత సాధించాయి. టెక్నికల్‌బిడ్‌లో కూడ అర్హత సాధించాయి. అనంతరం ఫైనాన్సియల్‌బిడ్ తెరిచిన తరవాత 0.02 తక్కువ శాతానికి విజయవాడకు చెందిన లక్ష్మీఇన్‌ఫ్రాసంస్థ 2రీచ్‌లను కైవసం చేసుకొన్నట్లు బుధవారం సమాచారంఅందింది.ఎన్‌హెచ్ఏ అధికారికంగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈనెల 11న ఫైనాన్సియల్‌బిడ్‌ను ఓపెన్ చేశారు. కాగా ఈ రహదారి నిర్మాణంలో చెయ్యేరునదిపై భారీవంతెనను నిర్మించనున్నారు. అలాగే శెట్టిగుంట నుంచి 2.5 కిలోమీటర్లు, మామండూరు నుంచి 2.3 కిలోమీటర్లు, రేణిగుంట వద్ద 3.2 కిలోమీటర్లు బైపాస్‌రోడ్లను నిర్మించనున్నారు. 2 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు కూడ నిర్మిస్తారు. 92 సర్వీసు రోడ్లను ఏర్పాటు చేస్తారు. 42 అండర్‌పాస్‌లు నిర్మిస్తారు. 75 కిలోమీటర్లు అటవీ ప్రాంతంలో రహదారి నిర్మాణం జరుగుతోంది. ఈ రహదారి నిర్మాణానికి 10.66 ఎకరాల భూమిని సేకరించారు. భూసేకరణ ప్రక్రియ యుద్ధప్రాతిపదికన జరుగుతోంది.

## వారం - వర్జ్యం

**19-1-2023 గురువారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె ఉత్తరాషాఢ
ద్వాదశి ఉ.09-42; జ్యేష్ఠ మ.12-26
వర్జ్యం లేదు
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ఆకస్మిక ప్రయాణ సూచన.

**వృషభం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. గృహ యోగం.

**మిథునం:** విద్యార్థులకు శుభ యోగం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ఆచి తూచి ఖర్చు చేస్తారు.

**సింహం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. ఉపాధ్యాయులకు స్థాన చలనం.

**కన్య:** వృథా కాలక్షేపం చేస్తారు. చోర భయం పొంచి వుంది. వాహన ప్రాప్తి.

**తుల:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృశ్చికం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**ధనుస్సు:** శ్రమకు తగిన ఫలితాలు పొందుతారు. చిరు వ్యాపారులకు లాభం.

**మకరం:** చిరకాల కోరిక తీరుతుంది. తీర్థ యాత్రలు చేస్తారు. చర్చలు వాయిదా.


**కుంభం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. వివాదాలకు దూరంగా ఉండండి.

**మీనం:** హోల్ సేల్ వ్యాపారులకు లాభం. కోర్టు తీర్పులు అనుకూలంగా వుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఉక్రెయిన్‌లో కూలిన హెలికాప్టర్

## ముగ్గురు మంత్రులుసహా 18మంది మృతి



**కీవ్, జనవరి 18:** ఉక్రెయిన్‌లో అత్యంత విషాద ఘటన చోటు చేసుకుంది. ఓ హెలికాప్టర్ కూలిపోయిన ఘటనలో ఉక్రెయిన్ హోంమంత్రి డెనిస్ మెనాస్ టిర్స్కి సహా 18 మంది దుర్మరణం పాలయ్యారు. చనిపోయిన వారిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు. మరో 29 మంది గాయపడగా, వారిలో 15మంది చిన్నారులున్నారు. రాజధాని కీవ్ శివార్లలోని బ్రోవరీ ప్రాంతంలోని ఓ కిండర్ గార్టెన్ పాఠశాల సమీపంలో ఈ హెలికాప్టర్ కూలిపోయింది. హెలికాప్టర్ కూలడంతో అక్కడి భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఓ కారు ధ్వంసమైంది. మృతుల్లో డిప్యూటీ హోంమంత్రి యెవ్‌హెన్ యెనిన్, సహాయమంత్రి యూరీ లుబ్కోవిచ్ కూడా ఉన్నారు. కాగా, కూలిపోయిన హెలికాప్టర్ ఉక్రెయిన్ ప్రభుత్వ ఎమర్జెన్సీ సేవల విభాగానికి చెందినదని పోలీసులు వెల్లడించారు. హెలికాప్టర్ కూలిపోయిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని ప్రత్యక్షసాక్షులు వెల్లడించారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన అధికారులు కిండర్ గార్టెన్ పాఠశాల నుంచి చిన్నారులను, సిబ్బందిని అక్కడి నుంచి తరలించారు. పాఠశాల భవనం వద్ద హెలికాప్టర్ శకలాలు చెల్లాచెదురుగా పడ్డాయి. హెలికాప్టర్ కూలిపోయిన సమయంలో వెలుతురు సరిగా లేదని, దట్టమైన పొగమంచు అలుముకొని ఉన్నదని తెలుస్తోంది.
డెనిస్..2021 నుంచి ఉక్రెయిన్ అంతర్గత వ్యవహారాలశాఖ(హోంశాఖ) మంత్రిగా పని చేస్తున్నారు. అధ్యక్షుడు జెలెన్స్కీకి సన్నిహితుడు, పార్టీలో కీలక సభ్యుడు. ఘటనకు గల కారణాలపై అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటనా రాలేదు. అయితే, ఆ దేశ వైమానిక రంగంలో ఇలాంటి ప్రమాదాలు సాధారణమేనని చెబుతున్నారు. కాలం చెల్లిన వాహనాలను వినియోగించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయంటున్నారు.

# వేతనాలు రాని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, విశ్రాంత ఉద్యోగులు

## మందుల కోసం నడిరోడ్డుపై బిక్షాటన చేసిన వృద్ధ పెన్షనర్ దంపతులు

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంలో ఆర్థిక శాఖ వ్యవహరిస్తున్న తీరుతో ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు అల్లాడుతున్నారు. నెలలో దాదాపు 20 రోజులు గడుస్తున్న నిత్యం సిఎం చాంబర్‌లో ఉండే ఆర్థిక శాఖాధికారి దీన స్థితిలో ఉన్న ప్రభుత్వ పెన్షనర్లుకు వాటిని చెల్లించకుండా,నిధులను ఇతర కార్యక్రమాల వైపు మళ్లిస్తున్నట్లు పెన్షనర్లు ఆరోపిస్తున్నారని సమాచారం. సిఎం కార్యాలయంలో, సచివాలయంలో,.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలను ప్రభుత్వ సొమ్ముతో ఘనంగా జరుపుకున్నారు.అయితే సరిగ్గా సంక్రాంతి రోజున అనేక మంది ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్లలో కాంతిలేని స్థితిలో బతుకులు గడిచాయని పెన్షనర్లు వాపోయారు..నెల వారి మందులకు డబ్బులు లేక,ఒక విశ్రాంత ఉద్యోగి విజయవాడ నగరంలో బిక్షాటనకు తలపడ్డాడు.అది గమనించి నలుగురు ఆయనకు అండగా నిలిచారు. ఆయా ట్రెజరీలనుంచి బిల్లు ఏపీ సీఎఫ్ఎస్‌కు చేరినా కేవలం ఆర్థికశాఖ ఉన్నతాధికారిక్లియరెన్స్‌లో ప్రయార్టీ పాటించనందున అన్ని పెండింగ్ స్టేటస్‌లో ఉన్నాయి అంటున్నారు.ఈ విషయాన్ని ఎన్జీవో నాయకులు ప్రశ్నిస్తే రూ.50కోట్లు వచ్చినా. రూ.1000కోట్లు వచ్చినా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తామని ఆయన చెప్పినట్లు సమాచారం.అయితే ప్రభుత్వం వద్ద జీతాలకు చాలినన్ని నిధులు లేకపోవడం, కేంద్రం కేటాయించిన నిధులకకు కోర్వులు పడటంతో ఈ సమస్య తలెత్తిందంటున్నారు.ఈ నెల రాని వేతనాలు,పెన్షనులు మంజూరై పెండింగ్‌లో ఉన్నందున నిధులు విడుదల చేసినప్పుడు తీసుకోవడమే తప్పించి, వచ్చే నెల జీతాలతో కలిసి ఇచ్చే అవకాశం లేదంటున్నారు.ఈ పెన్షనులు, వేతనాలు ఆపడమే కాకుండా వేతనాల్లో కొందరికి ముందస్తుగానే ప్రతి నెల ఐటి కట్ చేయడాన్ని ఉద్యోగులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.ముందే ఐటి తీసుకోవడమేమిటని ప్రశ్నిస్తున్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
67.17 కోట్లు
మరణాలు-67.32 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 138
మరణాలు -2

**తెలంగాణలో**
తాజా కేసులు- 3
మృతులు -0

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:18/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 784569
2nd Prize Rs.7000/- 99902
3rd Prize Rs.3500/-
14557 22574 55690 60512 68533
69537 70887 75790 81380 89873
4th Prize Rs.200/-
1059 3128 5127 5175 5569 5789 5792
6714 8870 9134
5th Prize Rs.100/-
0989 3242 3299 4265 4328 4806 6602
7448 9056 9738
6th Prize Rs.50/-
0038 1168 2818 4256 5594 7595 9175
0061 1329 2833 4412 5676 7854 9201
0097 1498 2960 4451 5806 7959 9236
0293 1579 2986 4606 6144 7977 9551
0303 1628 3038 4627 6456 7986 9627
0321 1879 3142 5060 6489 8116 9628
0594 1934 3150 5142 6550 8202 9629
0595 2093 3388 5182 6617 8266 9825
0597 2175 3411 5244 6666 8271 9889
0669 2476 3472 5256 6669 8285 9924
0694 2575 3792 5329 6694 8686
0983 2590 3888 5407 6912 8799
1036 2641 3914 5412 7106 8957
1046 2663 3935 5470 7313 8985
1067 2773 4162 5496 7486 9083

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 589674
2nd Prize Rs.7000/- 26766
3rd Prize Rs.3500/-
01670 07411 07830 11551 17034
57801 83572 95999 97395 98791
4th Prize Rs.200/-
1251 2051 2565 2792 3036 4131 4696
8712 9160 9663
5th Prize Rs.100/-
3171 3623 4378 5049 5512 7011 8011
8400 8535 9033
6th Prize Rs.50/-
0223 1831 3122 4797 6161 7686 9288
0276 1959 3166 4845 6345 7837 9314
0321 1970 3198 4883 6471 7974 9366
0369 2077 3338 4897 6700 8014 9427
0469 2219 3493 4922 6743 8019 9477
0578 2287 3827 5016 6771 8048 9621
0667 2338 3960 5105 6927 8308 9682
0673 2374 4055 5181 6963 8342 9829
1039 2737 4090 5226 7036 8363 9946
1154 2775 4144 5578 7095 8372 9986
1269 2790 4264 5620 7241 8511
1354 2827 4330 5921 7329 8594
1579 2871 4499 5952 7359 8676
1611 2930 4541 6081 7572 8818
1751 2939 4773 6107 7594 9153

### ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:18/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 223596
2nd Prize Rs.7000/- 43792
3rd Prize Rs.3500/-
00924 08289 08861 38720 39879
51326 62143 67581 78563 82942
4th Prize Rs.200/-
0035 0930 2962 4062 4312 4493 6457
6593 7589 8156
5th Prize Rs.100/-
0666 0750 1217 1481 3377 5090 5523
7667 9194 9579
6th Prize Rs.50/-
0092 1876 3560 5394 6215 7357 8937
0221 1930 3786 5484 6273 7477 8999
0275 1961 3972 5504 6365 7546 9176
0418 1976 4015 5509 6367 7552 9260
0499 2003 4064 5558 6473 7602 9390
0732 2010 4085 5640 6578 7630 9424
0877 2056 4101 5687 6592 7772 9641
0901 2086 4106 5786 6616 8116 9681
0998 2138 4484 5814 6850 8155 9848
1073 2651 4604 5857 6911 8507 9972
1077 2812 4615 5889 7105 8549
1098 3057 4830 5927 7151 8796
1472 3223 4873 5982 7280 8816
1719 3305 4878 6099 7281 8817
1861 3310 5342 6190 7342 8901

DAY - DEER SERIES Dr No:170
1st Prize Rs.100000/- 655325
2nd Prize Rs.7000/- 25353
3rd Prize Rs.3500/-
10299 30231 30725 38424 41812
55866 63580 79906 82309 88272
4th Prize Rs.200/-
0148 0519 0850 1420 4179 5240 7227
8260 8290 8617
5th Prize Rs.100/-
0599 3247 3856 4207 5464 5587 6774
6851 7105 7927
6th Prize Rs.50/-
0005 2040 3710 4972 6444 7659 8576
0125 2159 3736 5252 6452 7761 8809
0281 2193 3839 5347 6516 7784 8912
0424 2555 4016 5396 6689 7866 9495
0469 2655 4060 5403 6731 7893 9528
0685 2663 4072 5825 6822 7933 9586
0827 2682 4081 5927 7214 7967 9611
0987 3032 4155 5935 7223 7998 9860
0998 3133 4443 6056 7234 8081 9968
1130 3306 4729 6065 7350 8159
1282 3354 4771 6116 7375 8164
1410 3385 4791 6312 7478 8187
1434 3472 4901 6323 7561 8293
1885 3628 4918 6366 7633 8510

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:18/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 523641
2nd Prize Rs.7000/- 91133
3rd Prize Rs.3500/-
18531 33575 46712 47001 50652
58564 69158 73729 78131 99230
4th Prize Rs.200/-
0437 1052 2686 5807 5866 6280 8612
9035 9714 9727
5th Prize Rs.100/-
0714 3462 4796 5651 5672 7960 8374
9598 9649 9746
6th Prize Rs.50/-
0063 1206 2843 4466 5964 7425 9005
0075 1249 2873 4508 6030 7535 9066
0263 1318 3025 4670 6037 7746 9086
0338 1393 3086 4672 6149 7809 9234
0380 1402 3106 4704 6203 8029 9370
0397 1443 3277 4906 6282 8045 9580
0549 1549 3526 5226 6350 8076 9658
0572 1579 3849 5266 6671 8136 9872
0577 1643 3889 5490 6685 8389 9956
0654 1902 3918 5492 6710 8457 9972
0827 1921 3921 5574 6839 8616
0856 2104 4126 5581 7040 8658
1008 2679 4267 5617 7146 8661
1029 2684 4340 5678 7165 8830
1195 2820 4439 5867 7254 8916

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 427387
2nd Prize Rs.7000/- 41497
3rd Prize Rs.3500/-
01340 08057 21612 24985 32964
56381 70087 77277 88892 90714
4th Prize Rs.200/-
1164 3185 4114 4364 6113 8584 8682
8734 8846 9102
5th Prize Rs.100/-
0115 0854 1426 2525 2633 2996 4431
6668 7752 7875
6th Prize Rs.50/-
0032 1732 3039 4463 5674 7525 8999
0088 2087 3319 4525 5901 7766 9028
0112 2114 3352 4574 5907 8097 9305
0408 2146 3393 4645 6119 8205 9457
0636 2169 3418 4675 6343 8211 9461
0647 2204 3508 4697 6451 8400 9467
0675 2357 3558 4820 6505 8416 9497
0681 2363 3615 4849 6635 8489 9622
0791 2557 3666 4945 6663 8512 9737
0839 2628 3677 5010 6783 8631 9980
0952 2778 4004 5047 6819 8636
0986 2892 4075 5181 6847 8867
1422 2903 4135 5195 6929 8888
1446 2931 4188 5407 7132 8915
1454 2961 4245 5592 7280 8937

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:18/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 693886
2nd Prize Rs.7000/- 63216
3rd Prize Rs.3500/-
28466 34368 38666 62364 75069
76210 76916 77766 88489 94525
4th Prize Rs.200/-
1498 2000 2456 3161 4140 4343 5044
6553 9670 9776
5th Prize Rs.100/-
0608 1015 2383 3491 4417 4811 6013
6543 7560 9114
6th Prize Rs.50/-
0036 1842 3610 4929 6012 7472 8432
0098 1953 3683 4994 6038 7503 8594
0173 1987 3764 5013 6088 7549 8901
0278 2316 4056 5081 6105 7638 8903
0404 2592 4147 5085 6215 7647 9133
0478 2647 4315 5107 6415 7706 9291
1112 2681 4600 5117 6471 7738 9379
1274 2738 4607 5251 6473 7831 9518
1387 3001 4659 5387 6547 7877 9567
1412 3143 4691 5399 6608 7965 9709
1437 3327 4697 5506 6655 8019
1447 3418 4713 5604 6665 8029
1518 3444 4750 5627 6773 8127
1676 3488 4815 5880 7260 8255
1709 3600 4835 5890 7409 8279

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 536390
2nd Prize Rs.7000/- 34580
3rd Prize Rs.3500/-
03788 18541 39764 43884 45613
49905 53047 63239 75233 85392
4th Prize Rs.200/-
0660 0799 0879 3172 3173 3720 6427
7548 8352 9384
5th Prize Rs.100/-
3526 5303 5949 6163 6713 7462 7637
7665 8986 9928
6th Prize Rs.50/-
0057 1332 2624 3879 5931 7561 8732
0223 1438 2629 3947 6270 7569 8767
0271 1527 2651 3963 6304 7641 9003
0346 1621 2810 4453 6634 7870 9100
0378 1659 3055 4578 6653 7900 9137
0622 1779 3204 4697 6660 8066 9169
0645 1860 3272 4739 6731 8067 9477
0707 2049 3330 4837 6745 8116 9553
0780 2077 3690 4890 6851 8296 9558
0865 2082 3698 5058 6926 8403 9965
0970 2169 3732 5153 7043 8414
1040 2210 3783 5365 7085 8550
1102 2228 3791 5630 7340 8557
1141 2246 3824 5729 7448 8602
1299 2352 3871 5832 7545 8618

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:18/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 154921
2nd Prize Rs.7000/- 39169
3rd Prize Rs.3500/-
06252 15631 22705 24170 25196
37012 38294 39605 61980 80529
4th Prize Rs.200/-
0863 1744 1931 6233 7390 7554 8367
8591 8951 9891
5th Prize Rs.100/-
2735 4181 4260 4430 4462 5242 6778
8331 9202 9959
6th Prize Rs.50/-
0024 0788 1987 3370 4946 6240 8227
0125 0854 1998 3454 5016 6254 8240
0146 0856 2063 3535 5075 6362 8345
0234 0893 2147 3666 5089 6656 8461
0305 0910 2331 4038 5106 6771 9122
0308 1055 2342 4061 5214 6882 9395
0408 1163 2396 4102 5254 6967 9451
0498 1198 2402 4149 5263 7076 9458
0538 1522 2463 4464 5404 7307 9787
0557 1587 2595 4554 5520 7319 9941
0593 1712 2673 4599 5731 7859
0617 1869 2899 4623 5846 7932
0642 1932 2933 4637 6041 8166
0742 1983 3235 4844 6050 8185
0771 1986 3272 4916 6234 8212

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 356733
2nd Prize Rs.7000/- 43954
3rd Prize Rs.3500/-
19757 28844 32656 35096 48630
62989 73706 91512 91985 97200
4th Prize Rs.200/-
2372 2613 3996 4711 6713 7224 7836
8858 9236 9911
5th Prize Rs.100/-
0600 1546 2087 4007 4266 5707 8134
9025 9091 9358
6th Prize Rs.50/-
0023 1140 2714 4265 6284 7450 9260
0118 1207 2747 4437 6328 7456 9289
0209 1334 2853 4446 6559 7485 9368
0433 1475 3097 4666 6577 7675 9503
0464 1488 3112 4772 6636 7828 9512
0536 1612 3205 4973 6645 7866 9527
0583 1759 3296 5168 6676 8002 9528
0640 1937 3300 5196 6729 8364 9625
0682 2107 3405 5217 6871 8477 9736
0844 2117 3655 5363 6953 8990 9741
0849 2229 3684 5638 7028 9001
0966 2284 3858 5775 7100 9045
1050 2442 3985 5914 7148 9092
1060 2461 4137 5981 7260 9098
1109 2472 4233 6154 7393 9246

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:18/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 241811
2nd Prize Rs.7000/- 63709
3rd Prize Rs.3500/-
17923 28276 39634 41126 52346
63398 74201 74530 85633 96802
4th Prize Rs.200/-
1164 1317 1789 2597 4129 5946 6175
7389 9648 9656
5th Prize Rs.100/-
1402 4611 5030 5141 5363 6354 6876
7932 8178 9579
6th Prize Rs.50/-
0058 2189 3517 4779 6292 7696 9450
0141 2233 3589 4991 6401 7743 9526
0166 2315 3603 5066 6465 8068 9575
0344 2331 3604 5126 6510 8202 9620
0455 2543 3708 5258 6517 8304 9676
0733 2663 3772 5560 6578 8371 9767
0770 2784 4197 5689 6628 8376 9791
0837 2790 4209 5755 6808 8600 9861
0939 2901 4246 5891 6953 8602 9880
1186 2944 4276 5942 7169 8692 9971
1356 2975 4517 6004 7262 9077
1395 2976 4587 6045 7285 9151
1563 3261 4659 6085 7406 9218
1718 3334 4686 6196 7560 9287
1873 3434 4739 6238 7587 9442

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 638593
2nd Prize Rs.7000/- 49968
3rd Prize Rs.3500/-
16781 27306 38147 49317 51410
62539 73534 84275 84959 95498
4th Prize Rs.200/-
0082 0961 2313 2550 3707 6711 7241
7266 9472 9995
5th Prize Rs.100/-
0537 1967 2266 2731 4613 4637 5535
7558 8789 9862
6th Prize Rs.50/-
0079 1398 3251 4691 6541 7843 9464
0525 1630 3432 4824 6567 7925 9488
0527 1740 3648 4830 6672 7926 9567
0531 2022 3660 4884 6687 8128 9652
0605 2041 3746 4977 6729 8201 9674
0607 2098 3847 5053 6761 8256 9719
0686 2133 4174 5374 6799 8260 9793
0695 2310 4202 5666 7124 8528 9861
0977 2432 4281 5712 7189 8585 9876
1028 2446 4381 5727 7197 8707 9978
1084 2712 4382 5785 7198 8919
1099 2900 4489 5833 7318 9171
1205 2910 4505 6021 7383 9236
1228 3004 4507 6028 7607 9345
1327 3190 4583 6053 7782 9370

# భక్తులకు తీరని 'లడ్డూ' కష్టాలు!



## వితరణశాలలో కౌంటర్ల వద్ద భారీ రద్దీ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు రోజురోజుకూ రెట్టింపవుతున్న భక్తులరద్దీకి తగ్గట్లు పవిత్రమైన లడ్డూ ప్రసాదం అందుకునేందుకు కష్టాలు తప్పడం లేదు. సాధారణరోజుల్లో కూడా భక్తులు ఇష్టదైవమ్ దర్శనానంతరం లడ్డూలకోసం వితరణశాలలోని గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి అంతస్తులో ఉన్న దాదాపు 50 కౌంటర్ల వద్ద భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు బారులుతీరి నిలబడటం జరుగుతుంది. సాధారణరోజుల్లో కూడా భక్తుల రద్దీ విపరీతంగా కొనసాగుతుండటంతో ఒక్కో భక్తునికి 5లడ్డూలు మాత్రమే టిటిడి సిబ్బంది విక్రయిస్తున్నారు. అదనంగా లడ్డూలు కావాలని కోరినా కౌంటర్‌లలోని సిబ్బందిలేదు అని భక్తుల మొహంపై చెప్పేస్తున్నారు. ఉన్న కౌంటర్ల వద్ద కూడా భక్తులు బారులు తీరి నిలబడటం తప్ప సులభంగా, సాఫీగా లడ్డూప్రసాదాలను అందుకోలేని పరిస్థితి ఎదురవుతోంది. దీనికితగ్గట్లు లడ్డూ కౌంటర్లలో ప్రస్తుతం టిటిడి ఉద్యోగులు డిప్యూటేషన్‌పై 90మంది వరకు సేవలందిస్తున్నారు. వీరికి చేదోడుగా శ్రీవారి సేవకులు ఉన్నా లడ్డూలను త్వరగా భక్తులకు అందించలేని సమస్య కనిపిస్తోంది. తిరుమలకు వచ్చి ఆలయంలోనికి చేరుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇదిగాక సామాన్యభక్తులు అదనపు లడ్డూలు కావాలంటే తప్పని సరిగా లడ్డూవితరణ శాలలోని దాదాపు 40 కౌంటర్లలో నేరుగా ఒక్కో లడ్డూకు 50 రూపాయలు నగదు చెల్లించి అక్కడికక్కడే లడ్డూలు అందుకునే వీలుంది. అయినా భక్తులకు కౌంటర్ల వద్ద పడిగాపులు తప్పడం లేదు. కనీసం 5లడ్డూలకోసం ఉదయం, మధ్యాహ్నం వేళల్లో భక్తుడు 20నిమిషాల వరకు వేచివుండాల్సి వస్తుందంటే పరిస్థితి ఏ పాటిదో అర్థమవుతుంది. గ్రౌండ్‌ఫ్లోర్‌లో 15,16 కౌంటర్లు టిటిడి ఉద్యోగులకు, మొదటి అంతస్తులో 45వ కౌంటర్ వద్ద ఆర్జితసేవలు, కల్యాణోత్సవం సేవ గృహస్థ భక్తులకు పెద్ద లడ్డూలు, వడలు అందిస్తారు. మిగిలిన కౌంటర్లలో దాదాపు సగానికి పైగా కౌంటర్లలో కల్యాణం లడ్డూ (పెద్దవి రూ.200/), వడలు (రూ.100) స్టాక్ ఉన్న వరకు భక్తులకు విక్రయిస్తారు. అయితే చాలావరకు సామాన్యభక్తులకు ఉదయం వేళ వడలు దొరకడం లేదు. ప్రస్తుతం తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మార్పుచేయడంతో ఆ సమయంలో విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు కలిగిన భక్తులకు వడలు, పెద్దలడ్డూలు విక్రయిస్తుంటారు. మళ్లీ సామాన్యభక్తులు వడలు కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. సరాసరి రోజుకు 65వేలమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు. సాధారణ రోజుల్లోనూ ఇందులో సామాన్యభక్తులే 50 వేల మంది వరకు ఉంటున్నారు. ప్రతి భక్తుడు 10 లడ్డూలు తమవెంట తీసుకెళ్లాలని భావించినా చిన్నలడ్డూలు కొరత తలెత్తుతోంది. రోజుకు సరాసరి 4లక్షల వరకు 50రూపాయలు లడ్డూలు తయారవుతున్నాయి. ఇందులో 60వేల వరకు లడ్డూలు ఉచితంగా ప్రతి భక్తునికి అందిస్తున్నారు. మిగిలిన 3.50లక్షల లడ్డూలే భక్తులకు అందించాల్సి వస్తోంది. దీంతో ప్రతిభక్తునికి 4నుంచి 5లడ్డూలు మాత్రమే పరిమితం చేస్తున్నారు. ఇక వారాంతం, రద్దీ విపరీతంగా పెరిగిన రోజుల్లో 2 లడ్డూలే భక్తునికి అందించే పరిస్థితులు ఉంటున్నాయి. ఈ లడ్డూల కోసం కూడా కౌంటర్ల వద్ద బారులు తీరి నిలబడాల్సి వస్తోందని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**పవిత్ర లడ్డూప్రసాదం కోరినన్ని ఎప్పటికో!:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూపం దర్శనం తరువాత భక్తులు అంతటి పవిత్రంగా భావించే తిరుమల లడ్డూకు ఉన్న ప్రాధాన్యత భక్తుల్లో వర్ణనాతీతం. తిరుమలలో అన్ని రకాల దర్శనాల భక్తులకు ఇచ్చే ప్రసాదం లడ్డు కోసం భక్తులు పడిగాపులు కాస్తుండటం కనిపిస్తోంది. ఈ లడ్డూబరువు 175గ్రాములుతో ధర 50 రూపాయలుగా విక్రయిస్తున్నారు. ఇక పెద్దలడ్డూలను గృహస్థ భక్తులు, సాధారణ భక్తులకు 200 రూపాయలకు (నిల్వ ఉన్న వరకు) విక్రయిస్తున్నారు. గతంలో ఆలయం లోపల వగపడిలో విక్రయించే వీటిని లడ్డూవితరణశాల కౌంటర్‌లకు చేర్చారు. సుమారు 700గ్రాముల బరువు ఉంటుంది. కల్యాణోత్సవం ఇతర కొన్ని సేవల్లో పాల్గొన్న భక్తులకు ఇస్తారు. ఇలా ప్రతి ఏటా భక్తులకు లడ్డూల ద్వారా కూడా వెంకన్నకు ఆదాయం గణనీయంగా చేకూరుతుంది. గత ఏడాది మొత్తం 11.54కోట్ల లడ్డూలు వరకు భక్తులకు టిటిడి విక్రయించింది. ఈ నేపథ్యంలో భక్తులు కోరినన్ని లడ్డూలు విక్రయాలు జరిగేది ఎప్పటికనేది కొసమెరుపు. ఇదిలా ఉండగా రానున్న రోజుల్లో మరో కొన్ని లడ్డూకౌంటర్లను అదనంగా భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటుదిశగా టిటిడి చర్యలు తీసుకోనుంది.



వైఎస్సార్సీలోకి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వావిలాల సరళాదేవిని ఆహ్వానిస్తున్న సిఎం జగన్

# టిడిపి నుంచి వైఎస్సార్సీలోకి

## వావిలాల సరళాదేవి దంపతుల చేరిక

### పార్టీ కండువాకప్పి ఆహ్వానించిన సిఎం జగన్

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి షాకిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ చేనేత ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ వావిలాల సరళాదేవి,ఆమె భర్త వావిలాల వెంకట రమేష్ వైఎస్సార్సీలో చేరారు. పౌరసరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావుతో కలిసి వారు సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో నేడు కలుసుకున్నారు.గత నాలుగేళ్లగా జగనన్న పాలన తమను ఎంతో ప్రభావితం చేసిందని ఈ సందర్భంగా వారు సీఎం జగన్‌కు తెలిపారు. ప్రజల్లో వర్గాలు,రాజకీయాలకు తావివ్వకుండా అందరికి సంక్షేమాన్ని కల్పించడం తమకు స్ఫూర్తిదాయక నిలిచిందన్నారు.నాయకుల్లో జవాబుదారీతనం పెంచిన సీఎం జగన్ వ్యక్తిత్వానికి అభివృద్ధి కాముకతకు ప్రభావితమై వైఎస్సార్సీపీలో చేరాలనుకుంటున్నట్లు వారు సిఎం జగన్ తెలిపారు. అంకితభావం, నిబద్ధతతో పనిచేసే నాయకులను తాము గౌరవిస్తామని జగన్ వారికి తెలిపారు. నాయకులందరిని కలుపుకుని ముందుకు పోవాలని సూచించారు. వారి పార్టీ కండువా కప్పారు. పార్టీ వారికి సముచిత ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు.

అదనపు కౌంటర్లు విస్తరిస్తున్నా..

# అన్నప్రసాదం కోసం తప్పని తంటాలు!

## పిఎసి 4వద్ద భక్తుల బాధలు

**తిరుమల, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రోజువారీగా లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుండటంతో భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు వీలుగా తిరుమలతిరుపతి దేవస్థానం కొండపై అన్నప్రసాదం అదనపుకౌంటర్లు విస్తరిస్తున్నా భక్తుల పడిగాపులు తప్పడంలేదు. ఇటీవల తిరుమలలో పిఎసి 4 వద్ద అన్నప్రసాదం అదనపు కౌంటర్లను ఏర్పాటుచేసి భక్తులకు వడ్డిస్తున్నారు. అయితే ఇక్కడ పవిత్రమైన అన్నప్రసాదం స్వీకరణకు భక్తులు కిలోమీటరు దూరంవరకు వ్యాపించిన క్యూలైన్లలో చుట్టి వెళ్లాల్సివస్తోంది. తాజాగా యాభై మందివరకు భక్తులు బుధవారం మధ్యాహ్నం 1.20గంటల ప్రాంతంలో కల్యాణకట్ట సమీపంలోని పిఎసి4వద్ద అన్నప్రసాదంకౌంటర్లకు చేరుకునేందుకు ఎండలోనే నిలబడ్డారు. భక్తుల రద్దీ ఉండటంతో ఈభవనంలో వరుసల్లో అనుమతిస్తున్నారు. నిత్యం తిరుమలకు వచ్చే భక్తులకు నిరంతరాయంగా అక్షయపాత్రలా రుచికరమైన అన్నప్రసాదాలను మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో ఉదయం నుంచి రాత్రి వరకు వడ్డిస్తున్నారు. భక్తుల సంఖ్య పెరగడంతో నిరీక్షణ లేకుండా పిఎసి 4లో కూడా అన్నప్రసాదం స్వీకరించేలా ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడా భక్తుల రద్దీ విపరీతంగానే ఉంటోంది. భక్తులకు మరింత సౌకర్యంగా క్యూలైన్లు తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.

## వకుళమాత గుడిలో చోరీయత్నం

**తిరుపతి, జనవరి 18ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి తల్లి వకుళమాత కొలువైన తిరుపతి రూరల్ పేరూరుబండపై ఉన్న ఆలయంలో చోరీ యత్నం జరిగింది. దుండగుడు ఆలయం వెనుకవైపు నుంచి ప్రవేశించి గడ్డపారతో తాళాలు పగలగొట్టాడని, హుండీలో నగదు చోరీ చేశాడు. ఈనగదు మొత్తం మూటగట్టి పరారయ్యేందుకు ప్రయత్నించిన సమయంలో దుండగుడుభయపడి నగదు మూటను ఆలయప్రాంగణంలోనే వదలిపెట్టి పరారయ్యాడు. ఇదీ సిసి కెమెరా పుటేజీల్లో నమోదైన విషయం. ఇంతకీ ఏకంగా వకుళమాత ఆలయంలోనే చోరీకిఎంతమంది ప్రయత్నించారనేది కూడా ఇప్పుడు అటు పోలీసువర్గాల్లో ఇటు టిటిడి భద్రత వర్గాల్లో సంచలనంగా మారింది. గత కొద్దిరోజులుగా తిరుపతి పోలీసు జిల్లా పరిధిలో నగర శివార్లలో వరుసగా ఇళ్ళ దొంగతనాలు, ఆలయాలహుండీలు చోరీలు జరుగుతున్నాయి. తాజాగా మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఏకంగా వకుళమాత ఆలయంలోనే హుండీ చోరీ జరగడంతో తిరుపతి వాసులను భయాందోళనకు గురిచేస్తోంది.

## రాష్ట్రం మీదుగా తిరిగే అహ్మదాబాద్- యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇక సూపర్‌ఫాస్ట్ రైలు నెంబర్లు సైతం మారాయి..

**గుంతకల్లు రైల్వే, జనవరి 18 ప్రభాతవార్త:** రాష్ట్రం మీదుగా బెంగుళూరు- అహ్మదాబాద్-బెంగుళూరు ప్రధాన రైలు మార్గంలో రైళ్ల నిర్వహణకు సంబంధించిన అభివృద్ధి పనులు పూర్తి కావడంతో ఈ మార్గంలో తిరిగే పలు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైల్లుగా అప్‌గ్రేడ్ చేయడంతోపాటు కొత్త నెంబర్‌లను కేటాయించి నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్ నుంచి అహ్మదాబాద్ వెళ్లే 16502 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 15 నుంచి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుగా అప్‌గ్రేడ్ చేసి నందున నెంబర్ 22690గా నూతన నెంబర్‌ను కేటాయించారు. అలాగే అహ్మదాబాదు నుంచి యశ్వంతపూర్ వెళ్లే 16501 ఎక్సప్రెస్ రైలు సర్వీసును ఈ నెల 17 నుంచి నెంబర్ 22689గా కొత్త నెంబర్‌లను కేటాయించి, అమలులోకి తెచ్చామన్నారు.

# నిర్మాణం పూర్తయినా కుదరని ముహూర్తం



శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున నిర్మిస్తున్న శివపార్వతుల విగ్రహాలు

## ఫర్నిచర్ కోసం సత్రాలు ఎదురు చూపు

**శ్రీకాళహస్తి,జనవరి 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సుమారు రూ.3కోట్లు వెచ్చించి నిర్మించిన 'పార్వతి పరమేశ్వరుల విగ్రహ'నిర్మాణం పూర్తి అయి ఏడాది దాటినా ప్రారంభోత్సవానికి సుమూహూర్తం ఇంకా ఖరారు కాకపోవటంతో విమర్శలు వెలువెత్తుతున్నాయి. ధర్మకర్తల మండలి నియమించి పది నెలలు కావస్తున్నా పూర్తి అయిన పథకాల ప్రారంభోత్సవాలు కూడా ముందుకు సాగక పోవటం పట్ల భక్తుల నుంచి విమర్శలు ఎదుర్కొక తప్పటం లేదు.కోట్లు వెచ్చించిన పథకాలు,భవనాలు పాచిపడుతున్నా ప్రారంభోత్సవం చేయక పోవటం పట్ల తీవ్ర విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

**నిర్మాణాలు పూర్తి అయి ఏళ్లు గడుస్తున్నా..**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో పనులు తీసుకునే కాంట్రాక్టర్లు నెమ్మదిగా పనులు కొనసాగిస్తూఉంటారు. ఈ నేపథ్యంలో పలు అభివృద్ధి పనులు నత్తనడకను మరిపిస్తున్నాయి.శ్రీకాళహస్తీశ్వరాలయంకు అనుబంధంగా శ్రీకృష్ణదేవరాయాలచే నిర్మించిన రాజగోపురం చుట్టుపక్కల 15కిలో మీటర్లు కనబడేది. అలాగే కొత్త గోపురం నిర్మాణం జరిగింది కానీ అలైన్‌మెంట్ మార్చటంతో ఇబ్బందిగా మారింది. అయితే భక్తకన్నప్పకొండపై సుమారు 54 అడుగులఎత్తు 'శివపార్వతుల విగ్రహాల్ని ఏర్పాటు' చేయాలని దేవాదాయశాఖ నిర్ణయించింది.ఈ మేరకు రూ.1.85కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే టెండర్ వేసిన వారు అంచనా రేట్ల కన్నా అధికంగా టెండర్ దాఖలైంది. చివరకు రివైజ్ రేట్లుతో ఈ వ్యయం రూ.2.45కోట్లకుపెరిగింది. దీనికి తోడు 12శాతం జిఎస్‌టి చెల్లించాల్సి ఉంటుంది. అంచనా రేట్ల కన్నా తడిపిమోపెడైంది. శివపార్వతుల విగ్రహాల వ్యయం. ఇక్కడ ఎంతో చక్కగా గార్డ్‌నింగ్, భక్తుల్ని అలరించే విధంగా ప్రణాళిక రూపొందించారు.విగ్రహాల నిర్మాణం పూర్తి అయి ఏడాది దాటినా 'ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.' సుమారు మూడు సంవత్సరాలుగా ఈ నిర్మాణాలు సాగుతూనే ఉంది.2021 మార్చి నాటికి టెండర్ టైం ప్రకారం పూర్తి చేయాల్సి ఉంది.అయితే ఇప్పటికి సగం నిర్మాణం కూడా పూర్తి కాలేదు. ఈ శివరాత్రికి శివపార్వతుల విగ్రహాలు కనువిందు చేస్తాయనిభావించిన భక్తులకు నిరాశే మిగుల్తుందేమో?. సుమారు 200 అడుగుల కొండపై మరో 54 అడుగుల ఎత్తు విగ్రహాలు చుట్టుపక్కల 25 గ్రామాలకు కనబడుతుందని రూపకల్పన చేశారు.

**ఫర్నీచర్ కోసం సత్రాలు ఎదురు చూపు:**

శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తుల సదుపాయం కోసం లోబావిలో సత్రాల నిర్మాణం చేపట్టారు. 125గదులు నిర్మాణంచేపట్టారు. రూ.6కోట్లతో నిర్మాణాలు చేపట్టారు. అయితే ఎలాగోలాగ నిర్మాణాలు పూర్తి చేశారు.ఈ సత్రాలను ఆర్నేల్లు క్రితం ప్రారంభించారు.ఇంకా మూడుబ్లాక్‌లు ఉపయోగంలోకి రాలేదు. ఏడాదిగా 'పర్నిచర్' కోసం గదులు ఎదురు చూస్తున్నాయి. ఫర్నిచర్ కొనుగోలుకు సంబంధించి ఏడాదిగా ప్రతిపాదనలు, పరిశీలనలే తప్ప పట్టించుకునే దిక్కులేదు. నెలల్లో ప్రైవేటు లాడ్జిలు సిద్ధమౌతున్నాయి.

కానీ దేవస్థానం సత్రఆల నిర్మాణం పూర్తి అయి వర్షాలకు పాచి పడుతున్నా పట్టించుకునే దిక్కులేదు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా సన్నిదివీధిలోని కంచిపీఠానికి అనుబంధంగా ఉన్న వృద్ధా శ్రమంను సేకరించారు. అయితే వారికి ప్రత్యామ్నాయంగా లోబావిలో స్థలంలో నిర్మించుటకు 4.5కోట్లతో టెండర్లుపిలిచారు. వృద్ధాశ్రమం కూలగొట్టి మూడేళ్లకు పైబడినా ఇప్పటి వరకు అతీగతిలేదు. వచ్చిన అధికారులు 'రాహుకేతుదోష నివారణ' పూజల ఆదాయాలు, హుండీల ఆదాయాలపై తప్ప అభివృద్ధిపై దృష్టి సారించటం లేదనే విమర్శలు బాహాటంగా ఉన్నాయి.

# అన్ని వర్గాలను మెప్పిస్తున్న సిఎం జగన్ పాలన: సజ్జల


## ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమసంఘం డైరీని ఆవిష్కరణ



ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమసంఘం డైరీని ఆవిష్కరించిన సజ్జల

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అన్ని వర్గాలను మెప్పిస్తూ పరిపాలన సాగిస్తున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.పరిపాలన అంటే ఇలా ఉండాలని పలువురు రాజకీయ ఉద్దండులు ప్రశంసించే దిశలో జగన్ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. సిఎస్ఆర్ ఫంక్షన్‌హాలులో బుధవారం ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలనచేసారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ప్రారంభమైన ఈసమావేశంలో సజ్జల ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమసంఘం నూతన సంవత్సర డైరీ,క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీఎస్సీ వర్గాల పిల్లలు మీలా ఉన్నత స్థాయికి చేరాలంటే పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఆంగ్లభాషా పరిజ్ఞానం అవసరమన్నారు. తెలుగు ప్రాధాన్యతను ప్రభుత్వం ఎన్నటికి మరచిపోదన్నారు. ప్రతి తరగతిలోను తెలుగు ఉందన్నారు.ప్రతి పాఠ్యాంశం ద్విభాషా యుతంగా ఉంటుందన్నారు.సీఎం జగన్‌కు తెలుగుభాషపైన పట్టు ఉందన్నారు.ఇంగ్లీషు హైలెవల్‌లో ఉంటుందన్నారు.ప్రతి పేద విద్యార్థికి ఆ స్థాయి రావాలన్నది సిఎం జగన్ లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం వస్తే తెలుగు అదృశ్యమవుతుందా ? అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఇంగ్లీషు తీసేసి ప్రాథమిక విద్యను అమలు చేయమనండన్నారు.వీటిని నడుపుతున్నది ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు వద్దన్న వారిపనేన్నారు. విదేశాల్లో 100 విశ్వవిద్యాలయాల్లో పేద విద్యార్థులు సీటు తెచ్చుకుంటే ఎంత ఖర్చయిన ప్రభుత్వం భరిస్తోందన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని వచ్చేవిధంగా మన అధికారులు పనిచేయాలని మంత్రి ఆదిమూలం సురేష్‌అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు.ప్రభుత్వం కుడా ఆ దిశలోనే ఎస్‌సీ.ఎస్టీ సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.దళిత,బలహీన వర్గాల అభ్యున్నతికి సిఎం జగన్ అంకితభావంతో చేస్తున్న కృషి అపూర్వమన్నారు. ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, ప్రభుత్వానికి సామాజిక న్యాయసలహాదారులు జూపూడి ప్రభాకరరావు, ఎస్‌టి కమీషన్ ఛైర్మన్ కుంభా రవిబాబు,ఇఎస్‌సి ఎస్.బాలు నాయక్,సీఇవో జెన్కో ఎం.పద్మసుజాత, ఎస్‌సి.ఎస్‌టి గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కెవి రమణ,ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# క్షేత్రపాలకుడు కాలభైరవునికి విశేషాభిషేకాలు



**శ్రీకాళహస్తి, జనవరి 18 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన కాలభైరవునికి బుధవారం విశేషాభిషేకాలు, అలంకారాలు, పల్లకి సేవలనునిర్వహించారు. మంగళవారం అర్థరాత్రి కాలభైరవ ఆలయంలో పూజలు ఏర్పాటుచేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవుళ్ళకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క సామికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇక్కడ క్షేత్రపాలకుడుగా ఈశాన్య మూల వెలసిన కాలభైరవునికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కాలభైరవుడు, బట్టల భైరవుడు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.కాలభైరవునికి పూజల సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా హర .. హర .. మహాదేవ శంభో శంకరా, ఓం నమ:శివాయః నామస్మరణతో మార్మోగింది.సకల దేవతలకు నిలయంగా శ్రీకాళహస్తీశ్వరాలయం విరాలజిల్లుతుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్న కొద్ది ఏర్పాట్లలో అధికారులు పాలకులు తలమునకలై ఉన్నారు. భక్తులు ఉత్సవాల్లో తలమునకలై ఉన్నారు.ఈ నేపథ్యంలో స్వామి అమ్మవార్లకు నిత్య పూజలతో ఆరాధిస్తూ పరివార దేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమంతో పూజలు,అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

**కాలభైరవునికి పల్లకిసేవ:**

అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న దక్షిణ కాళికామాత ఆలయం సమీపంలో వెలసిన కాలభైరవుని ఆలయంలో కూడా కాలభైరవునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆలయ అర్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో కాలభైరవునికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వడమాల, నిమ్మకాయల మాలను ధరింపజేసారు. విశేష పూలతో శోభాయమానంగా అలంకరించారు.అనంతరం వేద మంత్రాలు,మంగళవాయిద్యాల మధ్య ఆలయ ప్రాకారంలో ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, స్థానిక భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

# ఆగమోక్తమేనా?

## వెంకన్న ఆలయం వెనుకభాగాన క్రేన్ ఏర్పాటుపై విమర్శలు



**తిరుమల, జనవరి 18ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న లక్షమందివరకు భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి చేరే నగదు,బంగారం,వెండి ఆభరణాలను పరకామణికి తరలించేందుకు కొద్దిరోజుల క్రిందట ఏర్పాటుచేసిన భారీ క్రేన్ వైఖానస ఆగమోక్తం ఆమోదిస్తోందా?అనే ప్రశ్నలు వెంకన్న భక్తుల్లో మొదలైంది. ఆలయానికి పడమరవైపు ఈ క్రేన్‌ను ఏర్పాటుచేసి ఆలయంలోపల నుంచి పరకామణి సంచులను, గంగాళాలను (హుండీలను) అన్నప్రసాదం భవనం వద్ద ఉన్న నూతన పరకామణి భవనం వద్దకు చేర్చేందుకు చూస్తున్నారు. అయితే తిరుమల ఆలయంతోబాటు పరిసరాల్లో, చివరకు ఏడుకొండల్లోనూ ఏదేని అభివృద్ధి పనులు చేపట్టాలన్నా, నిర్మాణాలు చేయాలన్నా వైఖానస ఆగమాన్ని అనుసరించే చేపట్టాలి. కానీ కొద్దిరోజుల క్రిందట ఆలయానికి వెనుకన క్రేన్‌ను ఏర్పాటు చేయడంతో కొన్ని అవాంఛనీయ సంఘటనలు ఎదురయ్యాయనేది టిటిడి వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో ఆలయంలోపల నుంచి పరకామణిభవనంకు కానుకలను తండ్లపై తరలించాలని టిటిడి యోచిస్తోంది. ఇందుకు అవసరమైన ఇతరత్రా చర్యలు తీసుకుంటోంది. ప్రతిరోజూ వెంకన్న ఆలయంలోని హుండీలు మూడుపూటలా నిండుతుంటాయి. వీటిని లెక్కింపు గతంలో ఆలయంలోపల ఆనందనిలయానికి వెనుకభాగంలో లెక్కించేవారు. స్థలం ఇరుకుగా ఉండటంతో ఆలయంలోపల నుంచి వెలుపల విశాలమైన భవనానికి మార్పుచేశారు. దీంతో హుండీ కానుకల గంగాళాలను తరలించేందుకు అనాలోచితంగా ఏర్పాటు చేసిన క్రేన్ ఆగమోక్తం కాదనే వాదన వినిపిస్తోంది. గతంలో ఆలయంలోపల భక్తులు వెలుపలకు పంపేందుకు మరోదారి ఏర్పాటులో ఇనుపనిచ్చెన అమర్చేందుకు తీసుకున్న నిర్ణయం కూడా భక్తుల్లో వ్యతిరేకత రావడంతో అప్పటి అధి కారులు వెనక్కుతగ్గారు. దీంతో వెంకన్న ఆలయం లోనేగాక పరిసరాల్లో ఆగమం ప్రకారమే ఏదేని కార్యక్రమాలు చేపట్టడం మంచిదనే అభిప్రాయాలు అటు భక్తుల్లో ఇటు టిటిడి వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఈ క్రేన్‌ను తొలగించాలని టిటిడి వర్గాలు నిర్ణయించాయని సమాచారం.



## పాడి పరిశ్రమాభివృద్ధికి

# తులసీరావు విశేష కృషి

## నివాళులర్పించిన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి

### స్వగృహం వద్ద కాంస్య విగ్రహం ప్రారంభం

**విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త :** పాడి పరిశ్రమ అభివృద్ధికి విశాఖ డెయిరీ ఛైర్మన్ స్వర్గీయ ఆడారి తులసీరావు అవిరాళ కృషి చేశారని టీటీడీ ఛైర్మన్ వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం యలమంచిలిలో ఏర్పాటు చేసిన తులసీరావు సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అనేకమంది పాడే రైతులకు ఆర్థిక స్వావలంభన కలిగించారని తులసీరావు సేవలను శ్లాఘించారు. తులసీరావు కుమారుడు ఆడారి ఆనంద్‌కుమార్, కుటుంబ సభ్యులకు, సుబ్బారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్నాధ్, విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**30వేల మందికి పైగా భోజనాలు**

విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు పెద్ద కర్మను పురస్కరించుకొని ఇంటి సమీపంలో తులసీరావు కాంస్య విగ్రహాన్ని పలువురు వైఎస్సార్సీ శ్రేణులుప్రారంభించారు. ఈ నేపథ్యంలో 30వేల మందికి భారీ భోజనఏర్పాట్లను ఆనంద కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమం డెయిరీ డైరెక్టర్‌తో పాటు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, ప్రముఖ పత్రిక ఎడిటర్ వివి రమణమూర్తి, అనకాపల్లి మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ విల్లూరి పైడారావు, కిమ్స్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

మానవుని మనస్సు ఒక ఊటబావి. నిత్యనూతనంగా ఉండగల అంతర్‌శక్తి దానికొక్కదానికే ఉంది.

-జిడ్డు కృష్ణమూర్తి

# మాటల్లోనే అవినీతి నిర్మూలన!

ధర్మాధర్మాలు తెలియవని కాదు. మొదటిది ఒంటబట్టడం లేదు, రెండోది వదిలిపెట్టడం లేదు అన్నట్టుగా ఉంది అవినీతి విషయంలో కొందరు పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. ఏ రకంగా చూసినా అవినీతికి పాల్పడడం నేరం, తప్పు. ధర్మంకాదని అందరికి తెలిసిందే. కానీ అవినీతికి పాల్పడేవారు దేశంలో కోట్లసంఖ్యలో ఉన్నారు. అంతకంతకు పెరుగుతున్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని పాలకులు ఎంతగా చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప ఏమాత్రం తగ్గడంలేదు. అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతగా నిధులు వెచ్చించే కొద్దీ అంతకు రెట్టింపు స్థాయిలో అవినీతి పెరిగిపోతూనే ఉంటుంది. అవినీతికి, అభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంది. అభివృద్ధి ముందుకు తీసుకువెళ్తుంటే అవినీతి వెనక్కు గుంజుతూ ఉంటుంది. కానీ ఎక్కడ అభివృద్ధి ఉంటుందో అక్కడే అవినీతి ఏదో ఒక రూపంలో ఉంటుంది. దేశంలో అవినీతిని పారద్రోలేందుకు అటు దేశ ప్రధాని నరేంద్రమోడీతోసహా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు యుద్ధమే ప్రకటించారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అవినీతిని నిర్మూలించే విషయంలో రాజీలేని పోరాటంచేస్తామని బహిరంగంగానే ప్రకటించారు. ఇప్పుడే కాదు ఏనాటి నుంచో అవినీతి నిర్మూలన విషయంలో గతపాలకులు కూడా ఇలాంటి ప్రకటనలు ఎన్నో చేశారు. అవినీతి అధికారులను వదిలిపెట్టం, అవినీతికి పాల్పడేవారు ఎంతటివారైనా కఠిన శిక్షల నుంచి తప్పించుకోలేరని, అవినీతిని కూకటివేళ్లతో నిర్మూలించడమే తమ ధ్యేయమని ఎన్నిరకాల అభినయాలతో చెప్పొచ్చో అన్నిరకాలుగా పాలకులు విన్యాసాలు చేస్తూనే ఉన్నారు. వీరెంత అరచి కేకలు పెడుతున్నా, ఎంత మందిని పట్టుకొని శిక్షలు వేయిస్తున్నా రెట్టింపు స్థాయిలో అవినీతి రాక్షసి విస్తరిస్తున్నది. ఇందుగలడు, అందులేడని సందేహం వలదు చక్రి సర్వోపగతుండు ఎందెందు వెతికి చూసినా అందందే గలడు అన్నట్లు సర్వాంతరయామిగా విస్తరించింది. గతంలో లేదని కాదు. ఇప్పుడు అది శృతిమించుతున్నది. దేనికైనా హద్దూపద్దు ఉండాలి. దారులుకొట్టి బతికే బందిపోట్లు సైతం దోపిడీకి, దోపిడీకి కొంత వ్యవధి ఇస్తారు. కానీ ఈ అవినీతి అధికారులు ఆ వ్యవధి కూడా ఇవ్వడం లేదు. ఒక్కొక్కరి దగ్గర ఆదాయానికి మించి కోట్లాది రూపాయల ఆదాయాన్ని కనుగొంటున్నారు. ఆ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో ఒక చిరు ఉద్యోగి దగ్గర వందల కోట్లఆదాయానికి మించిన ఆస్తులు బయటపడడం అప్పట్లో విస్మయం కలిగించింది. దేశంలో రోజూ ఈ అవినీతి అధికారులు పట్టుబడుతూనేఉన్నారు. కేసులు పెట్టి అరెస్టు చేసి జైళ్లకు పంపుతున్నారు. ఇవన్నీ పత్రికల్లో, టీవీల్లో ప్రసారం అవుతున్నాయి. ఇంతపెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నా, అవినీతిపరులుగా ప్రచారం అవుతున్నా, పాలకపెద్దలు కఠినచర్యలు తప్పవని హెచ్చరికలు చేస్తున్నా, ఈ అవినీతిపరుల్లో జంకుబొంకు లేకుండాపోతున్నది. ఎసిబి దాడులన్నా, సిబిఐ దాడులన్నా పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో ఈ అధికారులు అంటే అంతోఇంతో భయభక్తులు ఉండేవి. సిబిఐ, ఎసిబి దాడుల్లో పట్టుబడి జైలుకు వెళ్లివస్తే సమాజంలో విలువ ఉండదనే జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారి పోయింది. అలా జైలుకు వెళ్లి వచ్చినవారిని దండలేసి ఊరేగింపుగా తీసుకుపోతున్నారు. దీనికితోడు అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు ఎక్కువైపోయారు. వీరికి కొందరు రక్షణగా నిలబడుతున్నారు. పట్టుబడ్డ కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లో రుజువు కాక, శిక్షలనుంచి తప్పించుకొని నిర్దోషులుగా బయటపడుతున్నారు. అసలు కేసుల వెనుకఏం జరుగుతున్నది? తదితర విషయాలు పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన సంఘటనలు బయటకు వస్తాయి. ఎసిబికి చిక్కిన కేసులు అర్థాంతరంగా ముగిసిపోవడమేకాదు, పట్టుబడినవారు దర్జాగా ప్రమోషన్లు పొందగలుగుతున్నారు. ప్రభుత్వ నిఘాలు కానీ, చట్టాలు కానీ ఏమీ చేయలేకపోతున్నాయనేది రాజకీయ అండదండలు ఉన్నవారి విషయంలో ఎన్నోసార్లు రుజువు అయింది. రాజకీయాలతో ముడిపడి ఉన్న అవినీతిని నిర్మూలించలేకపోతే పోయారు. నిత్యం ప్రజలను వేధిస్తున్న అవినీతి విషయంలోనైనా పాలకులు శ్రద్ధ తీసుకోవాలి. ఈ అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడోనేత్రానికి కన్పించే అవకాశాలు ఉండవు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత, ప్రస్తుత స్థితిగతులను బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయాలకు రావాలి. అంతేకాని ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్షులతోనో రుజువు చేయడం సాధ్యమయ్యే పనికాదు. ముడుపులు తాము ఇచ్చినట్లు ఇచ్చినవారు చెప్పరు. అలాగే తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరూ కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి కొంత కష్టపడాల్సివస్తున్నది. కానీ మరొక అవినీతి బాహాటంగా ప్రజలముందు విశ్వరూపం ధరించి నాట్యం చేస్తున్నది. ఇదే ఏప్రభుత్వాన్ని అయినా అప్రతిష్టపాలు చేసేది. ఏశాఖలో ఏమేరకు అవినీతి జరుగుతున్నదో తెలుసుకోవడం పెద్దకష్టం కాకపోవచ్చు. ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటుంటారు. దీనికి పెద్దగా లోతైన దర్యాప్తు కూడా అంతగా అవసరం ఉండదు. ఏదిఏమైనా వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి అప్పులు తెచ్చుకొని సంక్షేమ పథకాలకు, నిర్మాణాత్మక కార్యక్రమాలకు వెచ్చిస్తున్న నిధులను అవినీతిపరులపాలు చేయడం ఏమాత్రం సమంజసం కాదు. గతంలో పాలించిన కొందరు నేతలు ఇలా తీవ్ర అప్రతిష్టపాలైన విషయం తెలుగు రాష్ట్రాల్లో కథలుకథలుగా చెప్పుకుంటారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఏనాటికైనా పాలకులు వారి చెంతన చేరిపోతారు.

తోటి మానవులను అసహ్యించుకోవడం కన్నా, వారి యెడల నిరాదరణ చూపడమే ఘోరపాపం. అమానుషత్వానికి అర్థం అదే.



జార్జి బెర్నార్డ్ షా

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో క్రుంగిపోవడం తగదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### ఆర్థిక అంతరాలు ప్రగతి నిరోధకాలు

తాజాగా విడుదలైన ఆక్స్‌ఫామ్ అంతర్జాతీయ నివేదిక లెక్కలు భారత్‌లో పెరుగుతున్న ఆర్థికఅసమానతల్ని పట్టి చూపిస్తున్నాయి. ఆ నివేదికప్రకారం ఒక్క శాతం సంపన్నుల చేతిలో నలభై శాతం దేశసంపద కేంద్రీకృతమై ఉండగా, యాభైశాతం ప్రజలు మూడుశాతం సంపదతో సరిపెట్టుకుంటున్నారు. కరోనా సంక్షోభ సమయంలో బిలియనీర్లఆదాయం 121శాతం పెరగగా, అధిక జనాభాఆదాయంలో 13శాతం వృద్ధిమాత్రమే కనబడింది. పేదరికంలోకి కొత్తగాకోట్లాది మంది జారిపోయారు. సంపన్నులకు ఇచ్చే పన్నురాయితీవల్ల లక్షల కోట్లు రావాల్సిన ఆదాయాన్ని భారత్ వదులుకుంది. అదే సమయంలో జిఎస్టీ పన్ను ద్వారా వచ్చిన ఆదాయంలో 66శాతం అధిక జనాభా జేబుల్లోంచి వచ్చింది. సంపన్నుల వాటా అందులో కేవలం మూడు శాతం. ఎన్ని రకాలుగా కూడికలు, తీసివేతలు చేసి ఏరకంగా తేల్చిచెప్పినా వాటి సందేశం ఒక్కటే. ఆర్థిక అంతరాలు పెరుగుతూ వస్తున్నాయి తప్పతరగడంలేదు. ప్రభుత్వ విధానాలు అందుకుసహకరిస్తున్నాయి తప్ప దిద్దుబాటు దిశగా లేవు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### డి. ఏ ప్రకటించాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం ప్రకటించాలి. రాష్ట్రంలో పెరుగుతూ ఉన్న ధరలకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవుభత్యం మంజూరుచేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరిగిన ధరలతోయేది కొనలన్నా ఇబ్బందిగా మారింది. కేంద్రప్రభుత్వం ఇప్పటికే డి.ఏలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసింది. జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి మూడు డి.యేలు రావాలి. తక్షణమే పెండింగులో ఉన్న డి.ఏను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి, ఉపాధ్యాయులకు మంజూరుచేస్తారని లక్షలాది మందివేయికళ్లతో ఎదురుచూస్తూఉన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా డి.ఏ ఇస్తారని భావించారు. కానీ ఇవ్వలేదు. ప్రభుత్వం డి.ఏ పెంపు మీద తక్షణం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### విద్యార్థుల విహారయాత్రలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విజ్ఞాన అభివృద్ధికి చారిత్రాత్మకమైన ప్రదేశాలను చూడడానికిగానురాష్ట్ర పర్యాటకఅభివృద్ధిశాఖ విద్యాశాఖఆధ్వర్యంలో ప్రయాణ రవాణా సౌకర్యాలలోబస్సులు, రైళ్లు, ఇతరవాహనాలలో ప్రయాణించడానికి అవకాశం కల్పించాలి. విద్యాశాఖ ఆధ్వర్యంలో విహారయాత్రల కార్యక్రమం నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పెన్షన్ కోత సరికాదు

సామాజిక పెన్షన్లలోపెద్దఎత్తున కోతపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోందన్న వార్తలు పింఛనుదారుల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయి. ప్రస్తుతం రెవెన్యూఅధికారుల నుండి అనర్హతా నోటీసులు అందుకున్న వారిలో అత్యధికులు పోషణ కోసం ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడినవారే. ప్రభుత్వం ప్రతి నెలా ఇస్తున్నకొద్దిపాటి మొత్తంతో వారిజీవనమంతా సాగిపోదు. కానీ వేన్నీళ్లకుచన్నీళ్లలా కొంతమేర ఊరట కలిగిస్తుంది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దానికి అనుగుణంగా లేవు. అనర్హతా నోటీసులు అందుకుంటున్నవారిలో అత్యధికులు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వృద్ధకళాకారులు. తప్పుల తడికలుగా చేసిన అనేక సర్వేలే తాజా అనర్హుల జాబితాకు ఆధారమని పలు ఆరోపణలు వినవస్తున్నాయి. అదే నిజమైతే సామాజిక పెన్షన్లు ఇవ్వడంలోని అసలు లక్ష్యమే దెబ్బతింటుంది. ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం జిల్లా

### ధర్మాన గారికి ధర్మం కాదు!

విశాఖ రాజధాని కాకుంటే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతానంటున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రేలాపనలు సరికాదు. ఈ డిమాండ్ అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడే చేస్తే వారివాదనకు కొంతైనా బలంఉండేది. ఇప్పుడు విశాఖ వాసులు విశాఖ నగరాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించమని డిమాండ్ చేస్తే ధర్మాన ఎవరి మీద పోరాడుతారు? ధర్మాన వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధుల కోసం, విశాఖఉక్కు కర్మాగారంపై ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి. సుదీర్ఘకాలం మంత్రిగా పనిచేసిన ధర్మాన శ్రీకాకుళానికి ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేకపోయారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### కూరలో కరివేపాకు?

అనంతపురం జిల్లాలో ఒక బి.సిమంత్రి పదవి పోయినందుకు అధికార పార్టీలో ఒక అగ్రవర్ణ సామాజిక వర్గం వారు విందు భోజనాలు ఏర్పాటు చేసుకోవడం అధికార పార్టీలో బి.సిలపరిస్థితికి అద్దం పడుతున్నది. బి.సి.లను ఉద్ధరిస్తున్నామంటూ బి.సికులాలవారికి పలుకార్పొరేషన్లు ఏర్పాటు చేసి పైసా నిధులు ఇవ్వకుండా మోసం చేశారు. బి.సిలను కూరలో కరివేపాకులా చూడడం దుర్మార్గం. పాలకుల మోసపూరిత విధానాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని తగిన సమయంలో గుణపాఠం చెప్పాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పేదలకూ నాణ్యమైన విద్య అందించాలి

**దేశం సుస్థిరాభివృద్ధి లక్ష్యంతో సమ్మిళిత వృద్ధివైపు పయనించాలంటే మానవ వనరుల నాణ్యత, నైపుణ్యాలను పెంచే విద్యపైన ప్రభుత్వాలు తమఆదాయంలో 10శాతం నిధులను ఖర్చుచేయాలి. దేశంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నిలబెట్టడానికి పిఎంశ్రీ లాంటి పథకాలను 14,500 పాఠశాలలకే పరిమితం చేయకుండా దేశంలోని 15లక్షల ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించి దేశంలోని విద్యావ్యవస్థలో గుణాత్మకమైన మార్పులు సాధించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలి.**



డాక్టర్ తిరునహరి శేషు

బ్రిటన్ ఒకనాడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంగా మారటానికి పారిశ్రామిక విప్లవం శక్తినిచ్చింది. కానీ పారిశ్రామిక విప్లవం ఆ దేశంలో రావటానికి కొత్త ఆవిష్కరణలే కారణం. ఆ ఆవిష్కరణలకు ప్రధాన కారణం విద్యనే. అంటే విద్యావ్యవస్థ, విద్యా ప్రమాణాలు ఒక దేశం దశ, దిశను మార్చేస్తాయి అనటంలో సందేహం లేదు. విద్య ద్వారా లభించిన నైపుణ్యం సాంకేతికత ఆవిష్కరణలు ఉపయోగించుకున్న దేశాలు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక స్థాయి అభివృద్ధిని సాధించాయి. ఒక దేశాన్ని నాశనం చేయడానికి ఆ దేశంపై అణుబాంబులు వేయనవసరం లేదు. ఆ దేశంలో ఉన్న విద్యావ్యవస్థను విద్యాప్రమాణాలను నాశనం చేస్తే సరిపోతుంది అని దక్షిణాఫ్రికాలోని విశ్వవిద్యాలయం గోడలపై రాసి ఉంటుందంటే ఒక దేశం గమనాన్ని మార్చటంలో విద్యకు ఏస్థాయి ప్రాధాన్యత ఉంటుందో అర్థమవుతుంది. 200 సంవత్సరాల బ్రిటిష్‌పాలనా చెరనుండి బయటపడే నాటికి భారతదేశంలో అక్షరాస్యతా శాతం కేవలం 18శాతమే. అంతేకాదు విద్యాప్రమాణాలు పాఠశాలలు, ఆ పాఠశాలలో కల్పించే సౌకర్యాలు కూడా అధమ స్థాయిలోనే ఉండేవి. బ్రిటిష్ భారతదేశంలో అనుసరించిన లార్డ్ మెకాలే విద్యావిధానం వలన భారతదేశంలో విద్య మానవ వనరులను అభివృద్ధిపరిచే విధంగా లేదు. ఈ విద్యా విధానం గుమస్తాలను తయారు చేయడమే కాదు, పట్టభద్రతను కల్పిస్తుంది కానీ పొట్ట భద్రత కల్పించలేదు అని నోబెల్ బహుమతి గ్రహీత గున్నార్ మిర్దాల్ అభిప్రాయపడ్డారు. కాబట్టి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యావ్యవస్థలో మార్పుల కోసం, ప్రమాణాల మెరుగుదల కోసం 1964లో కొఠారికమిషన్ ఏర్పాటు, 1986లో జాతీయ విద్యావిధానం2009లో విద్యాహక్కు చట్టాన్ని రూపొందించినా కానీ భారతదేశ విద్యావ్యవస్థలో ఆశించిన మౌలిక మార్పులు పెద్దగా రాలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొఠారీ కమిషన్ చెప్పినట్లు భారతదేశ భవిష్యత్తు తరగతి గదులలోనే నిర్మాణం అవుతుంది కాబట్టి దేశ జిడిపిలో ఆరు శాతం విద్యపైనే ఖర్చు చేయాలనే సిఫారసులను ఏ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లనే దేశవ్యాప్తంగా విద్యాప్రమాణాలు పెరగలేదు. ప్రభుత్వ పాఠశాలలు విద్యాసంస్థల స్థితిగతులు మారలేదనేది వాస్తవం. భారత ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానం 2020లో విద్యార్థుల నైపుణ్యాలను, వృత్తి విద్యానైపుణ్యాలను పెంచడానికి సాంకేతిక విద్యావిధానానికి ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో ప్రభుత్వ పాఠశాల స్థితిగతులను మార్చడానికి ఉపాధి మార్గాలకు పాఠశాల స్థాయిలోనే పునాదులు వేయడానికి విద్యార్థుల ప్రతిభకు మరింతపదును పెట్టేలా మౌలిక వసతులను కల్పించి, సాంకేతిక సొబగులతో ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలను, విద్యాప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో భారతప్రభుత్వం ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎంశ్రీ) అనే పథకాన్ని ప్రవేశపెడుతుంది. ఈ పథకం కింద 27,360 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ 14597 ప్రభుత్వ పాఠశాలలో సాంకేతిక మౌలిక వసతులను కల్పించాలని నిర్ణయించారు. ఈ పథకం కింద ఎంపికచేసిన ప్రభుత్వ పాఠశాలలో పక్కాభవనాలు, సౌచాలయాల (మరుగుదొడ్ల)నిర్మాణం, డిజిటల్ బోర్డులు, సౌర విద్యుత్, తాగునీరు అంతర్జాల సదుపాయం, డిజిటల్ గ్రంథాలయాలు, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్, ల్యాబ్ నైపుణ్యాల వృద్ధికి, వృత్తి విద్యాకోర్సులు, ఆరోగ్యం, మొదలైన సౌకర్యాలు కల్పించబడతాయి. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయుల సంఖ్యబోధనా



విధానం, పదవ తరగతిలో వస్తున్న గ్రేడులు, ఇతర క్లాసులలో విద్యార్థులకు వస్తున్నమార్కులు, తరగతి గదుల దుస్థితి, పాఠశాలలోని మౌలిక వసతులను డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్‌లో నమోదు చేస్తారు. దీని ఆధారంగానే పిఎంశ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేస్తారు. ఎంపిక చేసిన పాఠశాలలకు మూడు సంవత్సరాల కాలంలో 46 లక్షల రూపాయల నిధులను సమకూరుస్తారు. ఈ పథకం కింద అయ్యే ఖర్చుని కేంద్ర రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో భరిస్తాయి. ఈ పథకం ద్వారా గ్రామ స్థాయి విద్యార్థులకు, జాతీయ స్థాయి విద్య ప్రమాణాలు అందే అవకాశం ఉంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చి ఈ పథకంద్వారా మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయాలనేది ప్రభుత్వ ఆశయంగా కనిపిస్తుంది. విద్యలో ముఖ్యంగా ప్రాథమిక విద్యలో సమూలమైన మార్పులు తీసుకువచ్చే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవలసిన బాధ్యత కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలకే ఎక్కువ ఉంది. ప్రాథమిక విద్య ప్రధానమైన విద్య. అది విద్యార్థుల జీవితాలలో బలమైన పునాది వేస్తుంది. ఉపాధ్యాయుల కొరత, మౌలిక సౌకర్యాల లేమి, నాణ్యతా ప్రమాణాలు, జవాబుదారీతనం లేకపోవడం వలన వివిధరాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సరైన విద్య అందడం లేదనేది వాస్తవం. ప్రభుత్వపాఠశాలలో విద్యాప్రమాణాలను పెంచి నాణ్యమైన విద్యను అందించడానికి మౌలికవసతుల కల్పనకు ఢిల్లీ ప్రభుత్వం సర్వోదయ పాఠశాలలను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాడు-నేడు పథకాన్ని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు- మనబడి లాంటి కార్యక్రమాలను ప్రారంభించింది. ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలతో ప్రభుత్వపాఠశాలలో మౌలిక వసతుల కల్పన వలన ఎన్రోల్‌మెంట్ పెరిగింది అనే విషయాన్ని గమనించాలి. తెలంగాణలో మాత్రం మనఊరు-మనబడి కార్యక్రమానికి 2022-23 బడ్జెట్‌లో 7289 కోట్ల రూపాయలను కేటాయించి మొదటిదశలో 9123 పాఠశాలలో 12 రకాలైన మౌలిక వసతులను కల్పించాలనే లక్ష్యంపెట్టుకున్నా లక్ష్యసాధనలో ప్రభుత్వం వెనుకబడిపోయింది. పిఎంశ్రీ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలోని 1200పాఠశాలలను ఎంపికచేయాలని అధికారులు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపినారు. దేశవ్యాప్తంగా ఉన్న 15 లక్షల పాఠశాలలోని 26 కోట్ల మంది విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలనుపరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేస్తూ రెండు ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆర్థికవేత్త రాజ్‌కృష్ణ మందకొడి వృద్ధిరేటుని అధిగమించి ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ నుండి మూడవఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారవచ్చునని, గతిశక్తి ప్రణాళికతో బలమైన మౌలికవసతుల కల్పన జరగవచ్చునని, ఆరోగ్యమైత్రితో విశ్వగురుస్థాయికి భారతదేశం ఎదగవచ్చునని, కానీ మానవ వనరుల నాణ్యత, నైపుణ్యం పెరగకపోతే సాధించిన అభివృద్ధి అసంపూర్ణంగానే మిగిలిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికీ భారతదేశం మానవ అభివృద్ధి సూచికలో 132వస్థానంలోనే ఉన్నది అనేవిషయాన్ని గమనించాలి. కాబట్టి దేశంసుస్థిరాభివృద్ధి లక్ష్యంతో సమ్మిళిత వృద్ధివైపు పయనించాలంటే మానవ వనరులనాణ్యత, నైపుణ్యాలను పెంచే విద్యపైన ప్రభుత్వాలు తమఆదాయంలో 10శాతం నిధులను ఖర్చుచేయాలి. దేశంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నిలబెట్టడానికి పిఎంశ్రీ లాంటి పథకాలను 14,500 పాఠశాలలకే పరిమితం చేయకుండా దేశంలోని 15లక్షల ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించి దేశంలోని విద్యావ్యవస్థలో గుణాత్మకమైన మార్పులు సాధించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలి. ●

# ప్రజాభ్యున్నతిని మరచిపోతున్న పార్టీలు!

దండంరాజు రాంచందర్‌రాజు

నేడు మనదేశంలో రాజకీయాలు ఒక భ్రష్టుపట్టిన విధంగా వ్యవస్థను అసహ్యించుకునే విధంగా ఉన్నాయి. ఇటువంటి రాజకీయ నాయకులు మన పాలకులా అని విస్మయం కలుగుతున్నది. ప్రతి రాజకీయ నాయకుడు తనకు తానే అపర మేధావినని తనకు మించిన వ్యక్తి ప్రపంచంలో లేనే లేదని భ్రమిస్తూ ఊహాలోకంలో తెలియాడుతూ ఉంటున్నారు. ప్రజలు నవ్వుతున్నారన్న ఇంగితజ్ఞానం కూడా ఈ నాయకులలో కనపడడం లేదు. ముఖ్యంగా కొందరు నాయకులు అయితే తమకు తామే దైవాంశ సంభూతులుగా ప్రపంచంలో ఎప్పుడో కనిపెట్టిన వస్తువులను కూడా తాము చెప్పేనే కనిపెట్టినట్టు ప్రజలను మభ్యపెడుతున్నారు. ఇంతేకాక సాఫ్ట్‌వేర్, సెల్‌ఫోన్స్ ఒక్క మాటలో చెప్పాలంటే ఆధునిక సాంకేతిక, ఔషధాలు కూడా సృష్టించింది తామే అని, ఆ సంస్థల అధిపతులను తామే సృష్టించామని ప్రజలకు సందేశం ఇస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ సృష్టికే సృష్టికర్తగా భావిస్తున్నారు. రాజకీయాలకు అర్థాలు, పరమార్థాలు, నియమాలు, విలువలు నిబంధనలు ఎప్పుడో మటుమాయమైపోతున్నాయి. రాజకీయ వ్యవస్థ ప్రతిపక్షాలను ఎదగకుండా తామే దైవాంశ సంభూతులుగా రాజకీయం చేయడం ప్రధాన వైఖరిగా మారుతున్నది. అధికారంలో ఉన్నవారు, విపక్షం, స్వపక్షం వారూ వీరు అనే తేడా చూడడం లేదు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధిక ధన సంపాదన కోసం, ప్రజల్లో పార్టీలు పలుకుబడి పెంచుకునేందుకు రాజకీయాలను రాజకీయం చేసే పనిలోనే నాయకులు వ్యూహ, ప్రతివ్యూహాలు చేస్తూనే ఉన్నారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడం అధికార పార్టీ బాధ్యత. అధికార పార్టీ ఎప్పటికప్పుడు అప్రమత్తతో పనిచేస్తుందా! ప్రజలకు మేలు చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందా! చూసుకుంటూ, సమర్థవంతంగా అప్రమత్తతో వ్యవహరిస్తూ ప్రభుత్వంలోని లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపిస్తూ, ప్రజలకు మేలు జరిగే విధంగా చేయాలి. కానీ ఇప్పుడున్న రాజకీయపార్టీలు వ్యవహరిస్తున్న తీరు అనేక విమర్శలకు తావిస్తోంది. కేవలం అధికార పార్టీకి గొప్పతనం దక్కకుండా చేసేందుకు, విపక్షాలు ప్రయత్నం



చేస్తున్నాయి. ప్రతిపక్షానికి ప్రజల్లో బలం పెంచుకోకుండా అష్టదిగ్బంధనం చేస్తూ బలహీనం గావిస్తూ అసలు నామరూపాలు లేకుండానే అణగదొక్కేందుకు అధికార పార్టీ ప్రయత్నించడం నేడు మనదేశంలో జరుగుతున్న తంతు. ఈ విషయంలో ఒకరిది తప్పు, మరొకరిది ఒప్పు అని చెప్పేందుకు అవకాశం లేకుండా ప్రస్తుత రాజకీయ పార్టీల నాయకులు వ్యవహరిస్తున్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధర్నాలు, రాస్తారోకోలు మొదలగు చర్యలకు పూనుకుంటారు. ఇది ప్రజల కోసమని, ప్రతిపక్షాల గొంతు నొక్కవద్దని ఘంటాపదంగా నొక్కి వక్కాణిస్తారు. అదే తాము అధికారంలోకి రాగానే ధర్నాలు చేయనివ్వరు రాస్తారోకోలు చేసేవారిని ఎక్కడికక్కడ పోలీసులతో అణచివేస్తున్నారు. ధర్నా చౌక్ లే లేకుండా చేస్తున్నారు. ప్రతిపక్షాల సభలకు అనుమతి కూడా ఇవ్వడం లేదు. ప్రతిసారి హైకోర్టు ద్వారా మాత్రమే ప్రతిపక్షాలు సభ నిర్వహణ కోసం అనుమతి తెచ్చుకొని నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న పార్టీ గతంలో అధికారంలో ఉండగా చేసిన తప్పులను ఎత్తిచూపుతూ, వాటిపై విచారణ చేస్తూ, ఆ పార్టీలోని కీలక నాయకులను అరెస్టు చేయిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తూ ఆ పార్టీలో ఉన్నవారు, తమ పార్టీలో చేరే విధంగా చేస్తూ అధికార పార్టీ తమ ప్రతాపం చూపిస్తుంటే అధికార పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ, ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేస్తున్నా, చిన్న లోపాలను సైతం ఎత్తిచూపుతూ, అవినీతి ఆరోపణలు చేస్తూ, అభివృద్ధిని అడ్డుకుంటూ, కోర్టుల్లో కేసులువేస్తూ, ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునేందుకే సమయం కేటాయిస్తున్నారు తప్ప అసలు తాము రాజకీయాల్లోకి ఎందుకు వచ్చాం, ప్రజాభ్యున్నతికి ఏమైనా మంచి పనులు చేస్తున్నామా అనే విషయాలను ఏ రాజకీయ పార్టీ పట్టించుకోవడం లేదు. రాజకీయాలంటే డబ్బు సంపాదించుకోవడం కోసం, పలుకుబడి పెంచుకోవడం కోసం అన్నట్టుగా నాయకుల వ్యవహారశైలి తయారైనది. ఇది దేశవ్యాప్తంగా విషపు కోరలుగా విస్తరించి ఉన్నది. అన్ని పార్టీల వ్యవహారశైలి ఇదేరకంగా ఉంటున్నది. పైకి మాత్రం తాము ప్రజల కోసమే కష్టపడిపోతున్నాం అన్నట్టుగా నాయకులు వ్యవహరిస్తున్నారు. కేవలం కొద్దిమంది మాత్రమే చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్టుగా కనిపిస్తున్నారు తప్ప మెజారిటీ నాయకుల వ్యవహారశైలి మాత్రం విమర్శల పాలయ్యే విధంగానే ఉంటూ వస్తున్నాయి. ప్రస్తుత రాజకీయాల్లో మార్పు వస్తుందని ఆశించడం ఎండమావిగా, కలగానే మిగిలిపోతున్నది. ●

# గవర్నర్ వ్యవస్థ అవసరమా?

జె.జె.సి.సి. బాబూరావు

స్వాతంత్ర్య భారతదేశంలో నాటి నుండి నేటి దాకా కొన్ని రాష్ట్రాల్లోని గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించకుండా తమ ఇష్టారాజ్యంగా, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనాలు సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఒక రకంగా సమాంతర ప్రభుత్వాలని నడిపిస్తున్నారు. ఆ విధంగా వ్యవహరించే వారి ఆధిపత్య ధోరణులు ఏమాత్రం సహేతుకం కావు. ఇలాంటి సంకుచిత పరిస్థితుల్లో గవర్నర్ల విధి విధానాలపై అడపాదడపా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల తమిళనాడు అసెంబ్లీ నుండి ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి సభ నుండి అర్థాంతరంగా నిష్క్రమించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడమే కాకుండా ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చగా మిగిలింది. ముఖ్యంగా గత కొంతకాలంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్, గవర్నర్ రవికి మధ్య గత కొంతకాలం నుండి పొసగడం లేదు. ప్రభుత్వం పంపిన దాదాపు 20 బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టారని ప్రచారంలో ఉంది. ఈ క్రమంలోనే తమిళనాడులో గవర్నర్, ప్రభుత్వాల మధ్యఘర్షణలు మరింతగా చోటు చేసుకుంటూనే ఉన్నాయి. కొత్త సంవత్సరంలో జరిగే తమిళనాడు శాసన సభ తొలి సమావేశాలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడం ఆనవాయితీగా జరుగుతుంది. శాసనసభా సమావేశాల తొలిరోజు జనవరి 9 నాడు గవర్నర్ రవి ప్రవర్తించిన తీరు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. అసెంబ్లీలో 48 పేజీల ఆంగ్ల ప్రసంగాన్ని చదివిన గవర్నర్ 'తమిళనాడు' 'ద్రావిడ' అనే పదాలకు ప్రత్యామ్నాయ పదాలను వాడారు. ప్రభుత్వ ప్రసంగ పాఠంలోనూ, 33 చోట్ల తమిళనాడు ప్రభుత్వం అని ఉంటే ఆ పదాన్ని దాటవేసి 'ఈ ప్రభుత్వం' అంటూ ఆయన ఉచ్చరించారు. పెరియార్, అంబేద్కర్, అన్నాదురై, కామరాజ్, కరుణానిధి మొదలైన వారి పేర్లు ఉన్న వాక్యాలను ఆయన ఉద్దేశ్యపూర్వకంగా పూర్తిగా వదిలివేశారు. అలాగే ముఖ్యంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నాయి అని, విదేశీ పెట్టుబడులు ఆకర్షిస్తూ అన్ని రంగాల్లో ముందు ఉంటుంది అని, అలాగే ఎన్ని కష్టాలు ఎదురైనా తమిళభాషని కాపాడుకుందాం అని, మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి ఆశయాలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం నడుచుకుంటుంది అని ఉన్న వాక్యాలను కూడా ఆయన వదిలివేశారు. అంతేకాకుండా తమిళనాడుకు బదులు తమిళగలం అనే పేరుగా సవరించాలని ప్రకటించడం పట్ల డి.ఎం.కె. అన్నాడిఎంకె సహారాష్ట్రంలోని అన్నిపార్టీలు గవర్నర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రసంగ పాఠాన్ని గవర్నర్ అసెంబ్లీలో చదవడం సంప్రదాయం.



ముఖ్యంగా గవర్నర్ ఆమోదంతోనే ప్రసంగ పాఠాన్ని ముద్రించినా ఆయన రాజ్యాంగ నియమాలకు తిలోదకాలిస్తూ ఆ పాఠాన్ని సరిగ్గా చదవకుండా తాను నిర్దేశించుకున్న రీతిలో చదవడం అనే చర్యలు రాష్ట్ర శాసనసభా సంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్నాయి. అంతిమంగా ఆయన ఈ విధంగా వ్యవహరించడం ఏమాత్రం సహేతుకంకాదు. ఆయన ఒక రకంగా గవర్నర్‌గా కాకుండా కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరించి రాజ్యాంగ విలువలను నిసిగ్గుగా మంటగలిపి గవర్నర్ పదవికి మాయని మచ్చ మిగిల్చారు అని పేర్కొనవచ్చు. గవర్నర్ రవి తీరును ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్రంగా నిరసించారు. గవర్నర్ ఆమోదంతో సభ్యులు అందరికి పంపిణీ చేసిన ఆంగ్ల ప్రసంగాన్ని యధాతథంగా సభ రికార్డులో పొందుపరచాలని ముఖ్యమంత్రి స్టాలిన్ స్పీకర్‌ని కోరారు. అంతేకాకుండా ఆ ప్రసంగ పాఠంలో లేకుండా గవర్నర్ చదివిన వాక్యాలను రికార్డులో పొందుపరచరాదని ఆయన పేర్కొన్న దరిమిలా యధావిధిగా అసెంబ్లీ తీర్మానాన్ని సభ ఆమోదించింది. స్టాలిన్ ప్రసంగిస్తుండగానే గవర్నర్ కనీసం రాజ్యాంగ బాధ్యతలు కూడా విస్మరించి అసెంబ్లీ నుండి వెళ్లిపోయారు. సహజంగా ప్రతిపక్షాలు వాకౌట్ చేస్తాయి. కాని గవర్నర్ అసెంబ్లీ నుండి వాకౌట్ చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచే సంచలన వార్తగా నిలిచారు. ఈ విధంగా ఒక రాష్ట్ర గవర్నర్ సభ నుండి వాకౌట్ చేయడం దేశ చరిత్రలో ఇదే ప్రథమం కావడం గమనార్హం. ఏదిఏమైనా సభ నడుస్తున్న సమయంలోనే జాతీయ గీతాలాపన కూడా జరగక ముందే గవర్నర్ రవి సభ నుండి కావాలని నిష్క్రమించడం ఏమాత్రం సహేతుకం కాదు. నిజానికి గవర్నర్ రాష్ట్ర శాసనసభ సమావేశాలను ప్రారంభిస్తూ ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని చదవాల్సి ఉన్ననూ ఆయన ఆవిధంగా చదవకపోవడం, తమిళ సంస్కృతిని అగౌరవపరచడమే అని డి.ఎం.కె సభ్యులు, విపక్షాలు పేర్కొనడం గమనార్హం. తమిళనాడు డి.ఎం.కె సర్కారుకు, రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవికి మధ్య సభలో చోటు చేసుకున్న పరిణామాలు చిలికిచిలికి గాలివానగా మారి తమిళనాట గోడలపైకి ఎక్కాయి. రాష్ట్రం నుండి వెళ్లిపోండి అంటూ మరుసటి రోజు చెన్నై పలు ప్రాంతాలలో పోస్టర్లు వెలిశాయి. నేడు కొన్ని రాష్ట్రాలలో కొందరు గవర్నర్లు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ గవర్నర్ పదవికి తీవ్ర కళంకం తీసుకువస్తున్నారు. ఇటీవలి కాలంలో కేరళ, తెలంగాణ గవర్నర్లు ప్రభుత్వాలతో వైరాలు కొనితెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ తమిళిసై అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలని నిరసిస్తూ ఇటీవల భారత కమ్యూనిస్ట్ పార్టీ చలో రాజభవన్‌కి పిలుపు ఇచ్చి గవర్నర్ వ్యవస్థని రద్దు చేయాలి అని నినదించడం విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఏదిఏమైనను 'రబ్బర్ స్టాంప్ వంటి, ఎలాంటి ఉపయోగం లేని గవర్నర్ వ్యవస్థని రద్దు చేయడం సముచితం' అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ●

విజయవాడ వార్త

# నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం

: మంత్రి ఆదిమూలపు సురేష్

**విజయవాడ కార్పొరేషన్, జనవరి 18, ప్రభాతవార్త**

విజయవాడ తూర్పు నియోజక వర్గంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నామని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పాలన చేస్తున్న ఘనత సిఎం జగన్‌దేనన్నారు. బుధవారం తూర్పు నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు ఆయన తన చేతుల మీదుగా శంకుస్థాపన,ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. తూర్పు నియోజక



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను తన చేతుల మీదుగా ప్రారంభం చేయడం ఆనందంగా ఉందన్నారు. విజయవాడ నగరం నడిబొడ్డున అంబేద్కర్ స్మృతి వనాన్ని 300 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. జగన్ తనకు ఓటు వేసిన వేయకపోయినా సంక్షేమ పథకాలను కులమతాలకతీతంగా అందిరికి అందిస్తున్నారన్నారు. రోడ్లు,డ్రైన్లు,మంచినీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. చెత్తను తడి,పొడి చెత్తగా వేరు చేసి ఇంటి వద్ద నుండే తరలిస్తున్నారన్నారు. కొండ ప్రాంత వాసుల సమస్యలు అన్నింటిపై దృష్టి పెట్టి వారికి అండగా నిలుస్తున్నామన్నారు. భూ హక్కు,భూ రక్ష పథకం తీసుకొచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో ఉన్న బిల్స్ వెంటనే పాస్ చేసే విధంగా కృషి చేస్తామన్నారు. దేవినేని అవినాష్ భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత నియోజక వర్గ ప్రజలపై ఉందన్నారు. అవినాష్ లాంటి నాయకుడు నియోజక వర్గానికి అవసరమని,ఆయన వెనుక సిఎం జగన్,మేము ఉన్నామన్నారు.ఆయనను గెలిపించి జగన్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు.తూర్పు నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ మాట్లాడుతూ తూర్పు నియోజక వర్గంలో అనేక అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ ఈ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్‌కు ఆదేశాలివ్వడం సంతోషకరమని పేర్కొన్నారు.తూర్పు నియోజక వర్గంలో పెండింగ్ పనులన్నీ త్వరలో పూర్తి చేస్తామని హామీనిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మరో ముప్పై సంవత్సరాలు జగన్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వెంకట సత్యన్నారాయణ,డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ,అవుతు శ్రీ శైలజారెడ్డి,కార్పొరేటర్లు,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మైలవరపు విజయ్‌కుమార్ నగర బహిష్కరణ మరో 6 నెలల పొడిగింపు

**విజయవాడ క్రైం, జనవరి 18, ప్రభాతవార్త**



శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్నన మల్లవరపు విజయ్‌కుమార్ అలియాస్ జెమిని అలియాస్ మస్తాం నగర బహిష్కరణను మరో ఆరు నెలలు పొడిగించినట్లు నగర పోలీస్‌కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. అజిత్‌సింగ్‌నగర్,ఎక్సెల్ ప్లాంట్ ప్రాంతానికి చెందిన మల్లవరపు విజయ్‌కుమార్‌కు గతంలోనే నగర బహిష్కరణను విధించామని, బహిష్కరణ తర్వాత కూడ అతను నగరంలో శాంతి భద్రలకు విఘాతం కల్గిస్తాడని నిఘా వర్గాలు అందించిన సమాచారం మేరకు నగర బహిష్కరణను మరో 6 నెలల పాటు పొడిగించామని ఆయన పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో తెదేపా ప్రజా పోరాటం చేస్తుంది


**ఎ కొండూరు, జనవరి 18, ప్రభాతవార్త :**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు వర్ధంతిని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. చీమలపాడు గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు బెజవాడ



శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శంకర్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్‌టి రామారావు 1982లో పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన యుగపురుషుడు అని శంకర్ అన్నారు. అలాగే యువతకు ఎక్కువ పార్టీ సీట్లు ఇచ్చి యువతకు రాజకీయంగా బిక్షపెట్టి వారికి ఉన్నత పదవులు కట్టబెట్టిన రాజకీయ చతురుడని తెలిపారు. కొత్తూరు సెంటర్‌లో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి శంకర్, మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, మాజీ గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు అన్నె వెంకట రవి కుమార్, పంబా గిరిబాబు, మేకల రామారావు (జాన్) మరీదు వెంకటరావు తదితరులు పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

# మంత్రి 'అంబటి'పై సత్తెనపల్లి పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు

**గుంటూరు, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా సత్తెనపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబుపై బుధవారం సత్తెనపల్లిపట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయినట్టు పోలీసులు తెలిపారు.. పోలీసుల కథనం ప్రకారం సంక్రాంతి పండుగ సందర్భంగా మంత్రి అంబటి ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో ముగ్గురు పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా పలు ఆకర్షణీయమైన బహుమతులుప్రకటిస్తూ, వైకాపా నాయకులు, కార్యకర్తలు లాటరీ నిర్వహించారు.. ఒక్కో టిక్కెట్ రూ.100 చొప్పున ప్రజలకు విక్రయించారు. లాటరీలో గెలుపొందినవారికి సుమారు రూ.15లక్షలు విలువైన వజ్రాల హారం, కార్లు, ట్రాక్టర్లు, బుల్లెట్ మెటారు సైకిళ్లను బహుమతులుగా ప్రకటించారు. చట్టపరంగా లాటరీ నిర్వహించటం చట్టవ్యతిరేక చర్యగా భావిస్తూ, మంత్రి 'అంబటి', మరికొందరిపై జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు సంక్రాంతి పండుగకు ముందు పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు.. పోలీసులు ఏవిధమైన చర్యలు తీసుకోకపోవటంతో, జనసేననేతలు జిల్లా కోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశారు.. పిటిషన్లను విచారించిన కోర్టు లాటరీ నిర్వహించవద్దని చెప్పినప్పటికీ, సంక్రాంతి పండుగ రోజున లాటరీ నిర్వహించటం జరిగింది.. ఈ మేరకు జనసేన నాయకులు లాటరీ విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లగా, కోర్టు ఆదేశాలమేరకు పట్టణ పోలీసు స్టేషన్‌లో మంత్రి 'అంబటి'పై కేసు నమోదుచేసినట్టు పోలీసులు తెలిపారు.



ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకుని బుధవారం గుంటూరు తూర్పు తెదేపా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించిన చిత్రం.. కార్యక్రమంలో గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారయత్నం

**రాజుపాలెం, జనవరి 18, ప్రభాతవార్త:**

మైనర్ బాలికపై అత్యాచారయత్నంకు పాల్పడిన సంఘటన మండలంలోని కొండమోడు గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.. పోలీసువివరాల ప్రకారం.. కొండమోడు గ్రామానికి చెందిన సుమారు14 ఏళ్ల బాలిక తన మేనమామ ఇంటికి వెళ్లి వస్తున్న సమయంలో అక్కడే నివాసం ఉంటున్న సుమారు 20ఏళ్ల కిరణ్ అనే యువకుడు ."నువ్వంటే నాకిష్టం.. నీవు ఇష్టపడితే నిన్ను పెళ్లిచేసుకుంటా..అంటూ చేయిపట్టుకుని పక్కకు తీసుకెళ్లాడు.. దీంతో బాలిక కేకలు వేయటంతో కిరణ్ అక్కడి నుంచి పారిపోయాడు. బాలిక ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ మహమ్మద్‌షఫీ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గణతంత్ర వేడుకలకు పక్కా ఏర్పాట్లు

**25 జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**

**-సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

**గుంటూరు, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** పునర్విభజన తర్వాత ఏర్పడిన గుంటూరు జిల్లాలో తొలిసారిగా జరుగుతున్న గణతంత్ర దినోత్సవ వేడుకలును ఘనంగా నిర్వహించాలని ఈమేరకు అన్నిశాఖలు సమన్వయంతో పటిష్ట ప్రణాళికతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు, అతిథులు, ఆహ్వానితులకు, విద్యార్థులకు, ప్రజలకు వేర్వేరుగాసీటింగ్ ఎరేంజ్‌మెంట్, శకటాల రపదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ప్రశంసాపత్రాలు అందించటం, ప్రభుత్వ శాఖల స్టాల్స్ ఏర్పాటు సంబంధిత అంశాలకు సంబంధించిన ఏర్పాట్లును బాధ్యతలు అప్పగించిన అధికారులు పకడ్బందీగా చేపట్టాలన్నారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు, పోలీసు కవాతుకు జిల్లా అధికారుల సహకారంతో పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అమలు జరుగుతున్న పథకాలను ప్రతిబింభించేలా మంచి కాన్సెప్ట్‌తో శకటాలను రూపొందించాలని, పేరెడ్ గ్రౌండ్స్‌లో శకటాల ప్రదర్శన తర్వాత ప్రజల సందర్శనార్థం నగరంలోని ప్రధాన రహదారుల్లో శకటాల ర్యాలీ నిర్వహించేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, శాఖలకు స్టాల్స్ కేటాయింపు డ్వామా పీడీ పర్యవేక్షించాలన్నారు. విధుల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తున్న ఉద్యోగులను ప్రశంసా పత్రాలకు సిఫార్సుకు జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. ప్రశంసా పత్రాలకు సిఫార్లు చేస్తున్న వారి పేర్లు అన్నిశాఖలు జనవరి 22 నాటికి కలెక్టరేట్‌కు అందించాలన్నారు.. గణతంత్ర దినోత్సవ సందేశానికి సంబంధించి శాఖల వారీగా క్లుప్తంగావివరాలను జనవరి 22 నాటికి సిపిఓకు అందించాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సజావుగా కొనసాగేలా అధికారులు ముందస్తుగానే సమన్వయంతో అన్ని ఏర్పాటు పకడ్బందీగా చేపట్టాలన్నారు. జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రాల్లో , మండల కేంద్రాలు, పోలింగ్ బూత్‌స్థాయిలోనూ ఓటర్లతో ప్రత్యేక కార్యక్రమాలను ఈఆర్వోలు, ఏఈఆర్వోలు నిర్వహించాలన్నారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యాసంస్థల్లోవివిధ పోటీలు నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయిలో గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు నియోజకవర్గాలు కలిపి ర్యాలీ,




బుధవారం గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంపై అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

సమావేశంనిర్వహించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డిఆర్వో కె.చంద్రశేఖరరావు, జిల్లా పరిషత్ సిఇఒ కె.శ్రీనివాసరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కరనాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి శైలజ, డిపిఒ కేశవరెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ నిర్మల, డిహెంహెచ్ఒ డాక్టర్ హనుమంతరావు, డిటిసి ఎస్‌కే కరీం, జిల్లా వ్యవసాయ శాఖఅధికారి ఎన్.వెంకటేశ్వర్లు, డిఎస్ఒ పద్మశ్రీ, డ్వామా పీడీ యుగంధర్‌కుమార్, మెప్మా పీడీ వెంకట నారాయణ, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ పెద్ది రోజా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యావిధానంలో నూతన మార్పులను అనుసరించాలి

-సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

**గుంటూరు, జనవరి 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతంవిద్యావిధానంలో చాలా మార్పులు వస్తున్నాయని వాటిని ఆకళింపు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సూచించారు.. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోనిడిఆర్‌సి మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, అసిస్టెంట్‌కలెక్టర్ శివనారయణ శర్మతో కలిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంపిఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.. మండల



విద్యాశాఖాధికారులకు మనబడి , నాడు-నేడు ఒక్కటి మాత్రమే సబ్జెక్టు కాదని, అన్ని అంశాలను మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులందరూ తప్పకుండా యూనిఫామ్ ధరించేలా చూడాలని అన్నారు. ప్రతి మండల విద్యాశాఖాధికారి వారంలోకనీసం 5 రోజులు పాఠశాలలను విజిట్ చేయాలని ఆదేశించారు.. ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం ప్రతిపాఠశాలలో 85శాతం కంటే ఎక్కువ విద్యార్థులు భోజనంచేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. విజిట్‌కు వెళ్లిన పాఠశాలలో తరగతి గదిలో జరగుతున్న పాఠ్యాంశ బోధనను పరిశీలించాలని ఆదేశించారు. గుంటూరు జిల్లాలో బడి బయట పిల్లలను పాఠశాలలలో చేర్పించాలని ఆదేశించారు. ఎస్ఎ 1 పరీక్షా ఫలితాలను 20వ తేదీ నాటికి అన్‌లైన్‌లోపొందుపరచాలని అన్నారు.. 20 తేదీన మండల స్పెషల్‌ఆఫీసర్లు పాఠశాలలను విజిట్ చేసి ఎస్ఏ1 పరీక్షా ఫలితాలు సిద్ధమయ్యాయో లేదోపరిశీలించాలని ఆదేశించారు. మనబడి,నాడు-నేడు లో భాగంగా ఆర్వో ప్లాంట్స్ జనవరి చివరికి అన్నిసక్రమంగా పనిచేసేలాచర్యలు తీసుకోవాలన్నారు.. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఎంఇఓలు ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఇచ్చినగొప్ప ఆస్తి తెదేపా

ధూళిపాళ్ల నరేంద్ర

**పెదకాకాని,జనవరి.18,ప్రభాతవార్త:**తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ ఇచ్చిన గొప్ప ఆస్తిఅని కేవలం పార్టీ మాత్రమేకాదని ఒకవ్యవస్థని మాజీఎమెల్యేనరేంద్రకుమార్ అన్నారు.పెదకాకాని సెంటర్లో బుదవారం




ఎన్టీఆర్27వ,వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ తెలుగుజాతి ఆణిముత్యం, తెలుగుకళామతల్లి ముద్దుబిడ్డని కొనియాడారు,తెలుగుసినీ పరిశ్రమకు ఒక బలమైనపునాదిగా,చరిత్రలో ఒక మరుపురాని జ్ఞాపకంగా,తెలుగువాడి సత్తదశదిశలా వ్యాపింపజేసిన నవరసల నటసార్వభౌమిడిగా ప్రతితెలుగుప్రేక్షకుని హృదమాలలో ఎప్పటికి ఒకస్థాయిగా నిలిచిపోయే మరణంలేనికారణ జన్ముడన్నారు.అనంతరం అన్నదానం కార్యక్రమంని ప్రారంభిం చారు,ఈకార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా.నియోజకవర్గం, మండల ,గ్రామంపార్టీనాయకులు,ప్రజాప్రతి నిధులు,అనుబంధకమిటీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'నూటా' ఎన్నికలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి18, ప్రభాతవార్త:** నాగార్జున యూనివర్సిటీ టీచర్స్(రెగ్యులర్ అధ్యాపకులు) అసోసియేషన్ (నూటా)2003-24 నూతన కార్యవర్గంకు ఎన్నికలు నేడు జరుగనున్నాయని ఎన్నికల అధికారి ఆచార్య ఎస్.మురళీమోహన్ చెప్పారు. ఎన్నికలకు సంబందించిన ఏర్పాట్లను పూర్తిచేసినట్లు వెల్లడించారు. వర్సిటీలోని ఫ్యాకల్టీ క్లబ్‌లో ఈ ఎన్నికలు ఉదయం 10గం. నుంచి 1గం. వరకు జరుగనున్నాయి. అలాగే ఒంగోలు పీజీ క్యాంపస్‌లో కూడా ఇదే సమయంలో ఓటింగ్ జరుగుతుంది. 2గం. నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆయన వివరించారు. మొత్తం 72మంది అధ్యాపకులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నూటా కార్యవర్గంకు రెండు ప్యానల్స్ పోటీలో నిలిచాయి. ఈ రెండు ప్యానల్స్ కూడా చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇప్పటికే రెండు ప్యానల్ అభ్యర్థులు తమకు మద్దతుగా ఉన్న వారిని కలుపుకుని అన్ని విభాగాలను తిరిగి ఓట్లను అడుగుతున్నారు. తమకు పూర్తిమద్దతు తెలపాలని కోరుతున్నారు. నామినేషన్లు పూర్తయ్యాక సంక్రాంతి సెలవులు రావడంతో పోటీలో ఉన్న అధ్యాపకులు విజయవాడ, గుంటూరు, ఒంగోలు (పీజి క్యాంపస్) లకు వెళ్ళి అధ్యాపకులను మద్దతు కోరుతున్నారు. రెండు ప్యానల్స్ కూడా దాదాపు ఒకే అజెండాను అమలుచేస్తామని ప్రకటించడం గమనార్హం. అధ్యక్ష పదవికి బరిలో డా॥బట్టు నాగరాజు, డా॥పి.బ్రహ్మాజీరావు, ఉపాధ్యక్ష హోదాకి డా॥జి.అనిత, ఆచార్య వి.రవికుమార్, కార్యదర్శికి ఆచార్య బి.హరిబాబు, ఆచార్య ఎం.త్రిమూర్తిరావు, సంయుక్త కార్యదర్శి ఆచార్య పూర్ణచంద్రరావు, ఆచార్య ఎం.సుబ్బారావు, సైన్స్ ప్రతినిధులుగా డా॥కె.వి.శాంతిశ్రీ, ఆచార్య సంధ్యాకోలే, ఆచార్య డి.రామచంద్రన్, ఆర్ట్స్ ప్రతినిధులుగా డా॥ఇ.వి.పద్మజ, ఆచార్య జి.రాజమోహన్ (ఒంగోలు), ఆచార్య వై.అశోక్‌కుమార్, కోశాధికారిగా ఆచార్య బి. సత్యన్నారాయణ, ఆచార్య సి.హెచ్.లింగరాజులు పోటీ పడుతున్నారు. కాగా గతంలో పనిచేసిన ప్యానల్ అభ్యర్థులు తాము చేసిన అభివృద్ధిని కొనసాగించాలని కోరుతుండగా, నూతనంగా పోటీలో ఉన్న ప్యానల్ అభ్యర్థులు మార్పుకు అవకాశం ఇవ్వాలని, కలిసి నడుద్దాం కలిసి పనిచేద్దాం, కలిసి అభివృద్ధి చెందుదాం అంటూ ప్రచారాలు చేస్తుండటం గమనార్హం.

# రహదారి భద్రతపై అవగాహన పెంపొందించాలి

**గుంటూరు, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఎస్ఆర్ శంకరన్ హాలు వద్ద జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ప్రారంభించారు. వాహనదారులకు




రహదారి భద్రత నిబంధనలపై అవగాహన కోసం రూపొందించిన ఫ్లెక్సీలు, ప్రచారపోస్టర్లు,కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రచార రథంను జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.. జనవరి 18 నుంచి 24 వరకు జరుగుతున్న వారోత్సవాల్లో రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల్లో రహదారి భద్రత నిబంధనలపై అవగాహన సదస్సులు , ప్రభుత్వ, ప్రైవేటు వాహనాల డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు ర్యాలీలునిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, ప్రధాన మండల కేంద్రాలు, ముఖ్యకూడళ్ల వద్ద ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లు ప్రదర్శన, ప్రచార రథాలు, కరపత్రాల పంపిణీ ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి కె.చంద్రశేఖరరావు, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా ఉప రవాణా కమిషనరు ఎస్ కే కరీం, ఆర్‌అండ్‌బి ఎస్ఇ లలితా, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర్‌రెడ్డి, ఎంఇఓలు, ఏఎంవీలైలు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో స్వచ్ఛతా పక్షోత్సవం-2023 ర్యాలీ

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛతా పక్షోత్సవం-2023 కార్యక్రమలో భాగంగా బుధవారం బ్యాంకు ఆఫ్ బరోడా విజయవాడ రీజనల్ కార్యాలయంలో ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. మహానాడు రోడ్డు నుంచి మొదలైన ర్యాలీ ఆయుష్ హాస్పిటల్ జంక్షన్ వరకు



సాగింది.. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఆఫ్ బరోడా విజయవాడ రీజనల్‌మేనేజర్ ఎస్‌విఎస్ఎన్ మూర్తి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎవి భాస్కర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు, ఇతర రీజనల్ కార్యాలయ సిబ్బంది, విజయవాడ సిటీ బ్రాంచి సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈసందర్భంగా విజయవాడ రీజనల్ మేనేజర్ మూర్తి మాట్లాడుతూ, భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఈనెల 16వ తేదీ నుంచి 31 వరకు స్వచ్ఛతా పక్షోత్సవం-2023 నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. బ్యాంకు ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలుచేపట్టినట్టు తెలిపారు. పాల్గొన్న ఉద్యోగులు, సిబ్బందికి, సహకరించిన పోలీసుశాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్

గుంటూరు అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త : తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు అని మాజీమంత్రి ఆలపాటి రాజా పేర్కొన్నారు.తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 27వ వర్థంతి కార్యక్రమం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎంపి గల్లా జయదేవ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా నేతలు మాట్లాడుతూ తెలుగుజాతీ ఆత్మగౌరవం పెంపొందేలా ఎన్టీఆర్ కృషి చేశారన్నారు. పార్టీ నేతలు తెనాలి శ్రావణ్‌కుమార్,మహ్మద్ నసీర్ అహ్మద్,కొవెలమూడి రవీంద్ర,డేగల ప్రభాకర్ ,రాష్ట్ర టిడిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఆటో నడుపుతూ డ్రైవర్ మృతి

**కొల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త:** ఆటో నడుపుతూ గుండెపోటుకు గురై డ్రైవర్ మృతిచెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షల కథనం ప్రకారం గాజుల్లంక నుంచి కొల్లూరు వైపుకు ఆటో నడుపుకుంటూ వస్తున్న క్రాప గ్రామానికి చెందిన మునిపల్లి ప్రభాకరరావు(52) ఆవులవారిపాలెం సమీపంలోకిరాగానే గుండెపోటుతో నడుపుతున్న ఆటోలోనే పడిపోయాడు. ఇది గమనించిన స్థానికులు ఆటో దగ్గరకు వెళ్ళి చూడగా అప్పటికే ప్రాణం పోయిందన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు తెలియజేసి మృతుని సంఘటనా స్థలం నుంచి తీసుకుని వెళ్ళిపోయారు. మృతుని ప్రభాకరరావుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుడు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటాడు.

## పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలించిన ఎన్టీఆర్

**కొల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పాలన చేశారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



అన్నారు. బుధవారం స్వర్గీయ ఎన్టిఆర్ 27వ వర్ధంతి సందర్భంగా కొల్లూరు బస్టాండ్ సెంటర్లో ఆయన పార్టీ జెండాను ఎగురవేసి లాకు సెంటర్లో , పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న ఎన్టిఆర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, యలవర్తి కోటేశ్వరరావు, సుంకర రాంబాబు, వెనిగళ్ళ బసవయ్య, శిగిలిశెట్టి రాఘవరావు, మున్నంగి హనుమంతరావు, సనకా పాపారావు, యడ్ల శ్రీనివాసరావు, మున్నంగి విజయ్, బుర్రి జగన్, తదితరులు పాల్గొన్నారు.

**ముసలిపాడులో ఘనంగా స్వర్గీయ ఎన్టిఆర్ వర్ధంతి . . .**

మండలంలోని ముసలిపాడులో స్వర్గీయ ఎన్టిఆర్ 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్టిఆర్ విగ్రహానికి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగళ్ళ కృష్ణ, ఒట్టికూటి సాయికిరణ్, వట్టికూటి సాయికుమార్, ఉప్పాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

**అమృతలూరులో....**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు నేటికి ప్రజల హృదయాల్లో నిలిచి ఉన్నారని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. బుధవరాం మండల కేంద్రమైన అమృతలూరులో స్వర్గీయ ఎన్టిఆర్ 27వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ



నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టిఆర్ సేవా సమితి తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహకార్యదర్శి గొట్టిపాటి భానుగంగాధర్, కైతేపల్లి రాంబాబు, చిలువోల్లంక రామచంద్రరావు, మాజీ సర్పంచ్ కూచిపూడి సతీష్‌కుమార్, గుత్తికొండ శాంతకుమారి, వీరగంథం శ్రీనివాసరావు, గ్రంథి సురేష్, ఆరుమళ్ళ రత్నశేఖర్, షేక్ కరీముల్లా, దొడ్డపనేని సుధీర్, షేక్ సుబానీ, ఇంటూరి విజయభాస్కర్, క్రొత్తపల్లి శ్రీధర్, రాపర్ల వెంకయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖిద్మత్ టీమ్ సేవలు అభినందనీయం

**--పట్టణ సీఐ బి.అంకమ్మరావు**

**మంగళగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** మానవ సేవలోనే ఆనందం ఉందని గ్రహించిన పేద మద్యతరగతి కుటుంబాలకు చెందిన యువకులు ఖిద్మత్ టీమ్ పేరుతో స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పరచి ఆమోఘమైన సేవలు అందించడం అభినందనీయమని పట్టణ సిఐ బి.అంకమ్మరావు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఖిద్మత్ టీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పలువురు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐ అంకమ్మరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పేదలకు నిత్యావసర



సరుకులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషిగా పుట్టినందుకు తోటి వారికి సాయపడాలన్నారు. గత మూడేళ్ళ కాలం నుంచి ఖిద్మత్ టీమ్ సభ్యులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరువలేనిదని ,ముఖ్యంగా కరోనా కాలంలో ఎంతోమంది మృతులకు కులమతాలకు అతీతంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఖిద్మత్ టీమ్ లీడర్ షఫీతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంప్

**తాడేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :** నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పాల్గొని రక్తదానం చేసిన రా ష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ ఎన్టీఆర్ ట్రస్టు సర్టిఫికేట్‌ను అందజేసినవారిలో తెలుగు యువత



రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మరియు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, రాష్ట్ర తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు, గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి, మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, సీనియర్ నాయకులు మాదల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడిలో ఘనంగా ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలు

**తాడేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెదవడ్లపూడిలో మాజీముఖ్యమంత్రి నట విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం పెద్దవడ్లపూడి పంచాయతీ ఆఫీస్ వద్దగట నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ



జవ్వాది కిరణ్‌చంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, మాజీ సర్పంచ్‌లు అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, యోమినేని సుధాకర్, యెుద్దుకూరి రమేష్, జవ్వాది ఆంజనేయులు, కొడవలి ఆనంద్, గుడిమెట్ల మరియదాసు, రామకోటేశ్వరరావు, ఎండి కరీముల్లా, మినిగా వెంకటేష్, జాలాది సందీప్, బోయపాటి రమేష్, కంచర్ల బద్రి, నాగళ్ళ రామకృష్ణ, రామారావు, గడ్డిపాటి సాంబశివరావు, సారంగపాణి ,దుర్గారావు, సానం రఘు, వడ్లపాటి లక్ష్మణ్, బుర్ర ధనరాజ్, షేక్ బాజీ, పవన్, రాజు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## పాతనేరస్తులు,రౌడీషిటర్‌ల పై నిరంతర పోలీసు నిఘా ఉండాలి

**-రౌడి షీటర్‌లు ,సస్పెక్ట్‌లు ఇతర నేరస్తులపై నిఘా ఉంచాలి**

**బాపట్ల,జనవరి18,ప్రభాతవార్త :** పాత నేరస్తులు. రౌడీషిటర్‌లపై నిరంతరం పోలీసు నిఘా ఉండాలని, సత్‌ప్రవర్తన కల్గిన నేరస్తులను మరళా పూర్తి స్థాయిలో విచారణ చేసి రౌడీ షీట్లను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులను అదేశించారు. స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం సంఘ వ్యతిరేక వ్యక్తుల పైన రౌడీషీట్లను ఓపెన్ చేయడం ,సత్‌ప్రవర్తన కల్గిన వారిపై రౌడీషీట్లును తొలగించటం పై జిల్లా అధికారులకు బుధవారం వర్చువల్ విధానంద్వారా విసృతస్థాయి సమావేశాన్నినిర్వహించి పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ రేప్, ఫోక్సో హాత్యకేసులో ముద్దాయిలుగా ఉన్న వారిపై నూతనంగా రౌడీషీట్లు ఓపెన్ చేయడానికి తీసుకోవల్సిన చర్యలు గురించి వివరించారు. రౌడీషీట్లను తొలగించడానికి ప్రతిపాదనలు పంపిన వ్యక్తుల వివరాలు, గతంలో వారు చేసిన నేరాలు, గత పది సంవత్సరాలుగా



వారి ప్రవర్తన తదితర విషయాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు మరళా ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉన్నదా అనే వివరాలను అధికారులనుంచి రాబట్టారు. రౌడీషీటర్‌లు, సస్పెక్ట్ ఇతర నేరస్థుల పై నిఘా ఉంచాలని వారి ప్రవర్తన, ఎటువంటి వ్యక్తులను కలుస్తున్నారు. మరళా ఏదైనా నేరానికి పాల్పడుతున్నారా, పాల్పడటానికి అవకాశం ఉన్నదా వంటి సమాచారాన్ని స్టేషన్ ఎస్‌హెచ్‌వో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. లోక్ అధాలత్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బార్యాభర్తల వివాదాలు, కుటుంబ తగాదాలు, ఇతర రాజీచేయదగిన కేసులను గుర్తించి ప్రతికేసులలోని కక్షి దారులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి మద్య ఉన్న సమస్యలను పరిష్కరించి రాజీ మార్గం చూపాలన్నారు. లోక్ అదాలత్ ప్రయోజనాలను కక్షిదారులకు అర్ధం అయ్యేలా వివరించాలని ఆయన తెలిపారు. రోడ్డుప్రమాదాలను నివారించడానికి ఏర్పాటు చేసిన డ్రమ్ములను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. డ్రమ్ములకు వేసిన పెయింట్‌ను, రేడియం స్టిక్కర్లను తరచూ పరిశీలిస్తూ ఉండాలన్నారు. రాత్రి సమయాల్లో డ్రమ్ములను తొలగించి ఉదయం సమయంలో ఏర్పాటు చేయ్యాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిఆర్బిడిఎస్పీ జి.లక్ష్మయ్య, ఇతరజిల్లా పోలీసు అదికారులు పాల్గొన్నారు.

## పుట్టా శివకు సత్కారం

**తెనాలి, జనవరి 18, ప్రభాత వార్త :** ఎన్టీఆర్ శత దినోత్సవాల్లో భాగంగా బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో వాయిద్య కళాకారుడు పుట్టా శివను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో కెస్ఎస్ శర్మ,



కె.శ్రీనివాసరావు, వెంపటి సత్యనారాయణ, డి.భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, కె.ఏడుకొండలు, కె.నాగభూషణం, డి.భాస్కర్, వి.శివప్రసాద్, బి.మోహన్‌రావు, విష్ణుమొలకల భీమేశ్వరప్రసాద్, మైనేని నాగభూషణం, కుటుంబరావు, సతీషన, సుద్దపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**తెనాలి, జనవరి 18, ప్రభాత వార్త :** ఆంధ్రుల అభిమాని మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక అశోక పెన్ కార్నర్ ఎదుట ఎన్టీఆర్ విగ్రహానికి డాక్టర్ ఆవుల చక్రవర్తి, వైస్ ఛైర్మన్ మాదల కోటేశ్వరరావు, 6వ వార్డు కౌన్సిలర్ కొ్రపాటి లక్ష్మి శ్రీనివాస్, గడ్డిపాటి పెద నాగయ్య, గడ్డిపాటి చిననాగయ్య,



వెనిగళ్ళ డాంగేరావు, షేక్ బాజీ, షేక్ మస్తాన్, పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

## సోమయ్యకు ఎమ్మెల్యే శివకుమార్ నివాళి

**తెనాలి, జనవరి 18, ప్రభాత వార్త :** మండల పరిధిలోని కొలకలూరు గ్రామ మాజీ సర్పంచ్ కాలిశెట్టి సోమయ్య బుధవారం కన్నుమూశారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమయ్య పార్టీకి వెన్నుదన్నుగా ఉండేవారని, మంచి సలహాలు సూచనలతో గ్రామ నాయకత్వం నడిపించిన సోమయ్య లేని లోటు



తీర్చలేదని అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్టీఆర్‌కు నివాళులు

**తెనాలి, జనవరి 18, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు తెనాలిలో ఘనంగా నిర్వహించారు. తొలుత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి రక్తదాన శిబిరం





ప్రారంభించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్టీఆర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ పెట్టి రాష్ట్రమంతా సుడిగాలి పర్యటన చేసి, తొమ్మిది నెలలోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన మొట్టమొదటి వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని అన్నారు. ఆయనను ఆయనను స్మరణకు తీసుకుని, ఏడాది పాటు ఆయన శత జయంతి మహోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సంపూర్ణ మధ్య నిషేదం అమలు చేశారని అన్నారు. అన్నా క్యాంటీన్లో ప్రత్యేక వంటకాలతో అన్నదానం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అన్నాబత్తుని జయలక్ష్మి, మహమ్మద్ ఖుద్దూస్, ఈదర వెంకట పూర్ణచంద్రరావు, కొ్రపాటి లక్ష్మి శ్రీనివాస్, మాదల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణపూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్‌ల పంపిణీ

**కర్లపాలెం, జనవరి18, ప్రభాతవార్త :** మండల పరిదిలోని పేరలి మేకల వారిపాలెంలో టైలరింగ్, హ్యాండ్‌క్రాఫ్టింగ్ లో శిక్షణ పూర్తి చేసుకున్నవారికి బుధవారం సర్టిఫికెట్‌ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి యారం వనజ మాట్లాడుతూ మహిళలా అర్దికాభివృద్దికి చేతి వృత్తులు ఎంతగానో దోహదపడతాయన్నారు. సోసైటీ ఫర్





ఇంటిగ్రెటెడ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ అద్వర్యంలో మహిళలకు చేతి వృత్తుల పట్ల శిక్షణ ఇవ్వడం చాలా సంతోషమన్నారు. ఐదు నెలలు శిక్షణపూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్‌నుపంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎలిషాబాబు, సంస్థ డైరెక్టర్‌రవి ప్రదీప్, సిబ్బ ంది అవినాష్, నాగరాజు, ప్రభాకర్, నాగేంద్రం, మరియమ్మ, లూదరన్ చర్చ్ పాస్టర్ బాబూరావు, గ్రామ పెద్దలు, గ్రామస్దులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ శిక్షణకు బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**బాపట్ల, జనవరి18, ప్రభాతవార్త :** బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్దినీ, విద్యార్థులు అంతర్జాతీయ శిక్షణకు ఎంపికైనట్లు కళాశాల అసోసియేట్ డీన్ వి.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ శిక్షణకు ఎంపికైన విద్యార్థులకు బుదవారం అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉన్నత విద్యా పథకం ఇండియన్ కౌన్సిల్ అఫ్ అగ్రికల్చర్ రీసెర్ ్చ, సంస్థాగత అభివృద్ది ప్రణాళిక సహాకారంతో విద్యార్థులు





60 రోజుల పాటు ఈ శిక్షణ పొందనున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ ఆహార వ్యవస్థలు అనుభంధ వ్యవస్థాపక, నాయకత్వం మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలు అనే అంశంపై అమెరికాలోని కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీలో శిక్షణ నిమిత్తం జి.వైదేహి, ఏటిఆర్ శ్రీహారి, పల్లవి, బిఎస్ వి.కిరణ్మయి, ఎంపికయ్యారన్నారు. మొక్కల జీవశాస్త్రం పై జ్ఞానాన్ని పెంపొందించటం అనే అంశం పై అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్సిట్యూట్ అఫ్ టెక్నాలజీలో శిక్షణ నిమిత్తం ఇ.ఎన్ మోహన్ కుమార్‌ఎంపికైయ్యారన్నారు. ఫ్యాకల్టీ సాధికారత ,ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ను ప్రోత్సహించటం స్టార్టప్ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం ద్వారా విద్యా వాతావరణాన్ని మెరుగుపర్చటం అనే అంశం పై ఫిన్లాండ్‌లోని టాంపిర్ యూనివర్శిటిలో శిక్షణ నిమిత్ ్తం షేక్ ముజుహిద్ ,గడ్డం రాజేష్‌లు ఎంపికయ్యారన్నారు. అంతర్జాతీయ శిక్షణకు ఎంపికైన విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సేద్య విభాగాధిపతి కె.చంద్రశేఖర్, ఆర్థిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.సీతారాంబాబు, కీటకశాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు మాక్ టెస్టులు మార్గదర్శకం

**బాపట్ల, జనవరి18, ప్రభాతవార్త :** విజేతలకు మాక్ టెస్టులు మార్గదర్శకం అని బాపట్ల ఎద్యుకేషన్ సోసైటీ అద్యక్షులు ముప్పనేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని భావపురి విధ్యాసంస్థల కార్యాలయంలో కానిస్టేబుల్ అభ్యర్థులకు బుధవారం టాలెంట్ టెస్ట్ ను స్టేట్ సిఈడిఎం డైరెక్టర్ మహామ్మద్ మస్తాన్ వలి అధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఇంగ్లీషు మీడియం పేపర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న



ముప్పనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మాక్ టెస్ట్ వలన అభ్యర్దులు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 22 జరుగు ప్రిలిమనరీ పరీక్షకు సంసిద్దులై మంచి మార్కులతో విజేతలు కావాలన్నారు. మాక్ టెస్టులో మొత్తం 150 మందివిద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మాక్ టెస్ట్‌లో విజేతలైన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమలో భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆవుల వెంకటేశ్వర్లు, తిమ్మరాజు వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుజాతి గౌరవాన్ని నలుదిశలా

## విస్తరింపజేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

**-తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిఉండే మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్**

**బాపట్ల, జనవరి18 , ప్రభాతవార్త:** తెలుగుజాతి గౌరవాన్ని నలుదిశలా విస్తరింపజేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం పాతబస్టాండ్ ప్రాంతంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులు అర్పించారు. తొలుత పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉండే మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. తన నటనా కౌశల్యంతో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తంగా చేసిన ఘనత ఆయనదేనన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా హాక్కు కల్పించి వారికి ఆర్థిక సామాజిక గౌరవం కల్పించి మహిళా సంక్షేమం కొరకు విశేష కృషి చేసారన్నారు. దేశంలో కిలో బియ్యన్ని పేదవారికి రూపాయికే అందించన ఘనత మాజి ముఖ ్యమంత్రి ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు స్వీకారం చుట్టి అమలు పర్చి పేదల హృదయాలను చూరగోన్న గొప్పవ్యక్తి నందమూరి తారకరామారావు అని తెలిపారు. పార్టీ స్థాపించిన తక్కువ కాలంలోనే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారన్నారు.. అనంతరం కర్లపాలెం మండలం ఐలాండ్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ వి గ్రహం వద్ద పార్టీ నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి పిట్టలవానిపాలెం మండలం భవనం వారిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను అవిష్కరించి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తెనాలి పట్టణ ఆరోగ్య కేంద్రల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణ

**తెనాలి, జనవరి 18, ప్రభాత వార్త :** పట్టణ వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాల్లో పని చేయుచున్న ల్యాబ్ టెక్నీషియన్లకు మలేరియాపై పున:శ్చరణ కలిగించుటకు పాత ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయంలో బుదవారం ఇన్‌చార్జి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి, సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రక్తపూతల నమూనాల సేకరించాక తదుపరి ఎప్పటికపుడు స్టైయిన్ చేసి వ్యాధి నిర్దారణలో అందరూ బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్‌వైజర్ దీపాల శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్లు పత్తి సుధీర్‌కుమార్, కమలాకర్ గుప్తా, శ్రీవిద్య, ధనలక్ష్మి, శివకృష్ణ, షేక్ బాషీద్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నాయి కళాకారుడికి సత్కారం

**తెనాలి, జనవరి 18, ప్రభాత వార్త :** ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవంలో భాగంగా బుధవారం సన్నాయి వాయిద్య కళాకారుడు సజ్జల లక్ష్మీనారాయణను పెమ్మసాని థియేటర్ కమిటీ ఆధ్వర్యంలో 6వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కొ్రపాటి శ్రీనివాస్, కొ్రపాటి లక్ష్మి, మానుకొండ మహేష్, మానుకొండ తులసి, చిరంజీవి, త్రిల్, కార్తికేయ చౌదరి ఘనంగా సత్కరించారు. పి.పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డి.భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు,



భాస్కర్, శ్యామ్‌కుమార్, వెంకయ్య, సుబ్బారావు, రాజారావు, కొండయ్య, మురళీకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, హేమంత్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం హుండీల లెక్కింపు

**తాడేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగర పరిధిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ముఖమండపంపై బుధవారం స్వామివార్ల కు భక్తులు హుండీల్లో సమర్పించిన మొక్కుబడులు, కానుకలను లెక్కించారు. ఆలయం లోపల ఉన్న రెండు పెద్ద హుండీలు, ముఖ మండపం పైన నందీశ్వరుని వద్ద ఉన్న చిన్న హుండితో కలపి మూడు హుండీల్లోని నగదును లెక్కించారు. స్థానిక శ్రీ పానకాల లక్ష్మీనరసింహ సేవా సమితికి చెందిన 30మంది సభ్యులు నగదు లెక్కింపులో పాల్గొన్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో హుండీలు లెక్కించారు. తిరిగి 11నెలల తర్వాత హుండీలు లెక్కించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు చైర్మన్ లక్ష్మీరాధిక, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ట్రస్టుబోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. దేవస్థాన ఈవో అన్నపురెడ్డి రామకోటి పర్యవేక్షించారు.

## జిల్లా కేంద్రంలో వృషభరాజముల బండలాగుడు పోటీలు

**నరసరావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రంలో 8రోజుల పాటు వృషభరాజముల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గోపిరెడ్డి మోమోరియల్ ఆధ్వర్యంలో గత 3సంవత్సరాలుగా విజయవంతంగా పోటీలు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోటీలకు 150నుండి175వరకు జతలు పాల్గొంటాయన్నారు. పాల పళ్లతో పాటు 2,4,6 పళ్ల విభాగాలు, సబ్ జూనియర్, జూనియర్,సీనియర్ విభాగాలలో పోటీలు ఉంటాయని వివరించారు. ఈ పోటీలలో జాతీయ రికార్డులు ఉన్నాయని తెలిపారు.పోటీలకు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మిట్టపల్లి రమేష్, మద్దిరెడ్డి నరసింహరెడ్డి, చల్లా నారపరెడ్డి, కనకా పుల్లారెడ్డి పాల్గొన్నారు.



## మిట్టపల్లి రమేష్ సత్కార కార్యక్రమంలో పార్టీ నాయకులు

### జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్‌గా రమేష్ నియామకం పై హర్షం

**నరసరావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా నియమితులైన మిట్టపల్లి రమేష్‌కు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు పార్టీ నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులుబుధవారం ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు. పార్టీ స్థాపన నుండిమిట్టపల్లి రమేష్ చేసిన కృషికి తగిన గుర్తింపు లభించిందని తెలిపారు. సియం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ అవకాశం నియోజకవర్గం నుండి కల్పించటం పట్ల ఆయనకు కృతఘ్నుతలు తెలుపుతున్నట్లు వివరించారు. రమేష్ తమకు సోదరునిగా నిలిచి అన్ని సమయాలలో తమ వెంట నడిచారని తెలిపారు. జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగెజిట్ విడుదల అయిన వెంటనే సియం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలవటం, 15రోజుల లోపు ఆయన నేరుగా జివోఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విఎస్‌పిసాంబశివరావుతో పాటు ఆర్యవైశ్యప్రముఖులు పాల్గొన్నారు.



## రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తో మాత్రమే సాధ్యం

**నరసరావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :**

రాష్ట్రాభివృద్ధి కాం గ్రెస్‌పార్టీతోనే సాధ్యమవుతుందని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. బుధవారం స్థానిక పల్నాడుజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీసమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ ఈ నెల 26న విశాఖ పట్టణంలో ప్రారంభించే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పటిష్టత కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. దేశంలో రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న జోడో పాదయాత్రకు అన్ని ప్రాంతాల ప్రజల నుండి అనూహ్యంగా స్పందన వచ్చిందన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందని అటువంటి పార్టీని మనం బలోపేతం చేసుకోవాల్సినఅవసరం ఉందని పిసిసి అధ్యక్షులు గిడుగు రు ద్రరాజు పిలుపునిచ్చారు. తొలుత ఆయనకు డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ నాయకత్వంలో ఘన స్వాగతం లభించింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలుసిడి మయ్యపను, మదనమోహన్‌రెడ్డి, చిలక విజయ్‌కుమార్, ధాంతీయ కుమారి, రాధ కృష్ణ, చుక్కచంద్రపాల్, నాగేశ్వరరావు, యలమందరెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా మిట్టపల్లి రమేష్

**నరసరావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం జీవోను జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపి కృష్ణదేవరాయులుప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఆయనకు అభినందనాలు తెలిపారు. కాగా సియం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఈ సందర్భంగామిట్టపల్లి రమేష్ కృతఘ్నుతలు తెలిపారు. ఆయన పురపాలక సంఘం ఛైర్మన్ రేసులో ఉన్న స్థానిక ఎన్నికలు కోర్టులో ఉండటం అవకాశం లభించలేదు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రత్యేక చొరవతో సియం వద్దకు ఆయనను తీసుకుని వెళ్లి పార్టీకి అందించిన సేవలను వివరించారు. ఈ నేపథ్యంలోనే సియం మిట్టపల్లి రమేష్‌కు తగిన ప్రాధన్యతకల్పిస్తూ పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించారు.



## వీధి బాలలకు దుప్పట్ల పంపిణీ

**నరసరావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :** పట్టణంలో బుధవారం వీధి బాలలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంనిర్వహించారు. వినుకొండరోడ్డులోని పెరల్స్ కళ్యాణ మండపం వద్ద జరిగిన కార్యక్రమానికి ప్రవళిక సత్యం అధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా నరసరావుపేట కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి షేక్ జె మహబూబ్ సుభాని హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలికాలంలో పేదవారి కోసం ఇటువంటి కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమని తెలిపారు. సమాజ హితం కోసం చేసే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావాలని న్యాయమూర్తి సుభాని, ప్రవళ్లిక సత్యం సూచించారు. కార్యక్రమంలో చేగు వెంకటేశ్వరరావు, వి కేశవరావు,చంద్రమోహన్, లక్ష్మి, నాగ రాజేశ్వరి, ప్రసాద్ పాల్గొన్నారు.



## యువగళం పోస్టర్ ఆవిష్కరణ

**నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర పోస్టర్‌ను ఆ పార్టీ నాయకులు అవిష్కరించారు. బుధవారం మాజీ సియం, పార్టీ అధినేత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అధ్యక్షతన లోకేష్ పాదయాత్ర పోస్టర్ అవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జివి ఆంజనేయులు, మాచర్ల పార్టీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. పాదయాత్రలో 400 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. మొత్తం 4000 వేల కిలోమీటర్లు కొనసాగుతుందన్నారు.రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కొరకే తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందన్నారు. పార్టీ శ్రేణులు సమైఖ్యంగా నిలిచి పార్టీ పిలుపును జయప్రదంగానడిపించాలని జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు, డాక్టర్ అరవిందబాబు తదితరులు కోరారు. కార్యక్రమంలో నాయకులు దాసరి రాజా, కడియాల రమేష్, కొల్లి బ్రహ్మయ్య, కుమ్మేత కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## తెదేపా ఆవిర్భావం ఘనమైన చరిత్ర

**పిడుగురాళ్ల, జనవరి 18 ప్రభాతవార్త:** టీడీపీ ఆవిర్భావం ఒక ఘనమైన చరిత్ర అని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు వర ్థంతిని పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి యరపతినేని పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారం చేపట్టిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆంధ్రులకు ఘనమైన కీర్తి వచ్చిందంటే అది ఎన్టీఆర్ వల్లనే అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పాటునందించారన్నారు. టీడీపీలో కుల, మతాలకు తావులేదన్నారు. పేద ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేస్తుంటే ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు సెక్యూరిటీ కల్పించారని గుర్తు చేశారు. ఇప్పటి సీఎం జగన్ శాడిస్టులా తయారయ్యారన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చంద్రబాబు జనంలోకి వెళ్తుంటే అడ్డుకునేందుకు చీకటి జీవోలను తీసుకొస్తున్నారని మండిపడ్డారు. సభలు, సమావేశాలు జరగనీయకుండా కుట్రలు పడుతున్నారన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా రానున్న టీడీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని యరపతినేని ప్రారంభించారు. అలాగే పిల్లుట్ల రోడ్డులోని షాధీఖానా, బస్టాండ్ సెంటర్ల వద్ద నిర్వహించిన ఎన్టీఆర్ వర్థంతిలో పాల్గొన్నారు. పేదలకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అమీర్ అలి, బాబావలి, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, మాణిక్యాలరావు, మల్లేశ్వరరావు, రామకృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## కొండ గురునాధస్వామి దేవస్థానంను సందర్శించిన దేవాదాయశాఖ అధికార బృందం

**నూజెండ్ల, జనవరి18, ప్రభాతవార్త:** మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండ గురునాధస్వామి దేవస్థానంను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమీషనర్ (గుంటూరు) ఇ. చంద్రశేఖర్‌రెడ్డి అధికారుల బృందం బుధవారం సందర్శించారు. దేవాలయానికి సంబంధించిన అన్ని వివరాలు, విషయాలు తెలుసుకున్నారు. ఈ మేరకు నివేదికను దేవాదాయ ధర్మాదాయ కమీషనర్‌కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట ఆఫీస్ సూపరింటెండెంట్ జి. శ్రీధర్‌రెడ్డి, నర్సరావుపేట ఇన్స్‌పెక్టర్ మంజుష,దేవాలయ కార్యనిర్వాహణ అధికారులు సుబ్బారెడ్డి, శ్రీనివాస్, వెంకటరెడ్డి, సిబ్బంది శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, శివలింగ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో అంతర కళాశాలల మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

**నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మశీ కళాశాలలో అచార్య నాగార్జున యూనివర్శిటి అంతరకళాశాలల మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బుధవారం ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు తెలిపారు.కళాశాలలో ఆయన మాట్లాడుతూ జనవరి 20,21తేదిలలో యూనివర్శిటి స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పోటీలలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలోని యూనివర్శిటీ అనుబంధ కళాశాలల నుండి 12 జట్లుపాల్గొంటాయని ఆయన తెలిపారు. ఈ పోటీలలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థినులు యూనివర్శిటి జట్టుకు ఎంపిక కావటం జరుగుతుందన్నారు. యూనివర్శిటి జట్టు చెన్నైలో జనవరి 27 నుండి 30వరకు జరిగే అంతర యూనివర్శిటీ పోటీలలో పాల్గొనటం జరుగుతుందని ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావుతో పాటు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రసాదరావులు వివరించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త:** గ్రామీణ స్థాయి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజ్యోత్ హనుమంతునాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకొని దుశ్శాలువలతో సన్మానించారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే పీఆర్కేకు, సీఎం జగన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకముంచి పదవి అప్పగించినందుకు సమర్థవంతంగా పనిచేస్తానని మేరాజ్యోత్ అన్నారు.

## ఆంధ్రుల ఆశాజ్యోతి ఎన్టీఆర్

### పేట నియోజకవర్గంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**చిలకలూరిపేట, జనవరి18, ప్రభాతవార్త:**

నందమూరి తారకరామారావు ఒక యుగపురుషుడు అని, 9నెలల కాలంలోనే పార్టీని స్థాపించి అధికారంలోకి తీసుకువచ్చి

చరిత్ర సృష్టించారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ ్వర్యంలో ఎన్‌టిఆర్27వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరసరావుపేట సెంటర్, సుగాలీకాలనీ, కళామందిర్‌సెంటర్, నెహ్రునగర్‌లలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహాలకు ప్రత్తిపాటి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నరసరావుపేట సెంటర్‌వద్ద మద్దిబోయిన శివ



మిత్రమండలి ఏర్పాటుచేసినఅన్నదాన శిబిరాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎన్‌టి రామారావు స్ఫూర్తితో మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు ఎన్‌టిఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని గద్దె దించటానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక చీకటి జీవో ఒకటి తెస్తే హైకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. అదిచాలక దానిపై ప్రభుత ్వం సుప్రీంకోర్టుకు వెళ్లారని విమర్శించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర, పవన్‌కళ్యాణ్ వారాహి యాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా చేసి తీరుతారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన రాష్ట్రస్థాయి,





జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయి, మహిళానాయకులు పాల్గొన్నారు.

పట ్టణంలోని నియోజకవర్గ టిడిపి కారా ్యలయంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకల సందర్భంగా తెలుగుయువత, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం ప్రారంభించారు. కార్యాలయంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్‌టిఆర్ ప్రజల మధ్యకు వచ్చారన్నారు. తన జీవితమంతా ఆ మాటలను అక్షరాల ఆచరించిన మానవతావాది ఎన్‌టిఆర్ అన్నారు. ప్రజలకు అవసరమైనప్పుడల్లా తనవంతు సేవను, సహకారాన్ని అందించిన ప్రజాబంధువు ఎన్‌టిఆర్ అన్నారు. బడుగులకు రాజకీయ అవకాశాలు కల్పించిన గొప్ప సంస్కరణవాది అని, పేదలకు మెరుగైన జీవనాన్ని అందించిన సంక్షేమవాది అన్నారు. మహిళలకు సమాన హక్కులను కల్పించిన అభ్యుదయవాది నందమూరి తారకరామారావు అని వివరించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ కళాసేవను,ప్రజాసేవను స్మరించుకుందామని ప్రత్తిపాటి అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న



తెలుగుయువత, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్ కార్యకర్తలను ప్రత్తిపాటి అభినందించారు. ఈ కార ్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,నియోజకవర ్గ, మండలస్థాయి పార్టీనాయకులందరూ పాలొ ్గని ఎన్‌టిఆర్‌కు నివాళులు అర్పించారు.

## బలహీనవర్గాల సంక్షేమం, మేలు చేసిన ఎన్టీఆర్

**నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27వవర్ధంతి కార్యక్రమాలు పట్టణంలో బుధవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవిందబాబు అధ్యక్షతన నిర్వహించారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ అధ్యక్షులు జివి ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితంలో తెలుగుప్రజలు సియంగా ఇచ్చినఅవకాశాన్ని వారి కోసమే వినియోగించారన్నారు. ఎన్నో సంచలన సంక్షేమ పథకాలు అందించారని, సమాజంలో పేద, బలహీన, మహిళ, యువత కోసం చేసిన కార్యక్రమాలు నేటి నాయకులకు ఆదర్శనీయంగా ఉన్నాయని తెలిపారు. దేశ రాజకీయాల్లో తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని జివి ఆంజనేయులుపేర్కొన్నారు. డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ తెలుగు బాషాకు, సినిమా రంగానికి ప్రత్యేకంగా ఎన్టీఆర్ ఎనలేని సేవలందిచారని తెలిపారు. రాజకీయాలు ప్రజలకోసమని నిరూపించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. పేదలకు కూడు, నీడ కల్పించిన ఘనత ఆయనకు దక్కుతుందని డాక్టర్ అరవిందబాబు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి రాజా, వేల్పుల సింహాద్రి, కడియాల రమేష్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో బైక్ ర్యాలీ...**

నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవిందబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు. పార్టీ నాయకులు, కార్యకర్తలుపెద్ద సంఖ్యలో వాహనాలతో పాల్గొన్నారు. స్థానిక కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన వీధులలో కొనసాగింది. పల్నాడు రోడ్డుతో పాటు పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు డాక్టర్ అరవిందబాబు పూలమాలలు వేసారు. తెలుగుయువత నాయకులు యాంపరాల ఖాశీం తదితరుల ఆధ్వర్యంలో భారీ పూలమాలను ఆయనకు ఈ సందర్భంగా అందించి సత్కారించారు. ర్యాలీ మండలంలోని ఇస్సాపాలెం గ్రామం వరకు కొనసాగింది. చంద్రబాబు, నారా లోకేష్‌ల నాయకత్వం వర్ధిల్లాలని, ఎన్టీఆర్ జోహార్ అంటూ నినదాలు చేసారు.



## ఎన్టీఆర్ స్ఫూర్తితో తెదేపా ప్రజా పోరాటం చేస్తుంది

**వినుకొండ, జనవరి18, ప్రభాతవార్త:**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షించి వారి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆ వర్గాలకు రాజ్యాధికారం చేరువ చేసి చిరస్మరణీయులుగా నిలిచిన మహనీయులు దివంగత మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) అని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి

> ఘనంగా ఎన్టీఆర్ 27వ వర్ధంతి
> వేలాదిగా తరలివచ్చిన అభిమానులు
> భారీ అన్నదానం, పలు సేవా కార్యక్రమాలు
> ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
> ........పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ

కార్యక్రమాన్ని తెదేపా ఆధ్వర్యంలో పట్టణంలోని గంగినేని కళ్యాణ మండలం నందు ఘ ఎనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ఈపూరు, శావల్యాపురం, బొల్లాపల్లి, నూజెండ్ల, వినుకొండ రూరల్, పట్టణం నుంచి ఎన్టీఆర్ అభిమానులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్, బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయగా జీ.వీ ప్రారంభించారు. 700 మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారుగా 25వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జీ.వీ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి చరిత్ర సృష్టించారన్నారు. ఎన్టీఆర్ పేరును ప్రజల హృదయాల్లోంచి తొలగించడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిగా చంద్రబాబునాయుడు పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర



అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. నేడు జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వ నాశనం అవుతుందని దీన్ని ప్రతి ఒక్కరు అడ్డుకోవాలన్నారు. సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలనే నినాదంతో ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. వైకాపా అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని, యువత భవిష్యత్‌ను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా తెదేపా ముందుకు కొనసాగుతుందని ఎన్ని కుట్రలు చేసినా వైకాపా దురాగతాలను ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వైకాపా పాలనలో పూర్తిగా ధ్వంసమైందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తెదేపా పోరాటం చేస్తుందని, ప్రజలు చైతన్యవంతులు కావాలని వైకాపాకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాచర్ల తెదేపా ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, ఐదు మండలాల నాయకులు, ప్రథమ,



ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ వీరాభిమానులు, మహిళానాయకులు, పట్టణ అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు, వంకాయలపాటి పేరయ్య, గుంటూరు సాంబశివరావు, ఆకుమల్ల ఖాసిం, ముత్తినేని ఏడుకొండలు, మాదినేని ఆంజనేయులు, లగడపాటి శ్రీనివాసరావు, మీసాల మురళీకృష్ణయాదవ్, పెమ్మసాని నాగేశ్వరరావు, జరపాల గోవిందునాయక్, రాపర్ల జగ్గారావు, గన్నమనేని వెంకయ్య, గద్దె వీరమస్తాన్‌రావు, గడిపూడి విశ్వనాథం, పత్తి పూర్ణ, షమీమ్, సౌదాగర్‌జానీ,కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎంబి 28 షూటింగ్ పున:ప్రారంభం

సూపర్ స్టార్ మహేష్‌బాబు తదుపరిచిత్రం గురించి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాగా మహేష్‌బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్‌ల ఎస్ఎస్ఎంబి 28 అనే చిత్రం





రూపొందనున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది.. పూజా, శ్రీలీల లేడీ ఓరియెంటెడ్ పాత్రల్లో నటిస్తున్నారు. ఈసినిమా కొత్త షెడ్యూల్‌ను బుధవారం హైదరాబాద్ సారధి స్టూడియోస్‌లో ప్రారంభమైంది.. తాజా షెడ్యూల్‌లో మహేష్‌తోపాటు మరికొందరు పాల్గొనన ఓయాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు.. మరిన్ని వివరాలను త్వరలోయూనిట్ తెలియజేయనుంది.. ఈచిత్రం ఈఏడాది ఆగస్టు 28న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తోరూపొందుతోంది. ఈ ఎపిక్ యాక్షన్‌ఫిల్మ్‌కు థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.

# ప్రపంచ వ్యాప్తంగా రికార్డు వసూళ్లు



ఇళయ దళపతి విజయ్ హీరోగానటించిన తాజా చిత్రం వారిసు, తెలుగులో వారసుడు. ఈచిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది.. టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి తెరకెక్కించారు. నిర్మాత దిల్ రాజు ఎంతోప్రతిష్టాత్మకంగా ఈసినిమా నిర్మాణం వహించగా, ఈచిత్రంలో ఈఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈచిత్రం తమిళ్ సహా తెలుగు, హిందీ భాషల్లో కూడ రిలీజ్ అయ్యింది.. ఈచిత్రంమొదటివారం బాక్సాఫీసు రన్ పూర్తిచేసుకుంది..వారం రోజుల్లో మొత్తం రూ.210 కోట్ల సెన్సేషనల్ మార్క్‌కు చేరినట్టు యూనిట్ అధికారికంగా ప్రకటించింది.. దీంతో వారిసు మూవీ విజయ్ కెరీర్‌లో మరో రూ.200 కోట్ల గ్రాసర్‌గా నిలిచింది..

# సుహాస్ నుంచి ఆసక్తికర ప్రాజెక్టు

టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ హీరోల్లో నటుడు సుహాస్ కూడ ఉన్నారు. పలు పాత్రలతో పాటుగా హీరోగా రీసెంట్‌గా ఓ సినిమాను అనౌన్స్ చేయగా, బుధవారం నుంచి మరోకొత్త ప్రాజెక్టు నుంచి మేకర్స్ ఫస్టలుక్‌ను విడుదల చేశారు.. అంతేకాదు సినిమా నుంచి ఆసక్తికరమైన టైటిల్ కాన్సెప్ట్ పోస్టర్‌ను రివీల్ చేశారు. 'ఆనందరావు అడ్వెంచర్స్' అనే ఈచిత్రాన్ని నూతన



దర్శకుడు రామ్ పసుపులేటి తెరకెక్కిస్తున్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఈచిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. టాలీవుడ్ హల్క్‌రానా దగ్గుబాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసినిమాఫస్టలుక్‌ను గమనిస్తే.. ఓ రెండు దశాబ్దాల క్రితం తెలుగు పాఠ్యపుస్తకాల్లో కథలు వాటిలో బొమ్మలు కన్పించినట్టు అన్పించింది.. దీంతో ఈపోస్టర్ చూసిన వెంటనే సినిమా చాలా మందికి కనెక్ట్ అవుతుందని తెలుస్తోంది. ఆకాశం నుంచి పాల సీసా పట్టుకుని సుహాస్ భూమిమీద ఓ గ్రామం మీదకు వస్తున్నట్టుగా కన్పిస్తోంది.. ఈచిత్రానికి మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఉదయ్ కోలా, అన్నే విజయ్‌శేఖర్, సురేష్ కొతింటి నిర్మాణం వహిస్తున్నారు. మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

# సుధీర్ బాబు 'హంట్' ట్రైలర్ రిలీజ్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా నటించిన తాజా చిత్రం హంట్.. భవ్యక్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఆనంద ప్రసాద్ నిర్మించారు. మహేష్ దర్శకత్వం వహించారు.. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న థియేటర్లలోవిడుదల కానుంది.. కాగా బుధవారం ఉదయం పాన్ ఇండియా రెబల్‌స్టార్ ప్రభాస్ చేతులమీదుగా సినిమాట్రైలర్‌ను విడుదలచేశారు.. యూనిట్‌కు




ఆల్‌దిబెస్ట్ తెలిపారు. ఈ సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.. హంట్ సినిమాలో మెమరీ లాస్ అయిన అసిస్టెంట్ కమిషనర్ అర్జున్ పాత్రలో సుధీర్‌బాబు నటించారు.. ఆల్‌రెడీ విడుదలైన టీజర్‌ను చూస్తే ఆ సంగతి తెలుస్తుంది.. అందులో మెమరీ లాస్‌కు ముందు కలిసిన వ్యక్తులు, జరిగినఘటనలు అరుజన్‌కు గుర్తులేవు కానీ, పోలీసు ట్రైనింగ్, భాషలు, స్కిల్స్ గుర్తు ఉన్నాయని చెప్పారు. ఇక ట్రైలర్ విషయానికొస్తే.. ఏకేసును అయితే అర్జున్ మొదలుపెట్టి సాల్వ్ చేయలేకపోయాడో. అదేకేసును ఇపుడు ఈ అర్జున్‌సాల్వ్ చేయాలి.. అని శ్రీకాంత్ చెప్పే డైలాగ్‌తోట్రైలర్ స్టార్ అయ్యింది.. టీజర్‌లోకూడ ఆయన ఈ మాట చెప్పారు.. ఆకేసు ఏమిటన్నది ట్రైలర్‌లోచూపించారు. పట్టపగలు ఓఅసిస్టెంట్ కమిషనర్ హత్యకు గురవుతారు.. ఆకేసు ఇన్వెస్టిగేషన్ చేసే క్రమంలో హీరోకు ఎటువంటి పరిస్థితి ఎదురయ్యాయి? ఏం చేశాడు..? అనేదిఆసక్తికరంగా ఉంది. నిర్మాత వి.ఆనందప్రసాద్ మాట్లాడుతూ, ట్రైలర్‌విడుదల చేసిన ప్రభాస్‌గారికి ధన్యవాదాలు అన్నారు.. కంటెంట్ బేస్డ్ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ అన్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించామన్నారు. జనవరి26న సినిమాను థియేటర్లలో విడుదలచేస్తున్నామని తెలిపారు.

# ఆర్గనైజేషన్‌కు ఎవరు చెడ్డపేరు తెచ్చినా ఊరుకోం

## ఫిబ్రవరి 19న తెలుగు చలన చిత్ర మండలి ఎన్నికలు: సి.కళ్యాణ్

తెలుగు చలనచిత్ర నిర్మాతలమండలి తీసుకున్న నిర్ణయాలను అధ్యక్షుడు సి.కళ్యాణ్ బుధవారం ఎఫ్ఎన్‌సిసిలో మీడియాతో మాట్లాడారు.. కొద్దిరోజులుగా తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలిపై కొందరు బురద జల్లుతూ రకరకాలుగా మాట్లాడుతున్నారు. కొందరు నిర్మాతల ఛాంబర్ వద్ద టెంట్ వేసి సమస్యలపై పోరాడుతున్నట్టు ప్రకటించి లేనిపోని అపనిందలు వేశారని అన్నారు.. అందుకు కొన్ని చోట్ల మీడియాలో రకరకాలుగా చెబుతున్నారని, నిర్మాతల మండలికి ఎన్నికలు జరపటం లేదంటూకామెంట్లు చేశారనానరు.. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని




మేమంతా సమావేశమై ఏకగ్రీవ నిర్ణయంగా బుధవారం ఈనిర్ణయాలు ప్రకటిస్తున్నామని అన్నారు.. మండలిలో రెగ్యులర్‌సభ్యులు 1200 మంది ఉన్నారని, అలాంటి సంస్థపై కొందరు చేసిన కామెంట్‌లను సోషల్‌మీడియాలో కొంతమంది ఇష్టమొచ్చినట్టు బురద చల్లుతున్నారని అన్నారు. ఆర్గనైజేషన్‌కు ఎవరు చెడ్డపేరు తెచ్చినా ఊరుకోమని అన్నారు. అలాంటి వారిపై కఠిన నిర్ణయాలు తీసుకుంటామని కళ్యాణ్ అన్నారు.. అందులో ప్రొడ్యూసర్ కె.సురేష్‌కుమార్‌ని మూడేళ్లు సస్పెండ్ చేశామన్నారు.. ఆయన యధావిధిగా సినిమాల చేసుకోవచ్చని, అలాగే యలమంచిలి రవి కుమార్‌ను బుధవారం నుంచి మా సంస్థ నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తున్నా మని తెలిపారు.ఇక మీద తెలుగు చలనచిత్ర మండలికి ఆయనకు శాశ్వతంగా ఎలాంటి సంబంధం ఉండదన్నారు. 40ఏళ్ల ఈసంస్థలో వీళ్లలాగా ఎవరూ బిహేవ్ చేయలేదని అన్నారు. ఈసంస్థ ఒక్కటే, దీనిని కాపాడుకునే బాధ్యత అందరిపైఉందన్నారు. నేను తప్పుచేసినా నాపై చర్యలు తీసుకోవచ్చని ఆయన వెల్లడించారు. అలాగే ఎన్నికల విషయానికొస్తే నేను పోటీ చేయటం లేదని అన్నారు. నేను ఒకసారి ఒక పదవిలో ఉంటే మళ్లీ ఆ పదవికి పోటీ చేయను అన్నారు. ఫిబ్రవరి 19న తెలుగు చలనచిత్ర మండలి ఎన్నికలు, ఫిబ్రవరి 1నుంచి 6 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఒకరు ఒక పోస్టుకు మాత్రమే పోటీ చేయాల్సి ఉంటుందని, 13వ తేదీ వరకు విత్‌డ్రాకు అవకాశం ఉందన్నారు.. ఎన్నికల అధికారిగా కే.దుర్గాప్రాసద్ వ్యవహరిస్తారని, అదే రోజు సాయంత్రం ఈసీ మీటింగ్ జరుగుతుందని కళ్యాణ్ వివరించారు. కౌన్సిల్‌లో ప్రస్తుతం రూ.9కోట్ల ఫండ్ ఉందని, అంత అమౌంట్ పోగవ్వటానికి కారణం దాసరి నారాయణరావు గారే అన్నారు. మాకు తిరుపతిలో ఒకబిల్డింగ్ ఉందని, మూవీ టవర్స్‌లో రెండు కోట్ల 40 లక్షలు పెట్టుబడి పెట్టామని తెలిపారు. ఇపుడు అది రూ.10 కోట్లకు చేరిందనానరు. డిసెంబర్ 31 వరకు అకౌంట్స్ అన్నీ ఈసీలోపాస్ అయినవే అని అన్నారు.




కేతికాశర్మ.. బాలీవుడ్ బ్యూటీ.. తెలుగులో ఇప్పటిదాకా మూడు సినిమాల్లో నటించింది.. ఆకాష్ పూరి హీరోగా తెరకెక్కిన రొమాంటిక్ మూవీతో టాలీవుడ్‌లోకి కేతికా శర్మ అడుగు పెట్టింది.. ఆ తర్వాత నాగశౌర్యహీరోగా తెరకెక్కిన లక్ష్య మూవీలో నటించింది.. అంతేకాకుండా మెగా హీరో వైష్ణవ్‌తేజ్‌తో రంగరంగ వైభవంగా అనే సినిమాలో నటించింది.. ఇదిలా ఉంటే ఈ భామ సినిమా ల్లో కంటే బయట హాట్‌హాట్ డ్రెస్సులతో ఫొటోషూట్స్ చూస్తే సోషల్‌మీడియాలో షేర్‌చేస్తుంది. ఈ నేపథ్యంలో సోషల్‌మీడియాలో ఫ్యాన్ ఫాలోయింగ్ చాలా పెద్దగానే ఉందనే సంగతి తెలిసిందే.. ఈభామ ఇన్‌స్టాగ్రామ్‌కు 2.5 మిలియన్ యూజర్లు ఫాలో అవుతున్నారు.తన ఫాలోవర్స్‌ను ఎంటర్‌టైన్ చేయటానికి ఎప్పటి కపుడు హాట్‌ఫోజులతో అందాల విందు వడ్డిస్తోంది.. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో బ్లాక్ డ్రెస్‌లో బెడ్‌రూమ్‌లో హొయలు పోతూ కన్పించింది. ఈ ఫొటోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి..

# 'పాప్‌కార్న్' సాంగ్



అవికాగోర్, సాయి రోనక్ జంటగా నటిస్తున్నచిత్రం పాప్‌కార్న్... ఎంఎస్ చలపతిరాజు సమర్పణలో ఆచార్య క్రియేషన్స్,అవికా స్క్రీన్ క్రియేషన్‌స బ్యానర్లపై భోగేంద్ర గుప్తా ఈసినిమాను నిర్మిస్తున్నారు.. హీరోయిన్‌గా అవికాగోర్ ఈచిత్రానికి సహనిర్మాతగా వ్యవహరించటం విశేషం.. మురళి గంథం దర్శకత్వం వహిస్తున్నారు..ఫిబ్రవరి 10న సినిమాను గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా బుధవారం మది విహంగమయ్యే... అనే లిరికల్ సాంగ్‌ను ప్రముఖ హీరో నాగచైతన్య విడుదల చేశారు. సినిమా పెద్ద సక్సెస్ కావాలని అభినందనలుతెలిపారు.. పాటను గమనిస్తే.. ఓ షాపింగ్ మాల్‌లోనే పాటంతాసాగుతుంది.. చిత్ర సమర్పకుడు ఎంఎస్ చలపతిరాజుమాట్లాడుతూ, పాప్‌కార్న్ మూవీని ఫిబ్రవరి 10న విడుదలచేస్తున్నామన్నారు.. డైరెక్టర్ మురళి గంథం టేకింగ్‌ను అందరూ తప్పకుండా అప్రిషియేట్‌చేస్తారని అన్నారు. కార్యక్రమంలో సినిమా కోప్రొడ్యూసర్ అవికా గోర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 10న పాప్‌కార్న్‌తో సందడి చేయబోతున్నామని అన్నారు. కార్యక్రమంలో హీరో సాయిరోనక్, తదితరులు మాట్లాడారు.

# 'కస్టడీ' నుంచి కృతిశెట్టి ఫస్ట్‌లుక్



ప్రముఖ దర్శకుడు వెంకట్ ప్రభు దర్శకత్వంలో నాగచైతన్య తెలుగు,తమిళ భాషా చిత్రం కస్టరీ.. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. నాగచైతన్య ఫెరోషియస్ అవతార్‌లో న్యూఇయర్ గిఫ్ట్‌గా విడుదల చేసిన గ్లిమ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈసినిమా చివరి దశ షూటింగ్ జరుపుకుంటుంది... ఈ రోజు మేకర్స్ ఈచిత్రం నుంచి కృతిశెట్టిని రేవతిగా పరిచయం చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌లోకథను ముందుకి నడిపించే బలమైన పాత్ర బాగా ఆలోచన రేకెత్తించేలా కృతిశెట్టి కన్పించారు. అరవింద్‌స్వామి విలన్ పాత్రలోనటిస్తున్నారు. ప్రియమణి పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించనుంది.. ఈచిత్రంలో శరత్‌కుమార్ సంపత్‌రాజ్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్, ప్రేమి విశ్వనాథ్‌తదితరులు నటిస్తున్నారు. ఈఏడాది మే 12న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది.

# నానిచే హర్ టీజర్

చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమై కెరీర్ పరంగా విలక్షణ కథలనుఎంచుకుంటూ తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంటోంది హీరోయిన్ రుహానిశర్మ... హిట్ సినిమాలో తన టాలెంట్ బయట పెట్టి సక్సెస్ అందుకుంది. అదే బాటలో ఇపుడు హర్ అనే ఓ వైవిధ్యమన సస్పెన్స్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందకు రాబోతోంది. ఇప్పటిదాకా సాఫ్ట్‌రోల్స్ చేస్తూ ఆకట్టుకున్న ఈ భామ తొలిసారిగా ఫిమేల్ లీడ్ చేస్తూ ఓ పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్ రోల్‌చేస్తోంది.. హర్ అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాతోతనలోని మరో యాంగిల్ చూపించేందుకు రెడీ అయ్యింది.. తాజాగా ఈ



సినిమా టీజర్‌ను నాచురల్‌స్టార్ నాని చేతులమీదుగా విడుదల చేశారు.. ఈ టీజర్‌లో రుహా ని శర్మ క్యారెక్టర్ హైలెట్‌గా నిలిచింది.. ఆమె ఓ ఛాలెంజింగ్ రోల్ చేసిందని వీడియోలోని సన్నివేశాలు ప్రూవ్ చేశాయి.. డ్యూటీ పరంగా 6 నెలల సస్పెన్షన్ తర్వాత ఓ హత్య కేసును చేధించటానికి తిరిగి ఖాకీ డ్రెస్ ధరించిన రుహానీశర్మ సీన్‌తో మొదలైన ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. శ్రీధర్ స్వరగాన్ రూపుదిద్దన ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌పై ఒక్కసారిగా అంచనాలు రెట్టింపయ్యాయి.. డబుల్ ఆఫ్ మీడియాస్ సంస్థ ఫస్ట్‌ప్రొడోన్‌గా ఈసినిమానురిలీజ్ చేయబోతున్నారు. రఘు సంకురారతి , దీపా సంకురాత్రి నిర్మించారు.. పోలీసు ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలోశ్రీధర్ స్వరాగాన్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రంలో వికాస్ వశిష్ట, ప్రదీప్ రుద్ర, జీవన్ కుమార్, అభిగ్న్య, సంజయ్ స్వరూప్,బెనర్జీ, రవివర్మ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.. హర్ చాప్టర్ 1 అనే టైటిల్‌తో ఈసినిమాను విడుదల చేయనున్నారు.

విజయ్ నటించిన వారసుడు తాజాగా విడుదలైంది.. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ మరియు పివిపి సినిమా పతాకాలపై

# పొంగిపోయి భావోద్వేగానికి గురయ్యా....



దిల్‌రాజు, శిరీష్, పరమ్ వి.పొట్లూరి, పెరల్ వి.పొట్లూరి నిర్మించారు. దీని గురించి దర్శకుడు వంశీ పైడిపల్లి మాట్లాడారు.. బుధవారం హైదరాబాద్‌లో ఆయనసమావేశంలో ఆయన పలు విషయాలు వెల్లడించారు.. ఆయన మాటల్లోనే.. నేను నా జీవితంలో అతిపెద్ద రోలర్ కోస్టర్ ను అనుభవవించానని చెప్పాలి.. వారసుడు రిజల్ట్‌తో చాలా సంతోష ంగా ఉన్నాను.. నేను తమిళంలో తీసిన తొలి సినిమానే పెద్ద హిట్ అయ్యింది.. తెలుగులో ఈసినిమా అనతికాంలోనే మాస్టర్ కలెక్షన్లను బీట్ చేయబోతోంది.. నిజం చెప్పాలంటే తెలుగులోపబ్లిసిటీ చేయటానికి మాకు సమయం సరిపోలేదు.. సంక్రాంతికి విడుదల కావటంతో హడావుడి చేయాల్సి వచ్చింది.. తమిళంలోకూడ ఒక్క ఈవెంట్ మాత్రమే చేయగలిగాం.. రిజల్ట్‌పై దిల్‌రాజుగారు చాలా హ్యాపీగా ఉన్నారు. నా విషయానికొస్తే.. బాక్సాఫీసు ఫలితంపై రాజుగారి స్పందన చూసి ప్రేక్షకుల అభిప్రాయాన్ని అంచనా వేశారు అన్పించింది.. రాజుగారికి ఈసినిమా డబ్బుతోపాటు గౌరవం తెచ్చిపెట్టింది. ఊపిరి తమిళంలోనూ తీశాం.. ప్రతిషాట్ తెలుగు, తమిళంలో విడివిడిగా చిత్రీకరించబడింది.. మరోవైపు వారసుడు చిత్రాన్ని కేవలం తమిళంలోనే మాత్రమే చిత్రీకరించి తెలుగులోకి డబ్ చేశారు. ఊపిరి అనుభవం నాకు బాగా ఉపయోగపడింది.. విజయ్‌సార్ దేశవ్యాప్తంగా ఓపెద్దస్టార్.. అతని బలాలు నాకు తెలుసు.. ఆయన అత్యంత గుర్తింపు పొందిన పాత్రల ఇమేజ్‌ను వెండితెరపైకి మళ్లీ తీసుకు రావటాఇనకి ఈచిత్రాన్ని రూపొందించాను.. 98ల్లో ఆయన సినిమాలు తెలుగులో నువ్వు వస్తావని, శుభాకాంక్షలుగా రీమేక్ అయ్యాయి.. ఆ తర్వాత మాస్ స్టార్ ఇమేజ్ సొంత చేసుకున్నాడు.. వారసుడులో ఆయన గతచిత్రాలను , ఆ తర్వాతి చిత్రాలను మిక్స్‌చేశాను.. పాటలు, డ్యాన్సులు, ఫైట్స్‌తో ప్యాకేజీగా డెలివరీచేశాం.. వారసుడుసినిమాలో తండ్రీకొడుకుల సెంటిమెంట్‌తో టచ్‌చేశాంటూ ప్రతి రోజూ నాకు కాల్స్ వస్తున్నాయి.. మా నాన్నగారు కూడ నన్ను హత్తుకున్నారు.. పొంగిపోయి భావోద్వేగానికి గురయ్యాను..కాగా 2020లో మహేష్‌బాబుగారితో సినిమా చేయాల్సి ఉంది. కొన్ని కారణాల వల్ల ముందుకు వెళ్లలేకపోయాను.. నా సినిమాలన్నింటికీ, అమ్మానాన్నలే సెంట్రిక్ లైన్‌గా ఉంటుంది.. వారసుడులోతండ్రీ కొడుకులు కాంపిటీటివ్‌గా ఉండాలని కోరుకుంటారు.. తల్లి నిజం, తండ్రి నమ్మకం.,.నేను దాన్నినమ్ముతాను.. నా సినిమాలులో ఆ పాయింట్‌ని రకరకాలుగా తెలియజేస్తూ ఉంటాను. నా దృష్టిలో కథే హీరోని వెతుక్కుంటూ వెళ్తుంది అని నమ్ముతాను.. మున్నా ప్రభాస్ కోసం వెతికింది.. బృందావనం తారక్‌ను వెతికింది.. అందువలన పెద్ద స్టార్స్ అవసరమయ్యే పెద్ద కాన్వాయ్ సినిమాలు తీయాలని నేను నమ్మలేకపోతున్నాను. నాసినిమాలో ప్రతి పాత్ర ఉండటానికి ఒక జస్టిఫైడ్ రీజన్ ఉంటుంది..

# తెలుగు ప్రేక్షకులకు 'బుట్టబొమ్మ' కొత్త అనుభూతి: అర్జున్‌దాస్

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న ఫీల్‌గుడ్‌రూరల్ డ్రామా బుట్టబొమ్మ.. సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య నిర్మాతలు..అవిక సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్‌దాస్ ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయంఅవుతున్నారు. జనవరి26న భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.. ఈ నేపథ్యంలోచిత్ర ప్రచార కార్యక్ర మాలు ఊపందుకున్నాయి.. తాజాగా నటుడు అర్జున్‌దాస్.. మీడియా తో మాట్లాడారు. ఆయనమాటల్లోనే.. పెరుమాళ్ తర్వాతచాలా కాలం ఎదరుచూశాను.. ఖైదీ, అంధఘూరం, మాస్టర్ సినిమాల నుంచి కెరీర్ ఊపందుకుంది..ముఖ్యంగా లోకేష్‌కనగరాజ్ సినిమాల్లో భాగం కావటం సంతోషంగాఉంది.. ఆయన వల్లే ఇంత గుర్తింపు వచ్చింది. సితార వంటి సంస్థలో బుట్టబొమ్మ సినిమాచేసే అవకాశం రావటొం చాలా ఆనందంగా ఉంది.. ఒకసారి నిర్మాత వంశీగారు ఫోన్‌చేసి ఈసినిమా గురించి చెప్పారు. ఆయన నాపైఎంతోనమ్మకం ఉంచి., ఈసినిమా కచ్చితంగా మీరే చేయాలని అన్నారు.. మరుసటి రోజు దర్శకుడు వచ్చి నన్ను కలిసి కథ, పాత్ర



గురించి వివరించారు.. ఆ తర్వాత నేను హైదరాబాద్‌కు వచ్చి వంశీగారిని కలిసి ఈసినిమాలో భాగం కావటం జరిగింది.. అప్పటి వరకు నేను వంశీగారిని కలవలేదు.. ఆ రోజే ఆయన్నిమొదటిసారి కలిశాను.. పిలిచి మరీ నాకు ఈ అవకాశం ఇచ్చారు. ఇందులో నా పాత్ర పేరు ఆర్‌కే . నాపాత్ర గురించి ఇంతకంటే ఎక్కువ చెప్ప లేను.. సినిమా చూశాక మీకే అర్ధమవుతుంది.. కొత్త అనుభూతిని ఇస్తుంది.. తెలుగు ప్రేక్షకుల నుంచి నాకు లభిస్తున్న ఆదరణ అసలు ఊహించలేదు.. తెలుగులో నటిస్తానని ఊహించలేదు.. నాకు తెలుగు సినిమాలో నటించే అవకాశం రావటం, డబ్బింగ్ సినిమాలతో నేను తెలుగు ప్రేక్షకు లకు ఇంతలా చేరువయ్యామని తెలియటం చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమాకోసం మొదటిసారి తెలుగులో డబ్బింగ్ చెబుతున్నాను.. నేను ఈసినిమా ఒప్పుకునే ముందే నిర్మాత వంశీగారు సొంతంగా డబ్బింగ్ చెప్పాలని షరతుపెట్టారు. మా నిర్మాతలు సినిమాకు కావాల్సినవన్నీ సమకూర్చారు. దర్శకుడు రమేష్ మీద నమ్మకం ఉంచి, ఆయనకు పూర్తిస్వేఛ్ఛ ఇచ్చారు.

# మేఘాలయలో అయిదుగురు ఎమ్మెల్యేల రాజీనామా

**సిల్లాంగ్, జనవరి 18:** అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో మేఘాలయలో అయిదుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. బుధవారం తమ రాజీనామాను గవర్నర్‌కు సమర్పించి యూనైటెడ్ డెమొక్రటిక్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. రాజీనామా చేసిన వారిలో కేబినెట్ మంత్రి హిల్ స్టేట్ పిపుల్ డెమొక్రటిక్ పార్టీ (హెచ్‌ఎస్‌పిడిపి) ఎమ్మెల్యే రెనిక్టన్ లింగ్‌డో టోంగ్‌కార్, తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే షిల్లాంగ్ పాలే,సస్పెండెడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మైరల్‌బోర్న్ సియోమ్, పిటి సాక్మీతో పాటు ఓ స్వతంత్ర ఎమ్మెల్యే ఉన్నారు. అయితే ఈ పరిణామంతో రాష్ట్రంలో కాంగ్రెస్, హెచ్‌ఎస్‌పిడిపి పార్టీలకు ఎమ్మెల్యేలు లేకుండా పోయారు. కాగా మేఘాలయలో ఈ మధ్య కాలంలో పార్టీ ఫిరాయింపులు అధికమయ్యాయి. ఇప్పటి వరకు దాదాపు 18 మంది శాసనసభ్యులు సంబంధిత పార్టీలకు రాజీనామాలు సమర్పించారు. ఇదిలా ఉండగా, మార్చి 15తో మేఘాలయ 11వ అసెంబ్లీ కాలం ముగియనుంది. ఈ క్రమంలో మూడు ఈశాన్య రాష్ట్రాలైన మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నిల సంఘం బుధవారం షెడ్యూల్ ప్రకటించనుంది. ఇక మేఘాలయ డెమొక్రటిక్ అలయెన్స్ పేరుతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో భాగమైన బిజెపి ఈ యేడాది అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఒంటరిగానే బరిలోకి దిగనున్నట్లు నేషనల్ పీపుల్స్ పార్టీ పే ర్కొంది. 60 అసెంబ్లీ స్థానాలున్న మేఘాలయలో మెజార్టీ మార్కును దాటగలమని ఆశాభావం వ్యక్తం చేసింది. కాగా 2018లో ఎన్‌సి పి (20), యుడిపి (8), పిడిఎఫ్ (4), హెచ్‌ఎస్ పిడిపి (2), బిజెపి (2), ఇద్దరు స్వతంత్ర ఎమ్మె ల్యేలతో కలిసి మొత్తం 39 సంకీర్ణ ప్రభు త్వం ఏర్పడింది. నేషనల్ పీపుల్స్ అధినేత కె. సంగ్మా సిఎంగా ఉన్నారు.



## కాంగ్రెస్‌కు మాజీమంత్రి మన్‌ప్రీత్‌సింగ్ రాజీనామా

## బిజెపిలో చేరిన సీనియర్ నేత

**చండీగఢ్, జనవరి 18:** పంజాబ్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ రాష్ట్ర మాజీ ఆర్థికమంత్రి మన్‌ప్రీత్‌సింగ్ బాదల్ బుధవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఆయన రాసిన లేఖలో తన రాజీనామాకు కారణాలను వివరించారు. ట్విట్టర్ ద్వారా పంపిన ఆ లేఖలో.. పార్టీలో వర్గపోరు తీవ్రంగా ఉన్నదని బాదల్ ఆరోపించారు. అనంతరం ఆయన బిజెపిలో చేరారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో బాదల్ ఆ పార్టీలో చేరారు. రాహుల్‌కు రాసిన లేఖలో పంజాబ్‌లోని కాంగ్రెస్ విభాగం పనితీరుపై బాదల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో ఓ కోటరీ పని చేస్తోందని, పార్టీ నేతల మధ్య విభేదాలను తగ్గించడానికి బదులుగా, ఈ కోటరీ పెద్దలు వర్గపోరును మరింత పెంచడానికి ప్రయత్నిస్తున్నారని బాదల్ ఆరోపించారు. పార్టీలో తాను తీవ్ర అవమానాలకు గురయ్యానని లేఖలో పేర్కొన్నారు. పంజాబ్ మాజీ సిఎం ప్రకాశ్‌సింగ్ బాదల్‌కు మన్‌ప్రీత్ సమీప బంధువు. రాహుల్ భారత్ జోడో యాత్రలో మన్‌ప్రీత్ పాల్గొనలేదు. పిసిసి చీఫ్ అమరిందర్‌సింగ్ రాజాతో విభేదాలే మన్‌ప్రీత్ పార్టీ మారడానికి కారణమైనట్లు భావిస్తున్నారు. మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో మన్‌ప్రీత్‌కిది నాలుగో పార్టీ.

# ఇండోనేసియాలో భారీ భూకంపం

**జకార్తా, జనవరి 18:** ఇండోనేషియాలోని తూర్పు ప్రాంతాల్లో బుధవారం భారీ భూకంపం సంభవించింది. అయితే ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలుస్తోంది. ఈ భూకంపం రిక్టర్ స్కేల్‌పై 6.1 తీవ్రతతో వచ్చింది. భూకంపం కేంద్రం సముద్రం కింద 147 కిలోమీటర్లు, గోరంటాలోకు దక్షిణ ఆగ్నేయంగా 65 కిలోమీటర్లు దూరంలో కేంద్రీకృతమైందని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఇది గోరంటాలో, ఉత్తర సులవేసి, ఉత్తర మలుకు, సెంట్రల్ సులవేసి ప్రావిన్సులలోని కొన్ని ప్రాంతాల్లో కంపించింది.



ఇండోనేషియా వాతవరణ శాస్త్రం, క్లైమాటాలజీ మరియు జియోఫిజిక్స్ ఏజెన్సీ ఎటువంటి సునామీ హెచ్చరికలు జారీచేయలేదు. ఇండోనేషియా, విస్తారమైన ద్వీపసమూహంగా ఉంది. ఈ దేశంలో 270 మిలియన్ల మందికిపైగా నివాసం ఉంటున్నారు. ఈ దేశం పసిఫిక్ బేసిన్ చుట్టూ భూకంప లోపాలతో కూడిన రింగ్ ఆఫ్ ఫైర్‌పై దాని స్థానం కారణంగా తరచుగా భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలకు గురవుతుంది. నవంబరు 21న పశ్చిమ జావాలో 5.6 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా కనీసం 331 మంది మరణించారు. సులవేసిలో 2018 భూకంపం, సునామీ కారణంగా 4,340 మంది మరణించిన తర్వాత ఇండోనేషియాలో ఇది అత్యంత ఘోరమైనది. 2004లో, అత్యంత శక్తివంతమైన హిందూ మహాసముద్ర భూకంపం ఒక డజను దేశాల్లో 2,30,000 మందికిపైగా మరణించిన సునామీని సృష్టించింది. వారిలో ఎక్కువ మంది ఇండోనేషియాలోని అచే ప్రావిన్స్‌లో ఉన్నారు. తాజాగా వచ్చిన భూకంపంలో స్వల్ప ఆస్తి నష్టం జరిగినట్లు స్థానిక మీడియా పేర్కొంది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొంది. ఇండోనేషియాలో భూకంపాలు కామన్ కాబట్టి అక్కడ ప్రజలు ఎప్పుడు అప్రమత్తతో ఉంటారు. అందుకే అక్కడ ప్రాణ నష్టం జరగలేదని తెలుస్తోంది.



# మళ్లీ మొదలైన తాలిబన్ల అకృత్యాలు

**కాందహార్, జనవరి 18:** తాలిబన్లు అఫ్గానిస్థాన్‌లో తమ అరాచక పాలనకు తెరలేపినట్లు కనిపిస్తోంది. దొంగతనం, చట్ట విర్ధు సంబంధాలు,సామాజిక కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారిని అతి దారుణంగా శిక్షిస్తున్నట్లు తెలుస్తోంది. కాందహార్‌లోని అహ్మద్ షాహి స్టేడియంలో తొమ్మిది మందిని బహిరంగంగా కొరడాతో కొట్టారు. స్థానిక అధికారులు, ప్రజల ముందే ఆ శిక్షలు అమలు చేశారని, 35 నుంచి 39 కొరడా దెబ్బలు కొట్టారని ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అఫ్గాన్ ప్రభుత్వంలో గతంలో విధాన సలహాదారుగా పనిచేసిన షబ్నమ్ నాసిమి మరో భయకానక విషయం వెల్లడించారు. దొంగతనం ఆరోపణపలై కాందహార్‌లోని ఫుట్‌బాల్ స్టేడియంలో ప్రజలందరి ముందు తాలిబన్లు నలుగురు వ్యక్తుల చేతుల్ని నరికేశారు. సరైన న్యాయ విచారణ జరపకుండా ప్రజలకు శిక్షణ విధిస్తున్నారు. ఇది మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుంది అని ఆమె ట్వీట్ చేశారు. అంతర్జాతీయంగా తాలిబన్ల కఠిన వైఖరిపై వ్యతిరేకత వ్యక్తం అవుతున్నప్పటికీ, వారు ఈ తరహా శిక్షలను అమలు చేస్తున్నారు. తమ గత పాలనను తిరిగి తీసుకువచ్చి, ప్రజలను తీవ్ర ఆందోళనలోకి నెట్టేశారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. చరిత్ర మళ్లీ పునరావృతమవుతోంది. 1990ల్లో వలే తాలిబన్లు బహిరంగ శిక్షలను విధించడం ప్రారంభించారు అని అఫ్గాన్ పాత్రికేయుడు ఒకరు ట్వీట్ చేశారు.

## తమిళనాడు పేరు మార్చాలని సూచించలేదు

### వివరణ ఇచ్చిన గవర్నర్ ఆర్‌ఎన్ రవి

**చెన్నై, జనవరి 18:** తమిళనాడు వర్సెస్ తమిళగం వివాదంపై ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి వెనక్కి తగ్గారు. తన మాటల్ని కొందరు వక్రీకరించారంటూ వివరణ ఇచ్చారు. తమిళనాడు పేరు విషయంలో ఇటీవల గవర్నర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే.



గవర్నర్ రవికి వ్యతిరేకంగా క్విట్ తమిళనాడు, గెట్ ఔట్ రవి అంటూ ఆ రాష్ట్రంలో నిరసనలు పెద్ద ఎత్తున జరిగాయి. దాంతో, గవర్నర్ రవి బుధవారం వివరణ ఇచ్చారు. తాను తమిళనాడుకు వ్యతిరేకం కాదని, తమిళనాడు పేరు మార్చాలని తాను సూచించలేదని, కొందరు తన మాటల్ని వక్రీకరించారని అన్నారు. కాశీకీ, తమిళులకూ చారిత్రకంగా, సాంస్కృతికంగా బంధం ఉన్నదని, దాని గురించి చెబుతూ తాను తమిళగం అనే పదం సముచితమైనదని చెప్పేందుకు ప్రయత్నించానని అన్నారు. తమిళనాడు అంటే తమిళుల దేశమని, తమిళగం అంటే తమిళుల ఇల్లు అని ఆయన అన్నారు. దేశం మొత్తానికి తమిళనాడు వర్తించదని.. అయితే, అది అలవాటుగా మారిందని అన్నారు.

## ఎలక్టోరల్ బాండ్స్ విరాళాల్లో 57 శాతం బిజెపి ఖాతాలోకే

### ఐదేళ్లలో రూ.5270 కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 18:** ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో రాజకీయ పార్టీలకు అందే విరాళాల్లో బిజెపి ఒక్కటే సగానికిపైగా తన ఖాతాల్లో వేసుకుంది. 2018 నుంచి 2022 వరకు దేశంలోని ఆయా కంపెనీలు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రాజకీయ పార్టీలకు అందించిన విరాళాల మొత్తం రూ.9208 కోట్లు కాగా, అందులో బిజెపి వాటా రూ.5270 కోట్లు. అంటే..57 శాతం ఎలక్టోరల్ బాండ్ల విరాళాలు ఒక్క బిజెపి ఖాతాలోకే వెళ్లాయని అర్థం. ఇక అదే కాలంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు అందిన విరాళాల మొత్తం రూ.964 కోట్లు, అంటే..మొత్తం విరాళాల్లో కాంగ్రెస్‌కు అందింది 10 శాతం మాత్రమే. పశ్చిమబెంగాల్‌లో అధికారంలో ఉన్న టిఎంసికి అందిన విరాళాల మొత్తం రూ.764 కోట్లు. ఇక సంవత్సరాల వారీగా చూస్తే బిజెపికి అత్యధికంగా 2020 మార్చి వరకు ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.2555 కోట్లు అందాయి. 2018లో రూ.210 కోట్లు, 2019లో రూ.1450 కోట్లు, 2021లో రూ.22.38 కోట్లు, 2022లో రూ.1033 కోట్లు బిజెపి అందాయి.

## ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే త్రిపురలో ఘర్షణలు, గాయపడ్డ కాంగ్రెస్ నేత

**అగర్తలా, జనవరి 18:** త్రిపురలో హింసాత్మక ఘర్షణలు జరిగాయి. త్రిపుర అసెంబ్లీకి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అరగంటకే కాంగ్రెస్, బిజెపి మద్దతుదారుల మధ్య మజ్లిస్‌పూర్ నియోజకవర్గంలోని రనిర్ బజార్ మోహన్‌పూర్‌లో గొడవలు చెలరేగాయి. ఈ గొడవల్లో కాంగ్రెస్ నేత డాక్టర్ అజయ్‌కుమార్ గాయపడ్డారు. తమ పార్టీ కార్యకర్తలు పలువురు గాయపడ్డారని, వారంతా రనిర్‌బజార్ పోలీస్ స్టేషన్‌లోనే ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే సుదీప్‌రాయ్ బర్మన్ తెలిపారు. బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆ పాంతంలో ఉండటంతో క్షతగాత్రులు ఆస్పత్రులకు వెళ్లలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన అన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడి వెనుక ఓ మంత్రి ప్రమేయం ఉన్నదని ఆయన ఆరోపించారు. మజ్లిస్‌పూర్ నియోజకవర్గంతోపాటు ఐదు నియోజకవర్గాల్లో ఎన్నికలను ప్రత్యేకంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.




## నేటి నుంచి పాట్నా హంసఫర్ ప్యాంట్రీ కార్ బోగీ

**గుంతకల్లు రైల్వే, జనవరి 18 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా పాట్నా-బెంగుళూరు-కృష్ణరాజపురం-పాట్నాల మధ్య తిరిగే నెంబర్ 22353/53 హంసఫర్ వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకరార్యర్థం అదనంగా ప్యాంట్రీకారు బోగి నుంచి ఏర్పాటుచేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

పాట్నా నుంచి బెంగుళూరు కృష్ణరాజపురంకు ఈ నెల 19న గురువారం నుంచి బయల్దేరే నెంబర్ 22353 హంసఫర్ వీక్లీ సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు, అలాగే బెంగుళూరు కృష్ణరాజపురం నుంచి పాట్నా వెళ్లే నెంబర్ 22354 హంసఫర్ వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 22 ఆదివారం నుంచి ఎంట్రీ కార్ సేవలు ప్రయాణికులకు అందుబాటులో ఉంటా యన్నారు.



# మేం బలమైన భాగస్వాములం

### మాల్దీవుల పర్యటనలో విదేశాంగమంత్రి జైశంకర్

**మాలే, జనవరి 18 :** భారత్, మాల్దీవులు మంచి పొరుగు దేశాలు, బలమైన భాగస్వాములని విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. రెండు దేశాలకు ఈ ప్రాంతంలో శాంతి, భద్రతలు నెలకొలపడం పట్ల బాధ్యత ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. మూడురోజుల పర్యటనలో భాగంగా జైశంకర్ బుధవారం మాల్దీవులకు చేరుకున్నారు. అక్కడి నుంచి ఆయన శ్రీలంక వెళ్లనున్నారు. మాల్దీవుల విదేశాంగమంత్రి అబ్దుల్లా షాహిద్‌తో జైశంకర్ సమావేశమయ్యారు. ద్వైపాక్షిక భాగస్వామ్యం ప్రత్యేకించి అభివృద్ధి సహకారం, ఇరు దే శాల ప్రజ ల మధ్య సం బం ధాలను పెంపొందించడంలాంటి అంశాలపై వారిరువురూ చర్చించారు. సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. 'మేం మంచి పొరుగువారం.

మేం బలమైన భాగస్వాములం. మేం పరస్పరం అభివృద్ధి, ప్రగతి కోసం పెట్టుబడులు పెట్టాం. అయినా, మాకు ఈ ప్రాంత శాంతి, భద్రతలపై సంయుక్త బాధ్యత ఉన్నద్ది అని జైశంకర్ అన్నారు.

మాల్దీవుల అవసరాలను తీర్చడం కోసం భారత్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జైశంకర్ అన్నారు. మాల్దీవుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలో నెలకొన్న ఉద్రిక్తతల్ని తగ్గించడం కోసం తాము ఉమ్మడిగా పని చేస్తామని జైశంకర్ పేర్కొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 138, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,81,371

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 138 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46, 81,371కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,48,645మంది కోలుకోగా 1998మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,728కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,978కి చేరగా,79,88,421 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,272కి చేరింది. అందులో 67,56,419మంది కోలుకున్నారు. 71, 570 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,553 చేరింది. అందులో 40, 32,141మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,578కి చేరింది. అందులో 35,56,474 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలైన సిస్టర్ ఆండ్రే కన్నుమూత

**ప్యారీస్, జనవరి 18:** ప్రపంచంలో సుదీర్ఘకాలం జీవించి ఉన్న మహిళగా రికార్డుల్లోకి ఎక్కిన ఫ్రెంచ్ మహిళ సిస్టర్ అండ్రే మంగళవారం కన్నుమూశారు. ఆమె వయసు 118 సంవత్సరాలు. అండ్రే అసలు పేరు లూసిలి రాండన్, టౌలన్‌లోని తన నర్సింగ్ హోమ్‌లో రాండన్ మంగళవారం నిద్రలోనే చనిపోయారని హోమ్ అధికార ప్రతినిధి చెప్పారు. మొదటి ప్రపంచ యుద్ధానికి దశాబ్దం ముందు అంటే 1904 ఫిబ్రవరి 11న ఫ్రాన్స్‌లోని అలెస్ నగరంలో జన్మించిన అండ్రే, క్రైస్తవ సన్యాసిగా మారి తన జీవితాన్ని జీసస్ సేవకు అంకితం చేశారు. అండ్రే ఇప్పటి వరకు మార్సెల్లీ సిటీలోని ఓ నర్సింగ్ హోమ్‌లో ఉన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కాలం జీవిస్తున్న మహిళగా రికార్డుల్లోకి ఎక్కిన అండ్రే, మంగళవారం మరణించడం బాధాకరమని నర్సింగ్ హోమ్ ప్రతినిధి చెప్పారు. 'సిస్టర్ అండ్రే మృతి బాధాకరమే..అయినా, స్వర్గంలోని తన సోదరుడిని కలుసుకోవాలన్న అండ్రే కోరిక నెరవేరింది' అంటూ నర్సింగ్ హోమ్ సంతాప ప్రకటన విడుదల చేసింది.

# ఓ డీల్ కోసం నాకు లంచం ఆశ చూపారు

## ఢిల్లీ అసెంబ్లీలో లంచం డబ్బు ప్రదర్శించిన ఆప్ ఎమ్మెల్యే

**న్యూఢిల్లీ, జనవరి 18:** ఢిల్లీ అసెంబ్లీలో బుధవారం అనూహ్య సంఘటన జరిగింది. అక్రమాలను బయటపెట్టకుండా ఉండేలా తనకు లంచం ఇచ్చేందుకు యత్నించారంటూ ఆరోపించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే మహేందర్ గోయల్..ఆ డబ్బులను శాసనసభలో చూపించారు. ఈ లంచం ఘటనపై తాను ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు. తనకిపుడు ప్రాణహాని ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో గోయల్ దీనిపై మాట్లాడుతూ..రోహిణి జిల్లాలోని డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ ఆస్పత్రిలో తాత్కాలిక సిబ్బంది నియామకాల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ నియామకాల ప్రక్రియను ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు అప్పగించారని, ఆ కాంట్రాక్టర్ ఉద్యోగుల నుంచి డబ్బులు తీసుకుంటున్నారని గోయల్ తెలిపారు. దీనిపై తాను డిసిపి, చీఫ్ సెక్రటరీ, లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదు చేశానని తెలిపారు. దాంతో, ఆ కాంట్రాక్టర్ తనతో డీల్ కోసం ప్రయత్నించి లంచం ఇవ్వజూపారని తెలిపారు. ఆ లంచం డబ్బులు ఇవేనంటూ ఓ సంచిలో నుంచి తీసి శాసనసభ్యులకు చూపించారు. దీనిపై తాను మాట్లాడకుండా ఉండేందుకు కొందరు శక్తిమంతమైన వ్యక్తులు తనను బెదిరిస్తున్నారని గోయల్ తెలిపారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని, తనకు రక్షణ కావాలని ఆయన కోరారు. అయితే, తాను బెదిరింపులకు భయపడనని, ఆ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన స్పీకర్..ఇది చాలా తీవ్రమైన విషయం. దీనిపై తగిన చర్యలు తీసుకోవాల్లి అని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పాక్‌కు షాక్ ఇచ్చేందుకు అమెరికా ఏర్పాట్లు!

**వాషింగ్టన్, జనవరి 18:** ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌కు అమెరికా కాంగ్రెస్ గట్టి షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఇప్పటి వరకు పాక్‌కు ఇచ్చిన'నాటోయేతర పెద్ద మిత్రుడి' హోదాను తొలగించేందుకు



ప్రతినిధుల సభలో ప్రతిపాదనను ప్రవేశపెట్టారు. ఈ మేరకు అరిజోనా డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ సభ్యుడు ఆండీ డిగ్స్ హెచ్‌ఆర్80 బిల్లును ప్రతిపాదించారు. ఇది అధ్యక్షుడి సంతకానికి వెళ్లడానికి ముందే సెనెట్, ప్రతినిధుల సభ ఆమోదం పొందాల్సి ఉంది. అధ్యక్షుడి ఆమోద ముద్రపడ్డాక దీనిని విదేశీ వ్యవహారాల కమిటీకి పంపి చర్యలు తీసుకొంటారు. ఉగ్రవాదానికి ఆశ్రయం ఇవ్వడం ప్రభుత్వ విధానంగా పెట్టుకొన్న పాక్‌పై అమెరికాలో చట్టసభ సభ్యుల్లో ఉన్న ఆగ్రహాన్ని ఈ బిల్లు ప్రతిబింబిస్తోంది. ఒకవేళ పాక్‌కు'నాటోయేతర పెద్ద మిత్రుడి' హోదాను అధ్యక్షుడు జోబైడెన్ కొనసాగించాలంటే ఓ ధ్రువీకరణ జారీచేయాల్సి ఉంటుంది. హక్కానీ నెట్‌వర్క్ అణచివేతకు పాక్ చర్యలు తీసుకుంటోందని దీనిలో అధ్యక్షుడు చెప్పాల్సి ఉంటుంది. ఆ దేశ భూభాగాన్ని హక్కానీ వాడుకోకుండా పాక్ చర్యలు తీసుకోవడంలో నిబద్ధత ప్రదర్శించాల్సి ఉంటుంది. ఈ రెండు నిబంధనలను పాటించాలని బిల్లులో కోరారు. దీంతోపాటు అఫ్గానిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని అణచివేయడానికి కూడా పాకిస్థాన్ చురుగ్గా సమన్వయం చేస్తున్నట్లు బైడెన్ ధ్రువీకరణ ఇవ్వాల్సి ఉంటుంది. వాస్తవానికి హక్కానీ నెట్‌వర్క్ పాక్ ఐఎస్‌ఐకు అత్యంత కీలకమైన ఉగ్రసంస్థ. నాటోలో సభ్యత్వం లేని దేశాలతో అమెరికా సైనిక దళాలు కలిసి పనిచేస్తుంటే ఈ హోదాను ఇస్తుంటారు.

ఈ హోదా దక్కిన దేశాలకు పలు రకాలైన సైనిక, ఆర్థిక సహాయాలను అమెరికా అందచేస్తుంది. అమెరికా 19 దేశాలకు ఈ హోదాను ఇచ్చింది. ఈ దేశాలతో కలిసి సమష్టిగా రక్షణ రంగ ప్రాజెక్టులను చేపడుతుంది. కీలకమైన ఆయుధ వ్యవస్థలను వీటికి అమ్మకం లేదా లీజుకు ఇవ్వడం, శిక్షణ వంటివి అందచేస్తుంది.

# సరకు రవాణా ద్వారా 10 వేల కోట్లు రాబడి దాటిన దక్షిణ మధ్య రైల్వే

### కేవలం 9 నెలలు 16 రోజుల వ్యవధిలోనే చరిత్రలోనే అత్యంత వేగవంతంగా సాధించింది

**గుంతకల్లు రైల్వే, జనవరి 18 ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సరుకు రావాణా కార్యకలాపాల ద్వారా దక్షిణమధ్య రైల్వే జోన్ రూ.10వేలకోట్ల రాబడిని నమోదు చేయడం ద్వారా మరోమైలురాయిని చేరుకున్నాయి. ఈ ప్రగతిని కేవలం 9 నెలల 16 రోజుల్లో చేరుకోవడం జరిగింది. ఇది జోన్‌ప్రారంభమైనప్పటి నుంచి అత్యంత వేగవంతమైనది. అంతకు ముందు అనగా 9 మార్చి 2019న 343 రోజులలో 10వేల కోట్లు సరుకు రావాణా రాబడిని సాధించింది. సరుకు రవాణా విభాగం నిరంతరం కృషి చేయడం మూలాన కొన్ని రోజుల క్రితం దక్షిణ మధ్య రైల్వే 100 మిలియన్ టన్నుల లోడింగ్ మార్కును దాటింది. సదరు రవాణా యొక్క ఒరవడి ఆశాజనకంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి అత్యధిక సరుకు రవాణా లోడింగ్‌ను చేరుకోవడానికి దక్షిణ మధ్య రైల్వే బృందం నిరంతరం కృషి చేస్తోంది. కొత్తగా సరుకు రవాణాను ఆకర్షించడానికి, ఇతర రవాణా మార్గాలకు మళ్లించబడిన రవాణాను పునరుద్ధరించడానికి జోన్ వ్యాపార అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన యూనిట్లు ద్వారా అలాగే ఆపరేటింగ్ యూనిట్లు, కమర్షియల్ అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నాయి. సరుకు రవాణా వినియోగదారులతో అధికారులు అవిశ్రాంతంగా శ్రమిస్తూ సరుకు రవాణా వినియోగ దారులకు అందిస్తున్న పాలసీ, /విధానాలను, కార్యక్రమాలు, ప్రోత్సాహకాలను వారికి వివరిస్తున్నారు. ఈ ప్రయత్నాలన్నింటి మూలాన సరుకు రావాణా విభాగంలో అన్ని ప్రక్రియల్లో వృద్ధికి దారి తీశాయి. సరుకు లోడింగ్‌లోప్రధాన వస్తువు బొగ్గు, మొత్తం లోడింగ్‌లో 50 శాతం కంటే ఎక్కువ దోహదపడుతుండగా, సిమెంట్ 26శాతం లోడింగ్‌కు దోహదం చేస్తుంది. లోడింగ్‌లో దాదాపు 11 శాతం ఆహార ధాన్యాలు, ఎరువులతో కలిపి లోడింగ్ సమకూర్చుతుండగా మిగిలిన ఇతర వస్తువుల ద్వారా లోడింగ్ చేయబడుతుంది. దక్షిణ మధ్య రైల్వేకు ప్రధాన సరుకు రవాణాదారు సింగరేణి కాలరీస్, దీని వల్ల థర్మల్ పవర్‌ప్లాంట్లు, సిమెంట్‌ప్లాంట్‌లకు బొగ్గును రవాణా జరుగుతుంది. కోవిడ్ లాక్‌డౌన్ నుంచి ఆహార ధాన్యాలు, ఎరువుల లోడ్ గణనీయంగా పెరిగింది. దేశ వ్యాప్తంగా ఆహార సరఫరా గొలుసును సమతుల్యం చేయడంలో సహాయ పడుతుంది. సరుకు రావాణా విభాగంలో రూ.10వేలకోట్ల రాబడిని సాధించినందుకు, దక్షిణ మధ్య రైల్వే ఆపరేటింగ్, కమర్షియల్ విభాగాల బృందాన్ని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్



అరుణ్‌కుమార్‌జైన్ అభినందించారు. రైల్వేలో సరుకు రవాణాకు ప్రాధాన్య మార్గంగా మార్చడంతోపాటు అదే స్థితిని కొనసాగించాలని బృందానికి సూచించారు. సరుకు రవాణా జరుగుతున్న తీరు, అలాగే ఆ విభాగంలో కొత్త పుంతలు తొక్కేందుకు జోన్‌ను సిద్ధం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జోన్‌లో సరుకు రావాణా జరుగుతున్న తీరు, ఆ విభాగంలోకొత్త శిఖరాలను అధిరోహించేందుకు సిద్దంగా ఉందని పేర్కొన్నారు.

# స్విమ్మింగ్ పోటీల్లో విజయభేరి మోగించిన ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు



**జగ్గయ్యపేట, జనవరి 18, ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన స్విమ్మర్లకు మధిర స్విమ్మర్స్‌క్లబ్ ప్రతినిధులు ఎన్టిఆర్ 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం మధిర చెరువులో నిర్వహించిన ఈతల పోటీల్లో తలపడిన జగ్గయ్యపేట స్విమ్మర్లు పలు విభాగాల్లో పతకాలు సాధించి విజయభేరి మోగించారు. ఖమ్మం జిల్లా మధిర స్విమ్మర్స్‌క్లబ్ ప్రతినిధుల ఆహ్వానంపై ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు 12 మంది, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ నుండి ముగ్గురు మొత్తం 15 మంది ఈపోటీల్లో పాల్గొని సత్తా ప్రదర్శించారు. 56 నుండి 70 సంవత్సరాల విభాగంలో ప్రథమ స్థానాన్ని గంజి మోహన్‌బాబు, ద్వితీయ స్థానాన్ని చిట్యాల మోహన్‌రావు, 41 నుండి 55 ఏండ్ల విభాగంలో అడ్డగోట్టం రమేష్‌బాబు ప్రథమ స్థానాన్ని, కొండూరు యలమందరావు ద్వితీయ స్థానాన్ని, షేక్ నాగుల్‌మీరా తృతీయ స్థానాన్ని, 26 నుండి 40 ఏండ్ల విభాగంలో తాళ్ళ హరి ప్రథమ స్థానాన్ని, యంద్రాతి రామారావు ద్వితీయ స్థానాన్ని, చెరుకూరి రమేష్ తృతీయస్థానాన్ని, 10 నుండి 15 ఏండ్ల విభాగంలో (జూనియర్స్) ప్రోత్సాహక బహుమతులను ఎంటిఎం చరణ్‌తేజ, షేక్ రోస్‌ఫీరా, షేక్ గౌస్ అహ్మద్ నగదు బహుమతులు సాధించారు.

విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.5,116లు, ద్వితీయ బహుమతిగా రూ.4,116లు, తృతీయ బహుమతిగా రూ.3,116లను డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, చెరుకూరి కృష్ణారావు, వేమూరి సునీల్ చేతుల మీదుగా నిర్వాహకులు అందజేశారు. ఈసందర్భంగా డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, అసోసియేషన్ అధ్యక్షులు మండదపు శ్రీనివాసరావు, టీమ్ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, ప్రతినిధులు రామకేశవులు, ఏనుగుల సీతరావమ్మ, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, గౌరవాధ్యక్షులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు, స్విమ్మర్స్ కో-కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు జివి మహేష్, అధ్యక్షులు పి పాండురంగారావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# టిఆర్ఎస్ పేరుతో వెలగబెట్టింది, బిఆర్ఎస్ పేరుతో వెలగ పెట్టేది లేదు

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, జనవరి 18 ప్రభాతవార్త:** తెలంగాణలో టిఆర్ఎస్ పేరుతో వెల గబెట్టింది లేదు, ఇప్పుడు బిఆర్ఎస్‌పేరుతో వెలగ పెట్టేది లేదని బిజెపి జాతీ య ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. తెలంగాణ సిఎం కెసిఆర్ ఢిల్లీకి పోవడం కాదు, గల్లీలో కూడా ఉండకుండా తెలంగాణ ప్రజలు చేస్తార న్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నెల జీతం ఇవ్వలేని తెలంగాణ ముఖ్యమంత్రి, దేశాన్ని పాలిస్తాను అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి మాటలు అంత సీరియస్‌గా తీసుకోవాల్సి న అవసరం లేదన్నారు. తెలంగాణ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వలేని, చేతగాని ముఖ్యమంత్రి దేశాన్ని ఉద్ధరిస్తాడంటా అన్నారు. టిఆర్ఎస్ పేరుతో వెలగపెట్టింది లేదు, బిఆర్ఎస్ పేరుతో వెలగపెట్టేది లేదన్నారు. ఏమీ మాట్లాడాలో అర్థంకాక సమయం అయిపోయిందా? హెలికాప్టర్‌తో పెద్ద సమస్య అని ప్రసంగం మధ్యలో అనడం, ముఖ్యమంత్రి కేవలం ప్రజల దృష్టి మళ్లించడానికి తప్ప మరొకటి కాదన్నారు. ఉచిత విద్యుత్ తెలంగాణాకే దిక్కు లేదు, దేశమంతా ఇస్తాడటా అన్నారు. బిజెపి నాయకులు రాష్ట్రానికి వచ్చి ప్రసంగిస్తే, కేంద్రం నుంచి వచ్చి హిందీలో లొడలొడ మాట్లాడతారని విమర్శించిన కెసిఆర్, ఇవాళ వచ్చిన నాయకులు ఏ భాషలో మాట్లాడారో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు.

# చంద్రబాబుకు అధికార దాహం పవన్ కళ్యాణ్‌కు ధన దాహం

## ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శ

**తాడేపల్లిగూడెం,జనవరి18,ప్రభాతవార్త** చంద్రబాబుది అధికారం దాహం అయితే పవన్ కళ్యాణ్ ది ధన దాహమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలందరూ జగనన్న సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉంటే అది ప్రతిపక్ష తెలుగు దేశం, జనసేన పార్టీలకు, ఆ పార్టీల అధినేతలకు కనిపించడం లేదన్నారు. చంద్రబాబును ముఖ్య మంత్రిని చేయడానికి పవన్ కళ్యాణ్ పని చేస్తు న్నారన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ ను అడ్డం పెట్టుకుని కాపుల ఓట్లు కొల్ల గొట్టాలని చంద్రబాబు కుట్ర పన్ను తున్నారని ధ్వజమెత్తారు. గడప గడపకు వెళుతుంటే ప్రతీ ఇంటిలోను వైకాపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో సంతోషం కనిపిస్తోందన్నారు. గతంలో ఏ పార్టీ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేసి మా ఖాతాలలో ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు వేయలేదని ప్రజలే స్వయంగా చెబుతున్నారన్నారు. తెలుగుదేశం, జనసేన లు మాత్రం పరస్పరం ప్రయోజనాల కోసం పని చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు సంతోషంగా ఉంటే చూసి ఓర్వలేకపోతున్న ఈ రెండు పార్టీలకు జనం వచ్చే ఎన్నికల్లో మరోసారి తగిన గుణపాఠం చెబుతారని మంత్రి కొట్టు సత్యనారాయణ హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎమ్పీపీ పొనుకుమాటి శేషులత, కడియద్ద సర్పంచ్, ఎమ్పీటీసీ, మండల వైకాపా అధ్యక్షుడు, కొమ్ముగూడెం సొసైటీ ఛైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, ఎమ్పీడీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



కడియద్దలో గడప గడపకు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

# అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి జాతర

## తోపుదుర్తి విందుకు భారీగా జనం - జనసంద్రమైన తోపుదుర్తి

## -హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పి చైర్మన్, మేయర్ ఇతర ప్రజా ప్రతినిధులు



**అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలంలోని తోపుదుర్తి గ్రామంలో బుధవారం పెద్దమ్మతల్లి ఊరుదేవర అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ వందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. వేలాది మంది తరి రావడంతో తోపుదుర్తి గ్రామం జనసంద్రమైంది. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తిచంద్రశేఖర్‌రెడ్డి, ఇతరకుటుంబ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగలేదు. వేల సంఖ్యలో కార్లు, జీపులు, బైకులు వచ్చినా ఎక్కడికక్కడే పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. ఉదయం 9:30 గంటల నుంచే భోజనాలు ప్రారంభమయ్యాయి. మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ, పుట్టపర్తి శ్రీధర్‌రెడ్డి, కదిరి సిద్దారెడ్డి, తాడిపత్రి పెద్దారెడ్డి, గుంతకల్లు వెంకటరామిరెడ్డి, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, ఎమ్మెల్సీలు ఇక్బాల్, శివరామిరెడ్డి, ఎస్పీ పక్కీరప్ప, వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పరిషత్ చైర్మన్‌బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, అహుడీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, ఉర్దూ అకాడమీ చైర్మన్ అహ్మద్ ఏపి ఆగ్రో చైర్మన్ నవీన్‌నిశ్చల్, వైకాపా నాయకులు మీసాల రంయగ్య, ధనుంజయ యాదవ్‌లతోపాటు డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, తహశీల్దారులు, ఎంపిడిఓలు ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు. అలాగే రాప్తాడు నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో పాటు జిల్లాలో జిల్లా వ్యాప్తంగా పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రజల ముందుకు

## వైఎస్సార్సీ పాలన పోవాలి - సైకిల్ ప్రభుత్వం రావాలి

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**మంగళగిరి, జనవరి 18, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ ఆశయ సాధనకోసం ప్రజల ముందుకు వస్తున్నానని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.యువగళం పేరుతో ఈనెల 27నుంచి పాదయాత్ర నిర్వహిస్తామని వెల్లడించారు.అబద్దాల సీఎం జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు కలసికట్టుగా పనిచేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.అబదా ్ధనికి ప్యాంటు షర్టు వేస్తే జగన్మోహనరెడ్డిలా ఉంటుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదరి ్శ నారా లోకేష్ సీఎం తీరుపై మండిపడ్డారు.మంగళగిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ కాండ్రు శ్రీనివాసరావుతోపాటు న్యాయవాది కొమ్మారెడ్డి వీరరాఘవరెడ్డి,రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగులు నూతలపాటి నంబూద్రిపాద్,తిరువీధుల నరసింహామూర్తి పార్టీలోచేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.బుధవారం ఈద్గా ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ దేశానికి అభివృద్ధి, సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగువారిని మద్రాసీలు అనేవారని టిడిపి ఆవిర్భావం తర్వాత తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన ఘనత వహించిన ఎన్టీఆర్ వారసునిగా ఈరోజు తెలుగుదేశం పార్టీలో భాగస్వామిని కావడం తన అదృష్టమన్నారు. పార్టీలోనికి కాండ్రు శ్రీనివాసరావుకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నానన్నారు.కాండ్రు శ్రీనివాసరావు వైఎస్సార్ మనిషని,జగన్ అధికారంలోనికి వచ్చిన తర్వాత శ్రీనివాసరావులాగే వైఎస్ అభిమానులు అందర్ని వైసీపీ నుంచి తరిమేస్తున్నారని ఆరోపించారు.తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు,నాయకులను గౌరవంగా పలకరిస్తామని.ఒక కార్యకర్తకు ఇబ్బంది వస్తే పార్టీ మొత్తం అండగా నిలిచే పార్టీ టిడిపి అని పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి వివిధ బడ్జెట్లలో సీఎం జగన్‌రెడ్డి ఇస్తున్నట్లు ప్రకటించిన రూ. 2600 కోట్లలో ఒక్క రూపాయి అయినా ఖర్చుచేశారా అని ఎమ్మెల్యేని నిలదీశారు. నేనువస్తే ఇళ్ళు పడగొడతానని ప్రచారం చేసిన కరకట్ట కమల్ ప్రతిఊరిలో ఇళ్ళు ఎందుకు కూలగొడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఓడి పోయినా నియోజక వర్గాన్ని వదిలి పెట్టలేదని,13సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా నని చెప్పారు.అన్నా క్యాంటిన్లతోఆకలి తీర్చానని,ఎన్టీఆర్ సంజీవని పేరుతలో ప్రజలకు వైద్యం అందిస్తున్నామని స్త్రీశక్తి పథకం కింద మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించామని యువ కార్యక్రమంలో భాగంగా యువతకు శిక్షణిచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని తెలిపారు. జనవరి 27నుంచి 400రోజుల పాటు 4వేల కిలోమీటర్లు యువగళం పేరుతో రాష్ట్రంలో పాదయాత్రకు వెళుతున్నా నన్నారు. నేను ఎక్కడ ఉన్నా నా మనసు ్స మంగళగిరిపైనే ఉంటుందని, ఎవరికి ఏ సాయం కావాలన్నా వారికి అందుతుందని భరోసా ఇచ్చారు.39సంవత్సరాలు నన్ను ఆశీర్వదించండి...దీవించండి.. వచ్చే ఎన్నికల్లో నన్ను గెలిపించండి,రాష్ట్రం మొత్తం మంగళగిరి వైపు చూసేలా చేస్తానని హామీ ఇచ్చారు.టిడిపిలో చేరిన వారిలో వైసీపీకి చెందిన మంగళగిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ కాండ్రు శ్రీనివాసరావు,న్యాయవాది కొమ్మారెడ్డి వీర రాఘవరెడ్డి,రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగులు నూతలపాటి నంబూద్రిపాద్,తిరువీధుల నరసింహామూర్తి ఉన్నారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్,పోతినేని శ్రీనివాస్,నందం అబద్దయ్య జయసత్య,ఆరుద్ర భూలక్ష్మి,దానబోయిన సుందరరావు యాదవ్,ఎస్‌కె రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయంలో జీడిమామిడి సాగు పరిశోధనలపై జాతీయ సదస్సు

## - 14 రాష్ట్రాల నుంచి శాస్త్రవేత్తలు రాక

## - ఏర్పాట్లు పూర్తి : వైస్ ఛాన్సలర్ జానకిరామ్

**తాడేపల్లిగూడెం,జనవరి18,ప్రభాతవార్త:** భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్) పరిధిలో జాతీయ స్థాయిలో జీడిమామిడి సాగు అభివృద్ధి పై అఃల భారత పరిశోధన సమన్వయ పథకం (ఎ.ఐ.సి.ఆర్.పి.) క్రింద ఈ నెల 19,20,21 తేదీలలో మూడు రోజులు పాటు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం లోని డాక్టర్ వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయం లోని ఉద్యాన పరిశోధనా స్థానంలో వార్షిక సమావేశం జరగనుంది. అత్యంత గిరాకీ ఉన్న వాణిజ్య పంట జీడిమామిడి. భారతదేశం జీడిమామిడి సాగు విస్తీర్ణం, ముడిగింజల ఉత్పత్తిలో ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశంలో జీడిగింజలు ఉత్పత్తిలో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉంది. తెలుగు రాష్ట్రాలలో సైతం జీడి మామిడి సాగును రైతులు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం పరిధిలోని బాపట్ల జీడిమామిడి పరిశోధన స్థానం 1955 నుంచి ఆరు దశాబ్దాలుగా జీడి మామిడి రైతులకు సేవలందిస్తోంది. ఈ పరిశోధనా స్థానం ఇప్పటివరకు 10 మేలైన జీడి మామిడి రకాలను రూపొందించడమే కాకుండా మేలైన యాజమాన్య పద్ధతులను కూడా అభివృద్ధి చేసి రైతులకు సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ముఖ్యంగా ఇక్కడి నుండి విడుదల చేసిన రకాలలో బిపిపి 8, బిపిపి 9 అధిక దిగుబడి ఇచ్చే రకాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఒరిస్సా, పశ్చిమబెంగాల్, చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాలలో కూడా పేరుగాంచింది. ఈ పరిశోధన స్థానం ఏటా లక్ష వరకు ఎంపిక చేసిన రకాలంటూ మొక్కలను తయారుచేసి రైతులకు సరఫరా చేస్తోంది. అదే విధంగా జీడిమామిడి సాగులో రైతులకు సాంకేతిక సలహాలు అయినటువంటి మొక్కలు నాటడం, కత్తిరింపులు, ఎరువులు యాజమాన్యం, చీడపీడల నివారణలపై రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు అందజేయడమే కాకుండా రైతులకు శిక్షణ కార్యక్రమాలు ద్వారా సాగు విధానలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ పరిశోదన స్థానం అఃల భారత జీడిమామిడి సమన్వయ పథకంలో భాగంగా పరిశోధనల సాగిస్తోంది. కర్ణాటక లోని పుత్తూరులో ఉన్న అఃల భారత సమన్వయ జీడిమామిడి పరిశోధన పథకం ప్రతీ ఏటా నిర్వహించే వార్షిక సమావేశం నిర్వహణను ఈ ఏడాది డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం పరిధిలోని బాపట్ల జీడి మామిడి పరిశోధన స్థానానికి అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో డాక్టర్ వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయం, కర్ణాటక రాష్ట్రం పుత్తూరుకు చెందిన జీడి మామిడి పరిశోధన డైరెక్టరేట్ సంయుక్తంగా ఈ వార్షిక సమావేశాలను ఈ నెల 29,30,31 తేదీలలో మూడు రోజులుపాటు వెంకట్రామన్నగూడెం లోని ఉద్యాన పరిశోధన స్థానంలో నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ తోలేటి జానకిరామ్ బుధవారం వెల్లడించారు. ఈ సమావేశాలలో గత సంవత్సరం దేశ వ్యాప్తంగా వివిధ పరిశోధన స్థానాలలో జీడిమామిడి సాగు అభివృద్ధి పై జరిగిన పరిశోధన ఫలితాలను చర్చించనున్నారు.

ఈ సమావేశాలలో ఐకార్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి.బి.పటేల్, ఐకార్ జీడి మామిడి పరిశోధన డైరెక్టరేట్ సంచాలకులు డాక్టర్ జె.దినకర్ అడిగా, డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్.నారం నాయుడు, 14 రాష్ట్రాలలో వివిధ పరిశోధన స్థానాలలో జీడిమామిడి సాగు పై పని చేస్తున్న శాస్త్రవేత్తలు పాల్గొంటారు.

# తవుడు ఫ్యాక్టరీలో ప్రమాదం

## ప్రాణాలు కోల్పోయిన మహిళా కార్మికురాలు

**తాడేపల్లిగూడెం,జనవరి18,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో తవుడు ఫ్యాక్టరీగా పేరొందిన ఫుడ్స్ ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో నెల రోజులు తిరగకుండానే మరో ప్రమాదం జరిగింది. దీంతో ఈ ఫ్యాక్టరీలో రక్షణ చర్యలపై చర్చనీయాంశంగా మారింది. దశాబ్దాల తరబడి ఇక్కడ నడుస్తున్న ఈ ఫ్యాక్టరీ ద్వారా తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది ఉపాధి పొందుతున్నారు. కొన్ని వేల కుటుంబాలు బ్రతుకుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల కాలంలో తవుడు ఫ్యాక్టరీలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం విషాదకరంగా మారింది. గత నెలలో ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మంటలు మిన్నంటాయి. ఒకరు సజీవ దహనం కాగా మరో నలుగురు తీవ్రంగా గాయపడి ఇప్పటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ విషాదకర ఘటనను మరువక ముందే నెల తిరగకుండానే తాజాగా ఫ్యాక్టరీలో బుధవారం ఉదయం మరొక ప్రమాదం చోటు చేసుకుంది. తాడేపల్లిగూడెం మండలం కృష్ణాయపాలెం గ్రామానికి చెందిన దేవళ్ల వెంకటరమణ (55) అనే మహిళ గత పదేళ్లుగా ఈ ఫ్యాక్టరీలో పని చేస్తోంది. ఈమె తన పనిలో భాగంగా బుధవారం ఫ్యాక్టరీలో పనిలో ఉండగానే ప్రమాదవశాత్తు బాయిలర్ కన్వేయర్ బెల్టులో పడి ప్రాణాలు కోల్పోయింది. ఈమె బొగ్గు, ఊక బాయిలర్ దగ్గర పని చేస్తుంది. ఊక వేసే క్రమంలో ఈమె ప్రమాదవశాత్తు కన్వేయర్ బెల్టులోకి వెళ్లిపోయినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై పెంటపాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో తవుడు ఫ్యాక్టరీలో రక్షణ చర్యలుపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కార్మికులు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని పని చేసుకునే పరిస్థితులు దాపురించాయంటున్నారు.

# 'మంచాల' కుటుంబీకుల ఆత్మీయ కలయిక

## మూడుతరాలకు చెందిన వారు ఒకేచోట



**అంబాజీపేట,జనవరి 18,ప్రభాతవార్త:** వీరంతా మూడు తరాలకు చెందిన వారసులు.వృత్తి, వ్యాపార,ఉద్యోగరీత్యా స్థానిక, పట్టణ, రాష్ట్ర, దేశ,విదేశాలలో స్థిరపడిన వారంతా ఒకే చోటకు చేరి సందడి చేసారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన మంచాల కృష్ణమూర్తి,మంగాయమ్మల మూడు తరాలకు చెందిన సంతానం కొడుకులు,కోడల్ళు, కూతుళ్ళు, అల్లుళ్ళు, మనుమలు, ముని మనమలతో కలిసి సుమారు 180 మంది హాజరయ్యారు.వివిద ప్రాంతాలలో ఉన్న వీరందరి వివరాలను సేకరించి సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని మాచవరం గ్రామం రప్పించేందుకు ఎంతో కృషి చేసిన మంచాల నాగరాజు,పెనుమరెడ్డి స్వర్ణప్రియలను వారంతా అభినందించారు. వేగంగా పరుగెడుతున్న కాలంతో పాటు,బంధువులు, స్నేహితులను స్వయంగా కలుసుని కాసేపు ముచ్చటించే సమయంలేని ఈ రోజుల్లో ఎక్కడెక్కడో ఉన్న తామంతా ఒక చోటకు చేరడం చాలా ఆనందంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేసారు.ఇటువంటి కలయికలతో బందుత్వాలు బలపడతాయని, రేపటి తరం వారికి బందాలు విలువ తెలుస్తుందన్నారు. అంతకుముందు ఒకరినొకరు పరిచయం చేసుకుని ముచ్చట్లాడుకున్నారు. పిల్లలకు బందువులను పరిచయం చేసారు. బందుత్వాల గురించి వివరించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన యువకులు వేసిన భోగిమంట, యువతులు వేసిన రంగవల్లులతో మరోసారి పండుగ వాతావరణం కనిపించింది.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు పనిచేయడమే ఘన నివాళి :చంద్రబాబు నాయుడు

**మంగళగిరి, జనవరి 18, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు,పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్‌కు తెలుగుదేశం పార్టీ ఘన నివాళులర్పించింది.మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,పార్టీ నాయకులతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని చంద్రబాబు ప్రారంభించారు.రక్తదానం చేస్తున్న పార్టీ కార్యకర్తలు,అభిమానులను చంద్రబాబు నాయుడు అభినందించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఎల్లకాలం ఒక యుగపురుషునిగా, కారణజన్ముడిగా గుర్తుంచుకునే వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.తెలుగు వారి ఆస్థి,తెలుగు వారి వారసత్వం ఎన్టీఆర్ అని,ఒక సాధారణ కుటుంబంలో పుట్టి,అసాధారణ విజయాలు సాధించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.ఎన్టీఆర్ సినిమా రంగంలో పోషించిన పాత్రలు ఎవరూ పోషించలేరు.ఎంతో ఠీవి,హుందాతనంతో ఎన్టీఆర్ నటన ఉండేదని తెలిపారు.నాడు నేను సినిమా ఇండస్ట్రీలో ఉన్న సమయంలో నేను సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నానన్నారు.అనురాగదేవత సినిమా షూటింగ్‌లో తొలిసారి ఎన్టీఆర్‌ను కలిశానని, నా తొలి భేటిలోనే ఆయన ప్రజాసేవ గురించి వ్యాఖ్యానించారు.ఒక సినిమా నటుడుగా వచ్చిన తర్వాత కాలంలో రాజకీయాలను సమూలంగా మార్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు.ఈ ఏడాది తెలుగుదేశం పార్టీ 40ఏళ్ళు పూర్తి చేసుకుంది.ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తి భావితరాలకు కూడా ఆదర్శం.రానున ్న సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకం..వచ్చే ఎన్నికల్లో జగన్ ఒక పక్క...5కోట్ల ప్రజలు ఒక పక్క ఉన్నారని చెప్పారు.అలాగే తన సతీమణి భువనేశ్వరీ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.బాలకృష్ణ క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా సేవ చేస్తున్నారు.ఎన్టీఆర్,బసవతారకం పేరున సేవ చేయడం అభినందనీయమన్నారు. --టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రా ష్ట్రాన్ని చీడపీడలా పట్టి పీడిస్తున్న జగన్ సైకోపాలనను బంగాళాఖాతంలో కలిపితేనే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అచ్చెన్నాయుడు అన్నారు.



సంక్షేమానికి తూట్లు పొడుస్తూ...రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ఫేక్ సీఎం గురించి రాష్ట్రమంతా చెప్పుకుంటున్నారని ఆరోపించారు. --చల్లా జగదీశ్వరీ,మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబును శాసనసభలో అవమానపరిచిన కౌరవులందర్ని ఇళ్ళకు సాగనంపితేనే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అరి ్పంచినట్లవుతుందన్నారు.

--నన్నపనేని రాజకుమారి,మాజీ మహిళా కమీషన్ చైర్‌పర్సన్ తెలుగుదేశం పార్టీ నిజాయితికీ నిలువెత్తు ప్రతిరూపం,ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి కుటుంబ సభ్యులు ఏనాడు సచివాలయానికి వచ్చి ఏ పనీ చేయించుకోలేదనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు. ఏపికి అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చింది చంద్రబాబు ఎన్టీఆర్ అంటే ఒక సింహం,రాజకీయాల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించే నాయకులు చంద్రబాబు.

మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసిన నేత చంద్రబాబు అన్నారు.

నన్ను ఎమ్మెల్సీ,మహిళా కమీషన్ చైర్‌పర్సన్,పార్టీలో పెద్దపెద్ద పదవులు ఇచ్చి ప్రోత్సహించారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు, ఆటంకాలు, దాడులు చేస్తునా ్న ప్రాణాలు అడ్డుపెట్టి పార్టీ జెండాను నిలబెడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరికీ అభినందనలు తెలిపారు.

# స్త్రీనిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్‌కు 2023 జనవరి 27న ఎన్నికలు

## -21న నామినేషన్ల స్వీకరణ - 22న నామినేషన్ పత్రాల ఉపసంహరణ - 27న పోలింగ్, 28న ఓట్ల లెక్కింపు

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీనిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్‌కు 27 జనవరి 2023న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.కిరణ్‌కుమార్ వెల్లడించారు. ఈ మేరకు ఎని న్నకల నోటీసు,ఓటర్ల జాబితా విడుదల చేశారు. 30 మంది పాలకవర్గ సభ్యులకు గాను 26 మంది రూరల్ సమాఖ్యల నుండి నలుగురిని అర్బన్ సమాఖ్యల నుండి ఎన్నుకోడానికి రహస్య ఓటింగ్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎన్టీఆర జిల్లా విజయవాడ గల్లపూడి లోని టిటిడిసి పిడిడిఆర్‌డిఏ నందు 21 జనవరి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు సంబంధించి నామినేషన్లు స్వీకరించనున్నామన్నారు.అదే రోజు సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నామన్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుండి నామినేషన్ పత్రాలను పరిశీలించి సక్రమంగా ఉన్న వారి జాబితాను ప్రకటిస్తామన్నారు. 22న ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ పత్రాల ఉపసంహరణ అనంతరం వెంటనే తదుపరి పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటించి వారికి చిహ్నాలు కేటియాంచనున్నామన్నారు. మెత్తం స్థానాలకు మించి నామినేషన్లు దాఖలు కాని సందర్భంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల పేర్లను అదే రోజు ప్రకటిస్తామన్నారు. పోటీ ఉనన్న సందర్భంలో 27న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రాష్ట్రం లోని 26 జిల్లాల పథక సంచాలకులు,డిఆర్‌డిఏ కార్యాలయం ఆవరణ నందు ఆ జిల్లాకు సంబంధించిన రూరల్ సమాఖ్యకు,అర్బన్ సమాఖ్యకు కలిపి ఒకే ప్రదేశంలో విడివిడిగా పోలింగ్ జరుగనుందని తెలిపారు.

జనవరి 28న మధ్నాహ్నం 1 గంటగు టిటిడిసి-గొల్లపూడి,పిడిడిఆర్‌డిఏ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో ఓట్ల లెక్కింపు ప్రారంభించి పూర్తైన వెంటనే ఎన్నికల ఫలితాలు క్రటించి 30 జనవరి ఉదయం 9 గంటల నుండి కార్యనిర్వాహక సభ్యుల ఎన్నిక కార్యక్రమం జరుపనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.కిరణ్‌కుమార్ తెలిపారు.

# ఫార్మసీ కళాశాలలో జాతీయస్థాయి సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 17, ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1,2తేదీల్లో జరిగేటువంటి యుజిసి స్పాన్సర్డ్ నేషనల్ సెమినార్ ఇన్ అడ్వాన స్‌స్ ఇన్ ఫైటో మెడిసిన్ అండ్ ఫైట్ నానో కాంపోజిట్స్ అనే అంశంపై జరగబోయే జాతీయ సదస్సు బ్రోచర్‌ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ తన చాంబర్లో అవిష్కరించారు.ఈ సదస్సుకి సెమినార్ డైరెక్టర్‌గా ఫార్మసీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పరిమి రవి వ్యవహరించనున్నారు.అల్లోపతి మెడిసిన్స్ లో వచ్చేటువంటి డ్రగ్ రెసిస్టెన్స్ ను దృష్టిలో పెట్టుకొని నాచురల్ ప్రొడక్ట్స్ యొక్క ప్రాముఖ్యతను ఉపయోగాలను తెలియపరచడమే సదస్సు యొక్క ముఖ్యఉద్దేశ్యం.సదస్సుకు కో కన్వీనర్‌గా విజయ్‌కిషోర్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ ప్రవల్లిక,జాయింట్ ఆర్గనైజింగ సెక్రటరీలుగా డాక్టర్ ఎం.గాయత్రి,రమ్య,డాక్టర్ రవిచంధ్రశేఖర్‌రెడ్డిలు వ్యవహరిస్తారని చెప్పారు.జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమీణరాణి,ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్,యూజీ పరీక్షల సమన్వయకర్తప్రొఫెసర్ సంధ్యకోలే,అర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి,ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ సునీత,దూరవిద్య కేంద్రం పరీక్షల నిర్వహణ సమన్వకర్త ప్రొఫెసర్ సోమశేఖర్,ర్యాంకుల కోఆర్డినేటర్ డాక్టర్ భవనం నాగకిషోర్,ఫార్మసీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# 'ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ స్థానం సుస్థిరం'

**గుంటూరు కల్ చరల్, జనవరి 17, ప్రభాతవార్త :** దేశ సమకాలికుల్లో ఎన్టీఆర్ లాంటి ప్రజానాయకుడు మరొకరు లేరు,ఎన్నటికీ ఉండబోరని ప్రజానాయకుడిగా చరిత్రలోనే కాదు,ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్‌స్థానం సుస్థిరమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో సంస్థ సభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు.కళాసొద సాంస్కృతిక రంగ ప్రముఖులు బి.వేదయ్య మాట్లాడుతూ నటనలో ఎన్టీఆర్‌ను మించిన వారు ఎవరూ లేరని సినీ చరిత్రలో ఆయన పేరు ఎప్పటికి నిలిచిపోతుందన్నారు.చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన గాయనీ గాయకులు,సంస్థ సభ్యులు ఎన్టీఆర్ మాటలనున అనుకరిస్తూ డైలాగులు వల్లేవెస్తూ అందర్ని ఆనందింపచేశారు.కార్యక్రమంలో ఎవికె సుజాత,నాటక రచయిత కావూరి సత్యనారాయణ,తదితరులు నివాళులర్పించారు.

# సివిల్ సర్జన్ బ్యాక్టిరియాలజిస్ట్ గా డాక్టర్ విజయలక్ష్మీ

**గుంటూరు విద్య, జనవరి 17, ప్రభాతవార్త :** ఎంతోకాలంగా ఇన్‌చార్జీ పాలనలో నడుస్తున్న గుంటూరు రీజనల్ లేబరేటరీకి పూర్తిస్థాయి సివిల్ సర్జన్ బ్యాక్టిరియాలజిస్ట్ డాక్టర్ కె.విజయలక్ష్మిని బుధవారం ప్రభుత్వం నియమించింది.డాక్టర్ విజయలక్ష్మి ఇప్పటివరకు విశాఖపట్నం జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారిగా విదులు నిర్వహించారు.గుంటూరు రీజనల్ ల్యాబోరేటరీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ విజయలక్ష్మిని ఆంధ్రప్రదేశ్ ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు,ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు,కార్యవర్గ సభ్యులు వేమవరపు శివకుమార్,కె.వాణి,అఖిల్,కే.రామకోటేశ్వరరెడ్డి,వి.ఎన్.కళ్యాణి,నన్నపనేని భాస్కరావు,డాక్టర్ వి.సోమశేఖర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలసి స్వాగతం పలికారు.

# ఇక బిజెపి ఇంటికి.. మేం ఢిల్లీకి



ఖమ్మంలో బుధవారం బిఆర్‌ఎస్ సభకు హాజరైన అశేష ప్రజానీకం



సభలో అభివాదం చేస్తున్న సిఎం కెసిఆర్, కేరళ సిఎం పినరయ్, పంజాబ్ సిఎం భగవంత్‌మాన్, యుపి మాజీ సిఎం అఖిలేష్, సిపిఐ నేత రాజా, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

## బిఆర్‌ఎస్ ఆవిర్భావ సభలో సిఎం కెసిఆర్

**మీది ప్రైవేటు బాట.. మాది జాతీయం బాట**

**మీరు షావుకార్లకు ఇచ్చినవన్ని వాపస్ తీసుకుంటాం.. 75 యేళ్ల స్వతంత్ర దేశంలో ఇంకా విషపు నీళ్లా?**

**పిజ్జాలు, బర్గర్‌లు తినాల్సిన ఖర్మ ఎందుకు?**

**రైతుబంధు, దళితబంధు, ఉచిత కరెంటు దేశవ్యాప్తంగా అమలు.. బిఆర్‌ఎస్ జాతీయ పాలసీ త్వరలో ప్రకటన**

**పార్టీ ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** దేశంలో అపార జల సంపద ఉంది.. భూమి ఉంది.. యాపిల్‌తో పాటు మామిడి కూడా పండుతుంది. ప్రపంచానికి ఫుడ్ చైన్‌గా ఉండాల్సిన మన దేశం మెక్‌డోనాల్డ్ పిజ్జాలు, బర్గర్‌లు తినాల్సిన ఖర్మమే మిటి. కెనడా నుంచి కందిపప్పు దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి నెలకొనడానికి లక్ష్యం లేని బీజేపీ పాలనే కారణమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతంలో ఇంకా విషపు నీళ్లే తాగాల్సిన దౌర్భాగ్యానికి కారణం ఎవరని ఆయన ప్రశ్నించారు. ప్రయివేటీకరణ విధానంతో బీజేపీ దేశాన్ని తాకట్టు పెడుతుందని ఈ నేపథ్యంలోనే భారత జాతి విముక్తికే భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) ఆవిర్భవించిందని అన్నారు. బుధవారం ఖమ్మంలో జరిగిన బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభలో కేంద్ర వైఫల్యాలను ఎండగట్టిన ఆయన బీఆర్‌ఎస్ విధానాలను ప్రజల ముందుంచారు. నష్టం వచ్చే సంస్థలను ప్రజల మీద రుద్దుతూ లాభాలలో ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం 2024లో ఇంటికి పోవడం తాము ఢిల్లీకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. బీజేపీది ప్రయివేటీకరణ బాటయితే.. తమది జాతీయం బాటని కేసీఆర్ స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ప్రజల్లో చైతన్యం తేవడానికి మరో తెలంగాణ తరహా ఉద్యమానికి సన్నద్ధమవుతున్నామని అన్నారు. దేశంలో సహజ సంపద వివరాలు, బీఆర్‌ఎస్ వ్యవహరించ బోయే విధానాల గురించి ఈ సభ ద్వారా ఆయన ప్రజలకు వివరించారు.

**అద్భుతమైన వాతావరణం ఉన్న దేశం మనది..**

కోటాను కోట్ల మందికి ఉద్యోగాలు కల్పించి బెస్ట్ ఫుడ్ చైన్ ఆఫ్ వరల్డ్‌గా ఉండాల్సినటువంటి భారత్ ఇవాళ కెనడా నుంచి కందిపప్పు దిగుమతి చేసుకుంటదా... లక్ష కోట్ల రూపాయల విలువైన పామాయిల్‌ను దిగుమతి చేసుకుంటదా.. ఇంత కన్న సిగ్గ చేటు ఉంటదా అని కేసీఆర్ ప్రశ్నించారు. భారతదేశం భూభాగం 83 కోట్ల ఎకరాలు కాగా ఇందులో సరాసరి 41 కోట్ల ఎకరాల భూమి వ్యవసాయానికి అనుకూలమని, దేశంలో లక్షా 40 వేల టీఎంసీల వర్షం కురుస్తుండగా 70 వేల టీఎంసీలు అవిరైతే 70-75 వేల టీఎంసీల నీరు ఉపయోగించుకునే అవకాశం ఉందని కేసీఆర్ వివరిం చారు. భూమి ఉంది. నీరు ఉంది. పంటలు పండటానికి అవస రమైన సూర్యరశ్మి అద్భుతంగా కలిగి ఉన్న దేశం మనదని, భారత దేశంలో యాపిల్ పండుతుంది. మామిడి కాయ కూడా పండుతుందని ఇతర దేశాల్లో ఇలాంటి వాతావరణం ఉండదని అన్నారు. కష్టించి పనిచేసే దేశంలో 130 కోట్ల జనభాలో మనం తినేది మెక్ డోనాల్డ్ పిజ్జాలు, మెక్‌డొనాల్డ్ బర్గర్లా అని ఆయన ప్రశ్నించారు.

**75 ఏళ్ల స్వాతంత్ర్య భారత్‌లో విషపు మంచినీళ్లా..**

75 ఏళ్ల స్వాతంత్ర్య భారత్‌లో ఇప్పటికీ చాలా చోట్ల విషపు మంచినీళ్లే ఉన్నాయన్నారు. దేశం లక్ష్యం కోల్పోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. నీళ్ల విషయంలో ట్రిబ్యునళ్ల ఏర్పాట్లపైనా కేసీఆర్ ఘాటుగా స్పందించారు. ఉలుకూ పలుకు లేని ట్రిబ్యునళ్లతో ప్రాజెక్టులు పూర్తయ్యేదెప్పుడు అని ప్రశ్నించారు. సాగుకు ఆమోదయోగ్యమైన భూమి ఉంది, నీరుంది వనరులు పుష్కలంగా ఉన్నాయి. కానీ వాడుకునే తెలివి కేంద్రంలోని ప్రభుత్వాలకు లేకపోయిందని విమర్శించారు కేసీఆర్.

**మోదీ 2024లో నువ్వు ఇంటికి.. మేం ఢిల్లీకి..**

బీజేపీ చెప్పే నీతి సోషలైజ్ ది లాసెస్.. ప్రైవేటైజ్‌ది ప్రాఫిట్ అని, దుర్మార్గమైన దోపిడిదారుల ప్రభుత్వం బీజేపీ అంటూ కేసీఆర్ విమర్శించారు. మోడీ పాలసీ ప్రైవేటైజేషన్ అయితే.. మా పాలసీ నేషనలైజేషన్ అని కేసీఆర్ అన్నారు. మోడీ ఎల్ఐసీ అమ్ముతా అని అంటున్నావ్.. అమ్మేయ్ పర్వాలేదు. 2024 తర్వాత నువ్వు ఇంటికి.. మేం డిల్లీకి.. గ్యారంటీగా ఎల్ఐసీ, పబ్లిక్ సెక్టార్లను వాపస్ తీసుకుంటాం. ఎల్ఐసీ సోదరులకు 42 లక్షల కోట్ల ఆస్తులు ఉన్నయ్. లక్షలాది మంది ఏజెంట్లు , ఉద్యోగులు ఉన్నారు. భారతీయుల ఆత్మతోని, ప్రతి సామాన్యుడి కుటుంబంతోని పెనవేసుకొనిపోయిన పేగుబంధం ఉన్న సంస్థ ఎల్ఐసీ. అప్పనంగా, వడ్డీకి పావుసేరు ఇష్టం వచ్చిన షావుకార్లకు అమ్ముతామని ఉవ్విళ్లూరుతున్నవ్. మళ్లీ వాపస్ తీసుకుంటాం. ఎల్ఐసీ కార్మికులు, మిత్రులు సింహాల్లా గర్జించండి. బీఆర్‌ఎస్‌ను బలపరచండి. ఎల్ఐసీని రక్షించుకుందాం అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

**బీఆర్‌ఎస్ పార్టీ పెట్టడానికి కారణం ఇదే**

జింబాబ్వే అనే దేశంలో 6,533 టీఎంసీల రిజర్వాయర్ జాంబేజ్ నది మీద ఉంది. రష్యాలో అంగారా నది మీద 5,968 టీఎంసీల ప్రాజెక్టు ఉంది. వోల్టా నది మీద ఘనా దేశంలో 5085 టీఎంసీల ప్రాజెక్టు, కెనడాలో మనీకూగాన్ నది మీద 4944 టీఎంసీల ప్రాజెక్టు, ఈజిప్టులో నైలు నది మీద 4500 టీఎంసీల ప్రాజెక్టు, చైనాలో యాంగ్జీ నది మీద 1400 టీఎంసీల ప్రాజెక్టు, అమెరికాలోని కొలరాడో నది మీద 1200 టీఎంసీల ప్రాజెక్టు ఉందని మరి మన దేశానికి ఏమైందని కేసీఆర్ ప్రశ్నించారు. 139 కోట్ల జనాభా, ప్రకృతి సంపద కలిగిన మనం కరువులు చూసినం, కాటకాలు చూసినం, వరదలు చూస్తున్నం, ఇలాంటి ప్రాజెక్టు ఒక్కటి కూడా వద్దా మన మొఖానికి అని ఆయన దుయ్యబట్టారు. ఇవి ప్రశ్నించడానికి.. ఈ చైతన్యం తేవడానికి... దీన్ని సాధించడానికి పుట్టిందే బీఆర్‌ఎస్ పార్టీ అని సీఎం స్పష్టం చేశారు. **బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే** ప్రస్తుతం దేశమంతటా కరెంటు కష్టాలు ఉన్నాయని సీఎం కేసీఆర్ అన్నారు. ఒక్క తెలంగాణ తప్ప అన్ని రాష్ట్రాల్లోనూ కోతలేనని చెప్పారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే 2 ఏళ్లలోనే వెలుగు జిలుగుల భారతాన్ని ఆవిష్కరిస్తామన్నారు. అలాగే రైతులకు కూడా ఉచిత కరెంటు ఇస్తామని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా రైతుబంధు పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. కేంద్రం ఏటా 25 లక్షల మందికి దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీకి చేతకాక పోతే తమ ప్రభుత్వం వచ్చాక చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. త్వరలో బీఆర్‌ఎస్ విధివిధానాలను, పార్టీ వైఖరిని వెల్లడిస్తామని ఈ సందర్భంగా కేసీఆర్ తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ 27వ వర్ధంతి

పెదనందిపాడు, జనవరి 17, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు బుధవారం టిడిపి మాజీ ఎంపిపి నర్రా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి పార్టీ మండల ప్రెసిడెంట్ విక్రయాల సుబ్బారావు,గుంటూరు పార్లమెంటరీ తెలుగు రైతు చెంచయ్య,టిడిపి రాష్ట్ర కార్యదర్శి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు ఇనగంటి జగదీష్‌బాబు,గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు హర్ష గ్రామ పార్టీ అధ్యక్షులు శివరామకృష్ణయ్య,నూతి శ్రీనివాసరావు టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. వరగాని గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వరగాని పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి సురేంద్రనాధ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పారని తెలిపారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్

**గుంటూరు అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త :** పేద ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువచేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు అని తెలుగుదేశంపార్టీ పశ్చిమ నియోజకవర్గ



సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు.ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకొని ఉచిత వైద్యం,రక్తదాన శిబిరాన్ని డాక్టర్ నిమ్మల ప్రారంభించారు.స్థానిక 39వ డివిజన్‌లోని మారుతీనగర్,నాయిబ్రాహ్మణ కాలనీలో అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ నిమ్మల శేషయ్య పాల్గొన్నారు.నేతలు ఉయ్యూరు శ్రీనివాస్,ఓంకార్,శివరామయ్య, మద్దిరాల మ్యాని,వేములపల్లి శ్రీరామ్‌ప్రసాద్,ఇతర డివిజన్ పార్టీ నాయకలు,అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 'దళిత నాయకునిపై తప్పడు కేసులు తగదు'

**గుంటూరు విద్య, జనవరి 17, ప్రభాతవార్త :** పెద్దగొట్టిపాడు సాంఘీక బహిష్కరణ కేసులో బాధితుల పక్షాన నిలబడి బాధితుల తరుపున న్యాయం కోసం పోరాటం చేస్తున్న సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరం బాబుపై అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసులు నమోదు



చేయడం సమంజసం కాదని ఇటువంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని పెద్దగొట్టిపాడు సాంఘీక బహిష్కరణ కేసులో భాదితులు డిమాండ్ చేశారు.బుధవారం గుంటూరు కలెక్టరేట్ ఎదురుగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ గోళ్ళమూడిపై అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసులు నమోదు చేయడం జరిగిందని దీనిలో ఎటువంటి నిజం లేదన్నారు. బాధితులను తప్పుదారి పట్టించిన జొన్నలగడ్డ జైభాగ్యమ్మపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీస్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలియజేశారు. బేతపూడి భారతి, మార్తమ్మ, రోజ్‌మేరీ, నంవార్త తదితరులు పాల్గొన్నారు.

# 'తెలుగు ప్రజల హృదయాల్లో ధృవతార ఎన్టీఆర్'

గుంటూరు అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త : తెలుగువారి ఆత్మగౌరవానికి,ప్రజాహిత పాలనకు ప్రతీకగా స్వర్గీయ నందమూరి తారక రామారావు నిలిచారని తెలుగుదేశం



పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పేర్కొన్నారు.బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా నాజ్‌సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి డేగల ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తూర్పు ఇన్‌చార్జ్ నసీర్,మద్దిరాల మ్యాని,షేక్ ఫిరోజ్,కొనకళ్ళ సత్యం,చిట్టిబాబు,యర్రగోపు నాగేశ్వరరావు,తడివాక సుబ్బారావు,బండ్లమూడి మధు,బొక్కిసం శివరామ్,సయ్యద్ ఫిరోజ్,షేక్ సిరాజ్,మహ్మద్ సీఫ్,తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

# వేడుకగా ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమాలు

**గుంటూరు కల్చరల్, జనవరి 17, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో బృందావన్‌గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఎన్టీఆర్ శతజయంతి తృతీయ వేడుకలు ఉల్లాసంగా సాగుతున్నాయి.బుధవారం ఆలయ ఉపాధ్యాక్షుడు లంకా విజయబాబు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.తెనాలి గిరిజా ఆర్ట్ స్ అకాడమి ఎం.డి.గిరి శిష్యబృందం కూచిపూడి నృత్యాలతో ఆనందింపచేశారు.ఈ సందర్భంగా



జరిగిన సభలో ఘంటా పున్నారావు,పివి శంకర్‌రావు,వేమూరి విజయభాస్కర్,తెలగరెడ్డి సతా ్యనందం పాల్గొన్నారు.కావలికి చెందిన అన్నదాత ప్రాసమణిని ఎన్టీఆర్ శతజయంతి పురస్కారంతో ఘనంగా సత్కరించారు.వేములపల్లి విఠల్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సాతులూరుకు చెందిన నడింపల్లి వెంకటసుబ్బారావు మెమోరియల్ సంస్థ ప్రభంజనం నాటికను రసవత్తరంగా ప్రదర్శించారు.మునిపల్లె విద్యాధర్ రచనకు నడింపల్లి వెంకటేశ్వరరావు దర్శకత్వం వహించారు.కళాపరిషత్ వ్యవస్థాపక కార్యదర్శి కాట్రగడ్డ రామకృష్ణాప్రసాద్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# ప్రత్తిపాడు మండలంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**ప్రత్తిపాడు, జనవరి 18, ప్రభాతవార్త:** ప్రత్తిపాడు మండలంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమానికి రాష్ట్రరైతు విభాగం మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇక్కడి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. చౌదరి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. రజక రామాలయంవద్ద అన్నదానంచేశారు. అభిమానులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ మృతిచెంది 27సంవత్సరాలు అయినప్పటికీ ప్రజల గుండెల్లో దేవుడై చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.. రాష్ట్రరైతు విభాగం మీడియ కోఆర్డినేటర్ గింజల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి శివరామకృష్ణ ప్రసాద్, డిసిసిబి మాజీ చైర్మన్‌కుర్రి సుబ్బారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు డొక్కుమళ్ల భాగ్యారావు,మండల తెలుగు యువత అధ్యక్షుడు చెన్నం శ్రీకాంత్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



**పెదగొట్టిపాడులో**

ఎన్టీఆర్ వర్ధంతిని బుధవారం ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడులో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పెదగొట్టిపాడులోతెలుగు యువత అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.. తెలుగు యువత నేత నిమ్మగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో లెజెండ్రీ బ్లడ్ డొనేషన్ సారధ్యంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు.. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యయక్రమం నిర్వహించామని నిమ్మగడ్డ శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో గుంటిపల్లి భాను9, చిమట కిరణ్, మారెళ్ల విజయ్, సాదినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కివీస్‌పై టీమిండియా విజయం

## 12 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై గెలుపు

**హైదరాబాద్, జనవరి 18:** న్యూజీలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా న్యూజీలాండ్, టీమిండియా జట్ల మధ్య జరిగిన తొలి వన్డేలో టీమిండియాకు అనూహ్య విజయం లభించింది. నరాలు తెగే ఉత్కంఠతో సాగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 349




పరుగులు సాధించి 350 పరుగుల టార్గెట్‌ను ఫిక్స్ చేసింది. 350 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజీలాండ్ ఆరంభంలోనే తడబడింది. 70 పరుగులకే ఓపెనర్లు కాన్వే(10), అలెన్(40) వికెట్లను కోల్పోయారు. ఆ తర్వాత హెన్రీ నికోలస్(18), మిచెల్(9), కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్(24), గ్లెన్ ఫిలిప్స్(11) ఔట్ కావడంతో కివీస్ 131 పరుగులకే ఆరు కీలక వికెట్లను కోల్పోయింది. దాంతో, కివీస్ జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆల్‌రౌండర్ బ్రేస్‌వెల్, శాంటర్న్ బీభత్సంగా ఆడారు. గెలుపుపై ఆశలు వదిలేసుకున్న కివీస్ అభిమానుల్లో తిరిగి ఆశలు రేకెత్తించారు. బ్రేస్‌వెల్, శాంటర్న్ కలిసి 162 పరుగులు చేశారు. శాంటర్న్ 57 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద సిరాజ్ బౌలింగ్‌లో సూర్యకుమార్ యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాత కూడా బ్రేస్‌వెల్ దూకుడుగానే ఆడాడు. సిక్సులతో చెలరేగాడు. 78 బంతుల్లో 12 ఫోర్లు, 10 సిక్సులతో సెంచరీ పూర్తి చేసి 140 పరుగులకు ఔటయ్యాడు. కివీస్ 337 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో, టీమిండియాకు మొదటి వన్డేలో విజయం దక్కింది.

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టులో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ పరుగుల వరద పారించాడు. 145 బంతుల్లోనే గిల్ డబుల్ సెంచరీ సాధించాడు. దాంతో, వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన ఐదో భారత బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. కోహ్లీ(8), ఇషాన్ కిషన్(5) పరుగులకే ఔటయి నిరాశపరిచారు. రోహిత్‌శర్మ(34), సూర్యకుమార్ యాదవ్(31), హార్దిక్ పాండ్యా(28), వాషింగ్టన్ సుందర్(12), శార్దూల్ ఠాకూర్(3) పరుగులు చేశారు. కుల్దీప్ యాదవ్(5), షమి(2) నాటౌట్‌గా నిలిచారు.

కివీస్ బౌలర్లలో షిప్లే, దారిల్ మిచెల్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. ఫెర్గూసన్, టిక్నర్, శాంటర్న్ ఒక్కోవికెట్ తీశారు. భారతబౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు, కుల్దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. షమి, హార్దిక్ ఒక్కో వికెట్ తీశారు.




ఆట

# గిల్ డబుల్ సెంచరీ

**హైదరాబాద్:** యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ద్విశతకంతో సత్తా చాటిన వేళ.. న్యూజిలాండ్‌తో జరుగుతోన్న తొలి వన్డేలో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. ప్రత్యర్థి ముందు 350 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ శుభారంభం ఇచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 60 పరుగులు జోడించారు. మంచి ఆరంభాన్ని భారీ స్కోరుగా మలవడంలో రోహిత్ శర్మ మరోసారి విఫలమయ్యాడు. కానీ యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ వన్డేల్లో వరుసగా రెండో శతకాన్ని నమోదు చేశాడు. మిగతా బ్యాటర్లు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయినప్పటికీ ఆఖరి ఓవర్ వరకు గిల్ క్రీజులో పాతుకుపోయాడు. విరాట్ కోహ్లీ, ఇషాన్ కిషన్ త్వరగా పెవిలియన్ చేరడంతో భారత్ 110 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. కానీ సూర్యకుమార్ యాదవ్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 65 పరుగులు జోడించిన గిల్ హార్దిక్ పాండ్యతో కలిసి అయిదో వికెట్‌కు 74 పరుగులు జోడించాడు. 88 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న గిల్ ఆ తర్వాత దూకుడు పెంచాడు. 47 ఓవర్లు ముగిసే సమయానికి 169 పరుగులు చేసిన గిల్ తర్వాత సిక్సర్ల మోత మోగించాడు. 48వ ఓవర్లో రెండు సిక్సులు బాదిన గిల్ 49వ ఓవర్లో హ్యాట్రిక్ సిక్సులు బాది 145 బంతుల్లో డబుల్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తద్వారా వన్డేల్లో ద్విశతకం నమోదు చేసిన అయిదో భారత క్రికెటర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. చివరి ఓవర్లో భారీ షాట్‌కు యత్నించిన గిల్ ఫిలిప్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో గిల్ 19 ఫోర్లు, 9 సిక్సులు బాదగా బౌండరీల రూపంలోనే అతడు 128 పరుగులు రాబట్టడం విశేషం. గిల్ దూకుడుతో భారత్ 349/8తో ఇన్నింగ్స్ ముగించింది. న్యూజిలాండ్‌పై వన్డేల్లో భారత్‌కు ఇది అయిదో అత్యధిక స్కోరు కావడం గమనార్హం. 19 ఇన్నింగ్స్‌లో 1000 పరుగులు చేసిన గిల్ వేగంగా వెయ్యి పరుగుల మైలురాయిన చేరుకున్న భారత క్రికెటర్‌గా నిలిచాడు. సెంచరీల విషయానికి వస్తే భారత క్రికెటర్లలో శిఖర్ ధావన్ మాత్రమే గిల్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు చేశాడు. న్యూజిలాండ్ బౌలర్లలో డారెల్‌మిచెల్, హెన్రీ షిప్లే తలో రెండు వికెట్లు తీయగా ఫెర్గ్యుసన్, టిక్నర్, శాంట్నర్‌కు తలో వికెట్ దక్కింది.

## అంపైర్ తప్పుడు నిర్ణయానికి బలైన పాండ్యా




**హైదరాబాద్:** భారత్, న్యూజిలాండ్ మధ్య ఉప్పల్ వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో థర్డ్ అంపైర్ ఘోర తప్పిదం చేశాడు. అంపైర్ తప్పిదానికి టీమిండియా వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బలయ్యాడు. థర్డ్ అంపైర్ అనంత పద్మనాభన్ తీసుకున్న ఈ నిర్ణయం క్రికెట్ అభిమానులందరిని ఆశ్చర్యపరిచింది. మాజీ క్రికెటర్లు సైతం ఈ నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు. ప్రస్తుతం ఈ థర్డ్ అంపైర్ నిర్ణయం చర్చనీయాంశమైంది. ఈ వికెట్‌కు సంబంధించిన వీడియోలు, ఫొటోలను షేర్ చేస్తూ, థర్డ్ అంపైర్‌పై ఫ్యాన్స్ మండిపడుతున్నారు. డారిల్ మిచెల్ వేసిన భారత ఇన్నింగ్స్ 40వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మిచెల్ వేసిన ఈ ఓవర్ నాలుగో బంతి అనూహ్యంగా బౌన్స్ అయి కీపర్ టామ్ లాథమ్ చేతిలో పడింది. అయితే వికెట్ బెయిల్స్ పడటంతో న్యూజిలాండ్ ఆటగాళ్లు అప్పీల్ చేయగా ఫీల్డ్ అంపైర్లు సమీక్ష కోరారు. థర్డ్ అంపైర్ పలు కోణాల్లో రీప్లేలు పరిశీలించాడు. బంతి బ్యాట్‌కు తాకిందో లేదోనని అల్ట్రా ఎడ్జ్‌లో చెక్ చేసాడు. బంతి బ్యాట్‌కు తాకలేదని నిర్ధారణకు వచ్చాక వికెట్ కీపర్ గ్లోవ్స్ తాకిందా? అనే కోణంలో పరిశీలించాడు. వికెట్ కీపర్ గ్లోవ్స్ బెయిల్స్‌కు దగ్గరగా ఉన్నా తాకినట్లు ఆధారాలు లభించలేదు. అలాగే బంతి వికెట్లను తాకినట్లు కూడా ఆధారం లేదు. కీపర్ చేతిలో బంతి పడిన తర్వాత బెయిల్స్ లైట్ వెలిగి కిందపడ్డాయి. దాంతో నాటౌట్ అని అంతా అనుకున్నారు. కానీ థర్డ్ అంపైర్ మాత్రం ఔట్ ప్రకటించాడు. దాంతో అంతా విస్మయపోయారు. హార్దిక్ పాండ్యా అయితే నిరాశగా పెవిలియన్ చేరాడు. గట్టిగా అరుస్తూ అంపైర్‌పై తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. బ్రాస్‌వెల్ వేసిన మరుసటి ఓవర్‌లో శుభమన్ గిల్ ఆడేటప్పుడు కూడా ఇలానే బెయిల్స్ కిందపడ్డాయి. కానీ రిప్లేలో కీపర్ గ్లోవ్స్ తాకినట్లు కనిపించింది. ఈ ఘటనతో హార్దిక్ విషయంలో కూడా ఇదే జరగవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. థర్డ్ అంపైర్‌కు స్పష్టత లేనప్పుడు బెన్‌ఫిట్ ఆఫ్ బ్యాట్స్‌మన్ రూల్ కింద నాటౌట్ ఇవ్వాల్సిందిగా ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.

## స్పెయిన్ టెన్నిస్ దిగ్గజం నాదల్‌కు అతిపెద్ద షాక్!



**న్యూఢిల్లీ:** ఈ సీజన్ మొదటి గ్రాండ్ స్లామ్ టోర్నీ అయిన ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పెద్ద సంచలనం నమోదయింది. ఈ టోర్నీలో స్పెయిన్ టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్‌కు చుక్కెదురైంది. టాప్ సీడ్, డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన నాదల్ రెండో రౌండ్‌లో ఇంటిదారి పట్టాడు. బుధవారం ఉదయం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో అమెరికాకు చెందిన మెకెంజీ డెక్ డొనాల్డ్ 6,4 6,4, 7,5తో వరుస సెట్లలో నాద్‌ల్‌కు షాకిచ్చి మూడో రౌండ్ చేరుకున్నారు. 65వ ర్యాంకర్‌తో మ్యాచ్‌లో నాదల్ తీవ్రంగా నిరాశ పరిచాడు. ఆరంభం నుంచే కోర్టులో ఇబ్బందిగా కదిలాడు. తుంటి గాయంతో ఇబ్బంది పడ్డ నాదల్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. మధ్యలో మెడికల్ టైమ్ ఔట్ తీసుకున్నప్పటికీ లయ అందుకోలేకపోయాడు. దాంతో, తీవ్ర నిరాశతో టోర్నీ నుంచి వైదొలిగాడు. నాదల్ ఓటమిని తట్టుకోలేకపోయిన అతని భార్య మరియా పెరెలో కన్నీళ్లు పెట్టుకుంది. మ్యాచ్ తర్వాత మాట్లాడిన నాదల్ తాను మానసికంగా ఇబ్బందికి గురయ్యానని చెప్పాడు. తన కెరీర్ గురించి తదుపరి నిర్ణయం తీసుకునే వయసు తనకుందని వ్యాఖ్యానించారు.

# వాణిజ్యం

## అత్యంత విలువైన కంపెనీగా అమెజాన్

**వాషింగ్టన్, జనవరి 18:** ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా మళ్లీ అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది ఆపిల్ తొలి స్థానంలో ఉండగా, ఈ యేడాది అమెజాన్ తిరిగి తన స్థానాన్ని కైవసం చేసుకుంది. గతేడాదితో పోలిస్తే కంపెనీ విలువ దాదాపు 15శాతం మేర పడిపోయినప్పటికీ, అమెజాన్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ మేరకు 'గ్లోబల్ 500 2023' పేరిట బ్రాండ్ ఫైనాన్స్ తన నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం 299.3 బిలియన్ డాలర్లతో అమెజాన్ అగ్రస్థానంలో నిలిచింది. కంపెనీ రేటింగ్ కూడా ఎఎఎప్లస్ నుంచి ఎఎఎకి తగ్గడం విశేషం. అమెజాన్ సేవల పట్ల వినియోగదారుల దృక్పథం మారిందని, డెలివరీ సమయం కూడా పెరిగిందని ఈ సందర్భంగా బ్రాండ్ ఫైనాన్స్ తన నివేదికలో పేర్కొంది. విలువైన కంపెనీల జాబితాలో ఆపిల్ రెండో స్థానంలో నిలిచింది. గతేడాది 355 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ కంపెనీ విలువ 16 శాతం క్షీణించి 297.5 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో అమెజాన్ తర్వాత రెండో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. సరఫరా గొలుసులో అవరోధాలు ఆపిల్ విలువ పతనానికి కారణమైందని నివేదిక విశ్లేషించింది. 2022 లో టాప్-50లో నిలిచిన స్నాప్‌చాట్, ట్విట్టర్ టాప్-50 జాబితాలో స్థానాన్ని కోల్పోయానని నివేదిక తెలిపింది.




ఇవే కాకుండా శాంసంగ్, అలీబాబా, ఫేస్‌బుక్, వియ్ చాట్ వంటి అంతర్జాతీయ కంపెనీలు తమ విలువను పెంచుకున్నాయి. ఈవీలకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో టెస్లా, బివైడి కంపెనీలు వృద్ధి చెందాయని నివేదిక తెలిపింది.

## మారుతీ సుజుకీ కార్ల రీకాల్

**న్యూఢిల్లీ, జనవరి 17:** మారుతీ సుజుకీ ఇండియా 17,362 కార్లను రీకాల్ చేయనున్నట్లు బుధవారం ప్రకటించింది. ఆల్టో కె10 బ్రెజ్జా, బ్యాలెనో, ఎస్-ప్రెసో, ఈకో, గ్రాండ్ విటారా మోడళ్లలో కొన్నింటిలో ఎయిర్‌బ్యాగ్ కంట్రోలర్‌లో లోపం ఉండే అవకాశం ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. లోపం ఉన్న కార్లలో తగు మార్పులు చేసి తిరిగి కస్టమర్లకు అప్పగిస్తామని పేర్కొంది. 2022 డిసెంబరు 8 నుంచి 2023 జనవరి 12 మధ్య తయారైన కార్ల ఎయిర్‌బ్యాగ్ కంట్రోలర్‌లలో లోపం ఉండే అవకాశం ఉందని గుర్తించినట్లు మారుతీ సుజుకి బుధవారం ప్రకటించింది. ఎలాంటి రుసుములు తీసుకోకుండానే తనిఖీ, మరమ్మతు ప్రక్రియను పూర్తిచేస్తామని తెలిపింది. ఒకవేళ ఈ లోపాన్ని సవరించకపోతే ప్రమాదం జరిగినప్పుడు అరుదుగా ఎయిర్‌బ్యాగ్‌లు, సీట్‌బెల్ట్‌లు పనిచేయకపోవచ్చునని పేర్కొంది. ఈ నేపథ్యంలో పైన తెలిపిన తేదీల మధ్య తయారైన కార్లను కొనుగోలు చేసిన వారికి కంపెనీ నుంచి పిలుపు వస్తుందని తెలిపింది. తనిఖీ చేసి లోపం ఉంటే, వాటిని సవరించే వరకు కార్లను నడపొద్దని తెలిపింది.




## మైక్రోసాఫ్ట్ ఉద్యోగులకు ఉద్వాసన!

**వాషింగ్టన్, జనవరి 18:** ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ కొత్త యేడాదిలోనూ కొనసాగుతోంది. తాజాగా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ వేలాది మంది ఉద్యోగుల్ని తొలగించేందుకు సిద్ధమైంది. మొత్తం సిబ్బంది లో ఐదు శాతానికి సమానమైన 11వేల మంది ఉద్యో గుల్ని తొలగించడానికి సన్నాహాలు చేసుకున్నట్లు సమా చారం. ఇప్పటికే ట్విట్టర్, అమెజాన్, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా వంటి బడా టెక్ సంస్థలు భారీ ఎత్తున ఉద్యోగులను తగ్గించుకున్న విషయం విదితమే. బుధ వారం నుంచే మైక్రోసాఫ్ట్‌లో తొలగింపు ప్రక్రియ ప్రారంభ మయ్యే అవకాశం ఉందని సమాచారం. మానవ వనరులు, ఇంజినీరింగ్ విభాగాల్లో




అధికంగా తొలగింపులు ఉంటాయని తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అస్థిరతలు, మాంద్యం భయాలు బలపడుతున్న నేపథ్యంలో కంపెనీలన్నీ వ్యయ నియంత్రణలో భాగంగా ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకుంటున్న విషయం విదితమే. వచ్చే రెండేళ్లపాటు కంప్యూటర్ పరిశ్రమ తీవ్ర గందరగోళ పరిస్థితులను ఎదుర్కోబోతున్నట్లు ఇటీవలే మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదేళ్ల హెచ్చరించిన విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న పరిణామాలకు మైక్రోసాఫ్ట్ సైతం అతీతమేమీ కాదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో డిజిటల్ సంస్థల్లో సామర్థ్యాన్ని మెరుగుపర్చుకోవాల్సిన అసవరం ఉందంటూ పరోక్షంగా తొలగింపులపై సంకేతాలిచ్చారు. వ్యక్తిగత కంప్యూటర్ల పరిశ్రమలో కొన్ని త్రైమాసికాల నుంచి నిర్లిప్తత నెలకొన్న విషయం విదితమే. ఇది విండోస్ సహా మైక్రోసాఫ్ట్ ఉత్పత్తుల విక్రయాలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. మరోవైపు క్లౌడ్ వ్యాపారమైన అజూర్‌తో కంపెనీ వృద్ధిని కొనసాగించడం కష్టతరంగా మారింది. గత యేడాది జులైలోనే కొంతమంది ఉద్యోగుల్ని మైక్రోసాఫ్ట్ ఇంటికి పంపింది. అక్టోబరులోనూ సుమారు వెయ్యి మందికి ఉద్వాసన పలికింది.

## రుణగ్రహీతలకు ఆర్‌బిఐ ఊరట!

**ముంబై, జనవరి 18:** గడచిన కొన్ని నెలలుగా భారతీయ రిజర్వ్ బ్యాంకు తన వడ్డీరేట్లను పెంచుతూ పోతోంది. మార్కెట్లో లిక్విడిటీని తగ్గించడానికి తద్వారా ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు కేంద్రంతో కలిసి రిజర్వ్ బ్యాంకు రెపో రేట్ల పెంపులో దూకుడును ప్రదర్శించింది. ఈ క్రమంలో ఫిబ్రవరిలో ద్రవ్య పరపతి సమావేశం ఉండడం ఎన్నికలకు ముందు కేంద్ర వార్షిక బడ్జెట్ రావడం చాలా కీలకంగా మారాయి. రిటైల్ ద్రవ్యోల్బణం డిసెంబరులో యేడాది కనిష్టస్థాయి అయిన 5.72శాతానికి తగ్గింది. దాదాపు 20 మంది ఆర్థికవేత్తలు మింట్ నిర్వహించిన పోల్‌లో ద్రవ్యోల్బణం 5.9శాతంగా అంచనా వేశారు. అయితే ఇప్పుడు పరిస్థితులు అదుపులో ఉన్నందున రిజర్వ్ బ్యాంకు తన




దూకుడుకు కళ్లెం వేయవచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఒకవేళ అలా జరగకపోతే మార్కెట్లో డిమాండ్ మరింతగా ప్రభావితం అవుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రధాన ద్రవ్యోల్బణం ముఖ్యంగా ఆహారం, ఇంధనం కూడా కొంతమేర తగ్గడం ఆర్థికంగా పుంజుకోవడానికి దోహదపడుతోంది. అయితే ఇవి సెంట్రల్ బ్యాంకు రానున్న సమావేశం నిర్ణయాల్లో ప్రతిధ్వనించవచ్చని తెలుస్తోంది. మే 2022 నుంచి గత డిసెంబర్‌లో జరిగిన సమావేశం వరకు రిజర్వ్ బ్యాంకు రెపో రేటును దశలవారీగా 225 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ఇదే క్రమంలో యుఎస్ ఫెడరల్ రిజర్వ్ కూడా వడ్డీరేట్లను భారీగా 425 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. అక్టోబరు-డిసెంబర్ కాలానికి భారతదేశ ప్రధాన ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ అంచనా కంటే తక్కువగా ఉండడంతో, సెంట్రల్ బ్యాంకు తన వ్యూహాన్ని మార్చుకోవచ్చని ఆర్థికవేత్త అంకితా పాఠక్ తెలిపారు. ఈ యేడాది భారత వృద్ధిరేటు 7శాతంగా ఉంటుందని భారత ప్రభుత్వ వర్గాలు అంచనా వేశాయి. సెంట్రల్ బ్యాంకు మాత్రం ఇది 6.8శాతంగా ఉండవచ్చని అంచనా వేసింది. మొత్తానికి చాలా మంది ఆర్థిక నిపుణులు భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం వృద్ధిబాటలోనే ముందుకు సాగుతుందని భావిస్తున్నారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలిచిన భారత్ పరిస్థితి చాలా మెరుగైన స్థాయిలో ఉందని వారు అంటున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ట్రేడింగ్ ప్రారంభంలో సానుకూలంగా కొనసాగిన సూచీలు ఒక దశలో 400 పాయింట్లకుపైగా లాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 390 పాయింట్లు పెరిగి 61,045 పాయింట్ల స్థిరపడింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 110 పాయింట్లు పెరిగి 18,164 పాయింట్ల వద్ద నిలిచింది. దీంతో సెన్సెక్స్ మళ్లీ 61వేల పాయింట్ల స్థాయికి, నిఫ్టీ 18,150 ఎగువకు చేరాయి. ఐటి, మెటల్ షేర్లు సూచీలు దన్నుగా నిలిచాయి. హిండాల్కో, టాటా స్టీల్, లార్సెన్ అండ్ టూబ్రో, యుపిఎల్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. టాటామోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, నెస్లేఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బిపిసిఎల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇక పోతే డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.24 వద్ద స్థిరపడింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో తమ కార్యకలాపాల ఆదాయంలో 41.29 శాతం వృద్ధి నమోదైనట్లు ల్యాండ్‌మార్క్ కార్స్ వెల్లడించింది. దీంతో కంపెనీ షేరు ఇంట్రాడేలో 7శాతానికిపైగా పెరిగి రూ.598.60 వద్ద సరికొత్త గరిష్టానికి చేరింది. చివరికి 5.02 శాతం పుంజుకొని రూ.586.50 వద్ద నిలిచింది. ఐసిఐసిఐ లాంబార్డ్ షేరు చివరికి 4.18శాతం నష్టపోయి 1,197.50 రూపాయల వద్ద నిలిచింది.




## రెండు ఫార్మా ఐపిఒలకు సెబి గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, జనవరి 18:** ఇన్నోవా క్యాప్‌టాబ్, బ్లూజెట్ హెల్త్‌కేర్ కంపెనీల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌కు సెబి నుంచి ఆమోదం లభించింది. దీంతో ఈ రెండు సంస్థలు ఐపిఒ రూపంలో ప్రజల నుంచి నిధులు సమీకరించుకునేందుకు మార్గం సుగమం అయింది. ఈ రెండు సంస్థలు గతేడాది జూన్-సెప్టెంబర్ మధ్య ఐపిఒ అనుమతి కోరుతూ సెబి వద్ద పత్రాలు దాఖలు చేశాయి. తాజాగా ఈ రెండింటి ఐపిఒలకు సెబి అనుమతి తెలియచేసింది. ఇన్నోవా క్యాప్‌టాబ్ తాజా ఈక్విటీ జారీ రూపంలో




రూ.400 కోట్ల విలువైన షేర్లను విక్రయించనుంది. కంపెనీలో ఇప్పటికే వాటాలు కలిగిన ప్రమోటర్లు, ఇతర వాటాదారులు 96 లక్షల ఈక్విటీ షేర్లను ఐపిఒలో భాగంగా విక్రయించనున్నారు. అంటే ఈ మొత్తం ఆయా వాటాదారులకే వెళుతుంది. తాజా షేర్ల జారీరూపంలో వచ్చే నిధుల నుంచి 180 కోట్ల రూపాయలను కంపెనీ రుణాలు తీర్చివేసేందుకు వినియోగించనుంది. 90 కోట్ల రూపాయలను మూలధన అవసరాలకు ఉపయోగిస్తుంది. ఇన్నోవా క్యాప్‌టాబ్ ఫార్మా రంగంలో పరిశోధన, అభివృద్ధి, తయారీ, పంపిణీ, మార్కెటింగ్, ఎగుమతి సేవలను అందిస్తోంది. ఫార్మాస్యూటికల్ ఇంగ్రేడియంట్స్‌ను తయారు చేసే బ్లూజెట్ హెల్త్‌కేర్ ఐపిఒలో భాగంగా 2,16,83,178 షేర్లను విక్రయించనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14